ఆంధ్ర సచిత్ర వారపత్రిక



10-11-67
40 పైసలు


తండ్రికోసం, తనచెల్లెళ్ళకోసం,
తన జీవితాన్నే త్యాగం చేయ
తలబడ్డ తరుణీమణి......
కరుణా పూరిత గాథ !!
యస్.రంగారావు సమర్పించు
శ్రీదేవి కంబైన్స్
పెద్దక్కయ్య
దర్శకత్వం బి.ఏ. సుబ్బారావు
రచన: పినిశెట్టి
సంగీతం: ఘంటసాల
ఛాయ: ఎస్.ఎస్.లాల్
కళ: వాలి కూర్పు: బి.గోపాలరావు
నిర్వహణ:
తోట రంగారావు
ఎస్.వి.సత్యనారాయణ
నిర్మాత:
తోట సుబ్బారావు
డీలక్స్ ఫిలిమ్స్
నైజాం: ఉషా పిక్చర్స్ ఆంధ్ర: జ్యోతి
బెంగుళూరు: శారద పి.వి.ఎస్. నవభారత్
Kethu



సిటెడెల్
ప్రేమలో ప్రమాదం
నిర్మాత దర్శకుడు జోసఫ్ తలియత్
మాటలు పాటలు ముద్దుకృష్ణ
సంగీతం టి.ఆర్. పాప
శ్రీఫిలింస్ విడుదల

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 10—11—'67
ప్లవంగనామ సం॥ కార్తీక మాసం శుద్ధ దశమి
సంపుటము : 60 సంచిక : 10

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	22.40
6 మాసముల చందా	11.20
3 మాసముల చందా	5.60

విషయానుక్రమణిక

ముఖచిత్రం . 'గొప్పవారి గోత్రాలు' లో కొత్త నటి ఇందిర.

బ్యాంకుల జాతీయీకరణ వ్యవహారం

సంయుక్త భారత రాజ్యంలో 1945 వరకు ముస్లింలీగ్‌కి ఒక స్వంత వార్తాపత్రిక అంటూ ఏదీ వుండేదికాదు. న్యూఢిల్లీనుంచి ప్రచురిస్తున్న 'డాన్' వారి మొట్టమొదటి వారపత్రిక. లీగ్ వ్యతిరేక వర్గాలవల్ల, ముఖ్యంగా కాంగ్రెసు పత్రికలద్వారా లీగ్‌కి కావలసినంత ప్రచారం లభిస్తూవుంది.

అలానే కమ్యూనిస్టులకి కూడా స్వంత దినపత్రిక లేదు. కాని, పెట్టుబడిదారీ పత్రికలవల్ల, దానికి కావలసినంత ప్రచారం లభిస్తూనే వుంది. కాంగ్రెసు విధానంమీద ఆలోచించేవాళ్ళనీ, ఆ విధానాలని సృష్టించేవాళ్ళనీ కాంగ్రెసు పోగొట్టుకుంటూవుంది. ఇప్పుడు, కాంగ్రెసు భావాలని శ్రీయుత డాంగేగారు ప్రకటిస్తున్నారు! ఆయన ఇవ్వేళ చెప్పినదాన్ని రేపు కె. డి. మాలవీయగారు వంతపాడతారు. దానినే ఆ మర్నాడు చంద్రశేఖరంగారు పాడతారు. చంద్రశేఖరంగారు పాడిందానికి ఆ తర్వాత కామరాజుగారు తాళం వేస్తారు!

బ్యాంకుల్ని, విదేశీవర్తకాన్ని, నూనె కంపెనీలని జాతీయం చేయాలని; ప్రీవీ పర్సుల్ని నిర్మూలించాలని పట్టుబట్టిన వారు కమ్యూనిస్టులు. మెస్సర్స్ కె. డి. మాలవీయ అండ్ కంపెనీ వెనువెంటనే దశసూత్ర కార్యక్రమాన్ని ఏర్పరచేశారు. దానిని శిరసావహిస్తూ, కాంగ్రెసువారు ఆమోదముద్ర వేయకుండా ఉండరు మెస్సర్స్ మాలవీయ అండ్ కంపెనీలోని మనుషులంతా కాంగ్రెసువారనుకుంటే యస్ యమ్. బెనర్జీగారూ అంతే! వామపక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టక పోవడంవల్ల కాంగ్రెసు పతనావస్థకు చేరుకున్నదని ఈ కాంగ్రెసు మార్క్సు నాయకులంటున్నారు. అందుకని, దశసూత్ర కార్యక్రమం కాంగ్రెసును పటిష్ఠం చేయడానికని ప్రయోగించారన్నమాట! ఇదంతా బాగానే వుందిగాని, శ్రీయుతులు కృష్ణమీనన్, కె. డి. మాలవీయగార్ల ఓటమి ఎందువల్ల ఏర్పడిందో ఎవరూ విడమర్చలేకపోతున్నారు. యస్. కె. పాటిల్‌గార్ని ఓటర్లు త్యజించారు అనుకుంటే, అదే ఓటర్లు క్రిష్ణ మీనన్ గార్ని రెండుసార్లు విడిచిపెట్టేశారు. కె. డి. మాలవీయగారుకూడా ఓడిపోయిన కాంగ్రెసు వ్యక్తే! చంద్రశేఖరంగారు రాజ్యసభలో సభ్యుడు గనక ఆయన ప్రయత్నించడానికి అవకాశం లేకపోలేదు. భారతదేశానికి న్యాయాన్ని ప్రసాదించేవ్యక్తి ఆయనే అనే వదంతికూడా ఒకటుంది!

ఇప్పుడున్న పరిస్థితినిబట్టి చూస్తుంటే శాసనసభ్యులు చొక్కావిడిచి చొక్కా తొడుక్కున్నంత సునాయాసంగా పార్టీలని మార్చేసుకుంటున్నారు. పార్లమెంటులోని తొమ్మిది మంది సభ్యుల్లోను తాము కూడా చేరి చంద్రశేఖరంగార్ని బలపర్చుదామనుకుంటున్నారన్నది భూకంపం లేవదీసేటంతటి అబద్ధమేమీ కాదు. పార్టీల రంగుల మార్చుకోవడమూ అందుకే. కాంగ్రెసులో కమ్యూనిస్టులు చేరడం, దానిని విచ్ఛిన్నం చేయడానికే అని రాజ్యసభలోని కాంగ్రెసు సభ్యుడు ఆబిద్ అలీగారు అన్నారు. కమ్యూనిస్టులు కాంగ్రెసులో చేరడంతో కాంగ్రెసుకు తెల్లిపేటలు ఇనుమడించాయి అని ఆయన చెప్పి వుండాల్సింది!

చంద్రశేఖరంగారు స్వయంగా పార్టీ రంగులు మార్చుతున్నారు అనడానికి సాక్ష్యాలు కోకొల్లలు. అశోక్ మెహతాగారితోపాటు ఆయన కాంగ్రెసులో చేరారు. సోషలిస్టులతో పేచీ రావడంతో ప్లానింగ్ కమిషన్‌లోని 'హజారీ రిపోర్టు'ను బయటపెట్టింది ఆయనే. ఇప్పుడు ఆ శ్రీవారు బ్యాంకుల్ని, జనరల్ ఇన్సూరెన్సుని జాతీయం చేయాలని మొండిపట్టు పడుతున్నారు. ఆయన సమర్పించిన రిపోర్టులో కనీవినీ ఎరగని నలుగురు అర్థశాస్త్రవేత్తల్ని మొట్టమొదటిసారిగా పరిచయం చేశారు. వారు నలుగురూ వీరిని సమర్థించారు!

మన భారత అర్థశాస్త్రవేత్తలు సమర్థించనిదంటూ ఏదీలేదు. డా. వి. కే. ఆర్. వి. రావుగార్ని ఉదాహరణగా తీసుకుని, ప్రతివారూ కనీసం సలహాదారుగా అయినా వుందామని కుతూహలం వ్యక్తపరుస్తున్నారు. బ్యాంకుల్ని జాతీయం చేయడాన్ని నలుగురు సమర్థిస్తే — దానిని విమర్శించడానికి నలభైమంది సిద్ధంగా వుంటారు. అయితే ఈ విమర్శకులకి ఏదో ఒక ఎర చూపించాలి మరి!

జాతీయం చేయడమనే విషయం ఒక పెద్ద సమస్య. కొన్ని ప్రశ్నలు దాని కడుగా కూర్చుంటాయి. ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టుల విషయాన్నే తీసుకుందాం దాని అభివృద్ధి ఎలా వుంది? ఎలా పనిచేస్తున్నాయి? వాటికి ఎవరు యాజమాన్యం వహిస్తున్నారు? ఇప్పుడున్నవి సరిగ్గా పనిచేయడం లేకపోగా, కొత్త వాటిని చేపట్టి ఎటువంటి ప్రయోజనాన్ని సాధిస్తాము? ఇవి కొంచెం ఆలోచించాలి.

ప్రభుత్వ రంగంలో సంస్థలకి సంబంధించిన కొన్ని ముఖ్య విసరాలు పార్లమెంటరీ కమిటీ నుంచి, ఆడిటర్ జనరల్ రిపోర్టు నుంచి గ్రాహ్యమవుతున్నాయి. ఒకప్పుడు వనితనంలో మిసమిసలాడిన దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం ఇప్పుడు తుప్పుపట్టి పోతోంది!

చంద్రశేఖరంగారు పార్లమెంటులో సభ్యుడు గనక ఆయన హోదాకి తగి

న్యూఢిల్లీ లేఖ

కట్టుగానే వ్యవహారం నడుస్తుంది. కాని, ఒక మామూలువ్యక్తి స్టేట్ బ్యాంకులో ఏ బ్రాంచిలోనైనాసరే గంటకంటె తక్కువ సమయంలో చెక్కు మార్చుకున్నాడూ అంటే, అదో ఘనత! ప్రభుత్వరంగం సంస్థల్లో, ముఖ్యంగా స్టేట్ బ్యాంకిలో పని ఖాతాదార్లను ఏమాత్రమూ సంతృప్తిపరచలేక పోతున్నది.

పెట్టుబడిదార్లను విడిచి పుచ్చకుండా జాతీయంచేసే విధానం ఉద్యోగాల్ని పెంచి, నిష్ప్రయోజనత్వాన్ని ఎక్కువ చేస్తుంది. రిజర్వుబ్యాంకు డైరెక్టర్లు ఎవరు? అని ఒకసారి ప్రశ్నించుకుందాం. శ్రీ ఆర్ జి. సరయ్యాగారు వారి మామ సర్ పురుషోత్తమ్‌దాస్ ఠాకుర్‌దాస్‌గారి ఖాళీలో భర్తీ అయ్యారు! శ్రీ భరత్‌రామ్‌గారు ఆయనతండ్రి సర్ శ్రీరామ్‌గారి ఖాళీని భర్తీ చేశారు! సర్ శ్రీరామ్‌గారి మరో కుమారుడు కొదిమాసాలక్రితం ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌కి అధ్యక్షుడిగా పదవీస్వీకారం చేశారు! ఇక్కడ అడిగే ప్రశ్న ఏమిటి అంటే బ్యాంకుల్ని జాతీయం చేసినప్పుడు — వాటియాజమాన్యం ఎలా వుంటుంది? డైరెక్టర్లలో కొందరు ఇప్పుడు తుమ్మితే వూడిపోయే ముక్కుల్లా వున్నారు. జాతీయంచేసిన తర్వాత నిశ్చింతగా నిద్రపోయే డైరెక్టర్లు కొందరు వస్తారు!


బ్యాంకుల్ని జాతీయం చేయడంద్వారా— జాతీయమైన, అంతర్జాతీయమైన కొన్ని ఇబ్బందులు తలెత్తుతాయని తెలుసుకున్నప్పుడు తలనొప్పి వుడుతుందని ఎరిగి, అలా ఆలోచించడం విరమించుకున్నారు చంద్రశేఖరంగారు. ఇటువంటి పద్ధతివల్ల భారత దేశానికి విదేశాల్లో ఉప్పుగల్లుకూడా వుట్టదన్నది యదార్థం!

ఇప్పుడు భారతదేశంలో వున్న తక్కిన బ్యాంకులవ్యవహారాల పద్ధతిలో లోపాలు లేవని కాదు. దురాచారాలు లేవని ఎవరూ అనరు. కొందరుపారిశ్రామిక వేత్తలు కొన్ని బ్యాంకుల్ని వశపరచుకున్నారు, లేదా సృష్టించారని చెప్పాలి. జాతీయం చేయడం ద్వారా పని సక్రమం అవుతుందనుకోడానికి లేదు. కొన్ని పారిశ్రామిక సంస్థలున్నాయి. అవి బ్యాంకుల్ని స్వప్రయోజనాల కోసం ఇష్టం వచ్చినట్లు దురుపయోగం చేస్తున్నాయి. ఈ క్రింది విధానం బ్యాంకుల్ని క్రమపద్ధతిలో నిర్వహించడానికి సహాయం చేస్తుంది:

మొట్టమొదట—కమర్షియల్ బ్యాంకులకి సంబంధించిన 'బోర్డు'ల్ని పునర్వ్యవస్థీకరించాలి. అందులో సగం సభ్యులు కంటె ఎక్కువగా పారిశ్రామికులుగాని వ్యాపారులుగాని వుండకుండా చూడాలి. బోర్డులో తక్కిన సభ్యత్వం వృత్తిలో వారికే ఇవ్వాలి. అందులో బ్యాంకర్లు, ఎకనమిస్టులు, అక్కౌంటెంటులు, మరికొన్ని అభివృద్ధి సంస్థలకి చెందిన అభ్యర్థులు వస్తారు. రెండవది—కమర్షియల్ బ్యాంకుల ఛెయిర్మన్ నియామకంలో రిజర్వ్‌బ్యాంకికి సర్వహక్కులూ వుండాలి అంటే బోర్డు సూచించిన అధ్యక్షుడు రిజర్వు బ్యాంకికి నచ్చకపోతే రిజర్వు బ్యాంకు స్వయంగా కలగజేసుకుని అధ్యక్షుణ్ని నియమించగల అధికారం దానికి వుండాలి. మూడవది — కమర్షియల్ బ్యాంకులో కనీసం ఒక డైరెక్టరయినా రిజర్వుబ్యాంకుచేత నియమించ బడినవారై వుండాలి ఈ డైరెక్టర్లు ఫుల్‌టైమ్ జీతగాళ్లుగా రిజర్వుబ్యాంకికి సంబంధించినవారై వుండాలి డైరెక్టర్లు బ్యాంకువిషయాల్లో పూర్తి అనుభవమున్న వాళ్ళుగా ఉండాలి. వారు బ్యాంకర్లు, ఎకానమిస్టులు, అక్కౌంటెంటులు, లాయర్లు అయితే మంచిది నాలుగవది—ఛీఫ్ ఎక్జిక్యూటివ్‌ల విషయంలో పూర్తి అధికారం రిజర్వుబ్యాంకు కైవశమై వుండాలి. రిజర్వు బ్యాంకు అదుపాజ్ఞలమీరాదనే వారు వ్యవహరిస్తూ వుంటారు.

అయిదవది—మేనేజ్‌మెంట్‌లో షేర్లున్న ప్రతి కంపెనీకి ఆర్జించిన దానిలో అప్పు తీసుకొనేఅవకాశంవుండాలి. ఇదివ్వంతదార్లకు పరిమితం చేయడంలో కొన్ని లాభాలున్నాయి.


ఇప్పటి కాంగ్రెసు నిర్మాణంలో ఒక మార్గదర్శకత్వమంటూ ఏమీ కనిపించడంలేదు. నాయకత్వంలోని అసమర్థత దేశంలో అస్తవ్యస్త పరిస్థితికి కారణమయింది. బ్యాంకుల్ని జాతీయం చేయడం ద్వారా దేశానికి పూర్తిగా స్థిమితం లేకుండా చేయాలని కాంగ్రెసు వారు కోరుకుంటున్నారు. ఈ అస్థిమితం వల్ల లాభాలు పొందేది కాంగ్రెసువారు కాదు. కమ్యూనిస్టులు. పారంపర్యాన్ని నిలబెడుతూ శ్రీమతి గాంధీగార్ని ప్రధానమంత్రిగా నియమించడంతో దేశంలో అవ్యక్తస్థితికి కారణమైన కామరాజుగారే బ్యాంకుల్ని జాతీయం చేయడంవల్ల దారితీసే దుష్పరిణామాలకి కూడా బాధ్యులవుతారా? ఈ చిక్కు కొద్దిరోజుల్లోనే విడిపోతుంది.


తప్పక చూడండి!
K.తిరుపతయ్య సమర్పించు
తారకరామ పిక్చర్స్ వారి
శ్రీకృష్ణావతారం
నిర్మాత. ఎ.పుండరీకాక్షయ్య దర్శకత్వం: కె.కామేశ్వరరావు B.A
ఆంధ్ర రాయల పిలింస్ సీడెడ్.నవభారత్ పిలింస్ నైజాం.ఉషాఫిలింస్ మైసూరు శారదామూవీస్ చిత్తూరు జిల్లా జ్యోతి ఫిలింస్
STUDIO Ketna
VIJAYA

మహీధర నళినీమోహన్

శుక్రగ్రహం గురించి వీనస్-4 తెలిపే కొత్త సమాచారం ఏమిటి? ఇంతకిముందు తెలిసినదేమిటి?

1967 అక్టోబరు 18వ తేదీని 'వీనస్-4' అనే రష్యన్ అంతరిక్ష నౌక శుక్రగ్రహం మీద నింపాదిగా కాలు మోపి, అక్కడి వాతావరణ పరిస్థితులను గురించిన భోగట్టా భూమి మీది శాస్త్రజ్ఞులకు అందిస్తోందన్న వార్త వీరంతా పత్రికలలో చదివే ఉంటారు. రష్యన్ విప్లవం జరిగి 50 సంవత్సరాలు గడచిన ఉత్సవ సమయంలో రష్యన్ శాస్త్రజ్ఞులు ఏదో ఒక పెద్ద అంతరిక్ష విజయాన్ని సాధించి చూపించకపోరు అని అందరూ ఎదురు చూస్తున్నదే అయినా, ఇంతటి అత్యద్భుతమైన ఘనకార్యాన్ని నిర్వహించగలరని ఎవరూ అనుకోలేదు నిజమే మరి ఇది నిజంగా అపూర్వమైన విషయమే చంద్రుని మీద నింపాదిగా దిగడం కన్న శుక్రగ్రహం మీదికి రాకెట్టును దింపడం చాలా కష్టతరమైన విషయం.



ఈ గ్రహాన్ని గురించి ఇదివరలో తెలిసినదేమిటి? ఇప్పుడు వీనస్-4 తెలియజెప్పున్నదేమిటి? కొత్తగా దీనివల్ల సాధించినదేమిటి? మొదలైన సందేహాలు ఖగోళ శాస్త్రంతో పరిచయం అట్టేలేని పాఠకులకు ఎందరికో కలుగుతాయి ఈ విషయాలను గురించి స్థూలీవులాక న్యాయంగా ఈ వ్యాసంలో వివరించడానికి ప్రయత్నిస్తాను.

సూర్యచంద్రుల తరువాత ఆకాశంలో అత్యంత ప్రకాశవంతంగా కనిపించే గోళం శుక్రుడే. ఈ గ్రహాన్ని చూడని వాళ్ళుండరు. కాని అదే శుక్రగ్రహం అని చాలా మందికి తెలియకపోవచ్చు. ఈ రోజుల్లో తెల్లవారుఝామున సూర్యోదయానికి పూర్వం తూర్పున ప్రకాశవంతంగా కన్పిస్తుంది ఈ గ్రహం దీనినే మనవాళ్ళు వేగుచుక్క అంటారు. చుక్క పొడిచిందని దీనిని చూచే వ్యవసాయదారులు పనులలోకి వెడుతూ ఉంటారు. అయితే ఈ గ్రహం ఎల్లప్పుడూ తెల్లవారుఝామునే కనిపిస్తూ ఉండదు. ఒక్కొక్కప్పుడు సూర్యాస్తమయం అయాక పశ్చిమాకాశంలో జాజ్వల్యమానంగా వెలిగిపోతూ కనిపిస్తుంది తెల్లారకట్ల లేవడానికి బద్ధకించే వాళ్ళు అధమం సాయంకాలం అయినా దీన్ని తప్పకుండా చూచే ఉంటారు.

సంవత్సరంలో కొంతకాలంపాటు ఉషోదయవేళ, మరి కొంతకాలంపాటు సాయం సమయంలోనూ కనిపించే 'చుక్కలు' **నిజానికి ఒకేఒకటి అని చాలామంది ఎరు**


మ. గ్రీకులు ఈ రెండు చుక్కలనూ వేరువేరు పేర్లతో వ్యవహరించేవారు. వేకువ ఝామున కనిపిస్తే వేగుచుక్క అన్నారు సరేగాని సాయంకాలం కనిపిస్తే తెలుగులో ఏమనాలో నాకు తెలియదు.

ఈ గ్రహం ఎల్లప్పుడు సూర్యునికి దరిదాపుల్లోనే కనిపిస్తుంది. మిగిలిన గ్రహాలలాగ సూర్యుడికి దూరంగా ఎప్పుడూ కనిపించదు. అంటే ఇది అర్ధరాత్రివేళ ఎప్పుడూ కనిపించదు దీనికి కారణం ఈ గ్రహం భూకక్ష్యకు లోపల ఉండడమే. ఇక్కడ మరికొంత వివరణ ఆవసరమనుకుంటాను.

హైందవ ఖగోళశాస్త్రజ్ఞులు, పూర్వపు గ్రీకు మేధావులూ కూడా ప్రపంచానికి మధ్యలో భూమి ఉన్నదనీ, దానిచుట్టూ చంద్రుడు, బుధుడు, శుక్రుడు, సూర్యుడు కుజుడు, గురుడు, శని — ఈ వరుసలో 'గ్రహాలు' తిరుగుతున్నాయనీ నమ్ముతూ వచ్చారు. ఈ భావం తప్పు అని. భూమి స్థిరంగాలేదనీ సూర్యునిచుట్టూ తిరిగే గ్రహాలలో భూమికూడా ఒకటి అని కోపెర్నికస్ అనే విజ్ఞాని సిద్ధాంతీకరించాడు. ఈ సూర్యకేంద్రిత సిద్ధాంతాన్ని కెప్లర్, న్యూటన్‌వంటి ఉద్దండ పండితులు సమర్థించేరు. ఈ సిద్ధాంతమే సరియైనదని దరిమిలాని అందరూ అంగీకరించారు. ఈ సిద్ధాంతం ప్రకారం సూర్యుడి చుట్టూ గ్రహాలన్నీ అండవృత్తాకార (ఎలిప్స్) మార్గాలలో ప్రదక్షిణాలు చేస్తున్నాయి, బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు, గురుడు, శని అనే వరుసలో.

గ్రహాలలో శుక్రగ్రహం రెండవది భూమి మూడవది. మనకు అత్యంత సమీపంలోకి వచ్చే గ్రహం శుక్రగ్రహమే. భూశుక్రుల మధ్యదూరం 2.57 నుంచి 16.01 కోట్ల మైళ్లవరకూ మారుతూ ఉంటుంది.

ఈ గ్రహానికి కూడా చంద్రునికిలాగే కళలు మారుతూ ఉంటాయి. దీనికీ అమావాస్య పూర్ణిమలున్నాయి. కాని, మామూలు కంటికి ఈ భేదాలు కనబడవు. 1610 లో గెలీలియో తాను స్వయంగా తయారుచేసిన టెలిస్కోపు సహాయంతో ఈ శుక్రగ్రహాన్ని చూచి, దానిబింబం సన్నని బాలచంద్రరేఖలా ఉండడం గమనించి, మహదానందపడ్డాడు. శుక్రునికి కళలు మారుతూ ఉన్న సంగతి ఆనాటికి ఎరుగనిది కాదు.



శుక్రగ్రహంమీదకి వెళ్ళిన సోవియట్ అంతరిక్షనౌక వెనెరా 4

భూకేంద్రితసిద్ధాంతం కనుక నిజమైతే శుక్రుడు అర్ధబింబంనుంచి పూర్ణబింబంవరకూ మారుతూ ఉండాలి. అంతే కాని సన్నని రేఖలా కనబడకూడదు. సూర్యకేంద్రిత సిద్ధాంతం నిజమైతే శుక్రుడు సన్నని రేఖ లగాయతు పూర్ణబింబంవరకూ మారుతూ ఉండాలి. (ఈ సిద్ధాంతాలు ఇలా ఎందుకు చెప్తున్నాయో వివరించడం ఈ వ్యాసంలో సాధ్యంకాదు. వీలైతే మరోసారి). గెలీలియో చేసిన పరిశోధనలో సూర్యుడు మధ్యలో ఉన్నాడన్న కోపెర్నికస్ సిద్ధాంతమే సరియైనది అని తేలిపోయింది. ఇంతకుపూర్వం ఈ రెండు సిద్ధాంతాలలో ఏది సరియైనదో నిష్కర్షించడానికి తగ్గ ఆధారాలు ఏవీ ఉండేవికావు. ఈ విధంగా అనేక శతాబ్దాలుగా వస్తూన్న రెండు మహా సిద్ధాంతాల బలాబలాలను శుక్రగ్రహం క్షణంలో తేల్చేసింది.

శుక్రుడు, భూమి కవలపిల్లలంటారు శాస్త్రజ్ఞులు. నిజానికి ఈ రెండు గ్రహాలకూ బహుదగ్గర పోలికలు కొన్ని ఉన్నాయి. ఈ రెండింటి సైజూ ఇంచుమించు ఒకే

శుక్రగ్రహం

నమే. భూమి వ్యాసం 7927 మైళ్ళు. అయితే శుక్రగ్రహ వ్యాసం 7700 మైళ్ళు భూమి 'బరువు'లో శుక్రుడు 4/5 వ వంతు ఉంటాడు. (భూమిమీద 200 పౌనుల బరువుతూగే మనిషిని శుక్రగ్రహంలోకి తీసుకువెళ్లి చూస్తే 160 పౌనులు మాత్రమే తూగుతాడు) ఈ రెండుగ్రహాల కక్ష్యలూ (ప్రయాణంచేసే మార్గాలు) వృత్తానికి బహుసమీపంలోనే ఉన్నాయి.

ఇన్ని పోలికలుండడంచేత శుక్రునిమీది పరిస్థితులు ఇంచుమించుగా భూమిమీద ఉన్నట్లే ఉంటాయనీ, కనుక ఆగ్రహం మీదకూడ జీవులు అనేక రూపాలలో తామరతంపరగా అభివృద్ధిచెంది ఉంటాయని ఊహించడంలో ఆశ్చర్యం ఏమీలేదు. 'సైన్సు ఫిక్షన్' కథలు వ్రాసే రచయితలు చాలా మంది మన భూమిమీద 10, 15 కోట్ల సంవత్సరాలకు పూర్వం నివసించిన రాక్షసి బల్లులవంటి భయంకరమైన జంతువులు సమస్తం శుక్రగ్రహంలో ఉండి ఉంటాయని ఊహించి ఎన్నెన్నో కథలు వ్రాశారు.

నిజంగా శుక్రునిమీద జీవం ఉందా ? భూమిమీద జీవం ఉండగాలేనిది అచ్చంగా భూమినే పోలిఉన్న శుక్రునిమీద ఉండకుండా ఉంటుందా అనుకునేవారు శాస్త్రజ్ఞులు. తమ టెలిస్కోపులను ఈ గ్రహంవైపు త్రిప్పి అమితోత్సాహంతో పరిశీలించారు. ఖండాలు, సముద్రాలు, ద్వీపాలు, పర్వతాలు, అడవులు వగైరాలన్నీ అక్కడ కూడా కనబడతాయని ఆశపడ్డారు. వాటిని కనబరచేటంత శక్తివంతమైనవే వారు ఉపయోగించిన టెలిస్కోపులు. కాని, వారు ఊహించినవి ఏవీ ఆ గ్రహంమీద కనబడలేదు. అసలు ఏ గుర్తులూలేని తెల్లని గోళం మాత్రమే కనబడింది. అక్కడక్కడ రూపుపట్టని ఏవేవో అస్పష్టమైన రేఖలు కనబడ్డాయి. వాటినిచూచి హైసరుబజ్జి అని 'ఫ్రాన్‌సిస్కొబియాంచిని' అనే ఇటాలియన్ ఖగోళశాస్త్రజ్ఞుడు శుక్రునిపటం గీసేశాడు. తనకు కనిపించిన అస్పష్ట రేఖలకు ఊహాలు జతచేసి ఖండాలు అనీ, సముద్రాలు అనీ సరస్సులనీ విడదీశాడు. కాని అదే గోళాన్ని మరుసటిరోజున చూస్తే మరోతరహాలో అస్పష్టరేఖలు, మచ్చలు కనబడేవి. ఆ గుర్తులు స్థిరమైనవికావు. జవరాంధ్ర చిత్రంలా క్షణక్షణమూ మారి పోయేరకం. ఇవెక్కడి సముద్రాలు ! ఇవెక్కడి ఖండాలు ! అబ్బే ! ఆ కనిపించేది నేలకానే కాదు. పైన నిరంతరమూ తేలియాడే మబ్బులు మాత్రమే. మన భూమిమీద కూడా మబ్బులు పట్టడం ఉంది అవి ఎల్లకాలమూ ఉండిపోవు. కొన్నాళ్ళు పోయాక మబ్బులు విచ్చిపోతాయి. చక్కగా ఎండకాస్తుంది. బయటినుంచి చూచే వాళ్ళకు నేల స్పష్టంగా కనిపిస్తుంది. కాని శుక్రుని విషయంలో మబ్బు విడుపులు లేవు. ఆ మబ్బులు తెరపి ఇచ్చి, నేల కనబడడమంటూ ఉండదు. ఆ మబ్బు తెరకింద ఏముందో తెలుసుకోవడం ఇంతవరకూ సాధ్యంకాలేదు. మనకు ఇంతదగ్గరగా ఉంటూ ఇంత గూఢంగా గుంభనగా ఉన్న గోళం ఇదే.

గ్రహంమీద స్థిరమైన గుర్తులుంటే ఆ గుర్తుల కదలికను పరిశీలించి, ఆ గ్రహం తన చుట్టూ తాను ఒకసారి తిరగడానికి ఎంతకాలం పడుతుందో తెలుసుకోవచ్చు. గ్రహాలన్నిటివి ఆత్మప్రదక్షిణ కాలాలను ఈ విధంగానే కనుక్కుంటారు. కాని చిత్రమేమిటంటే ఇంత సమీపంలో ఉన్న ఈ శుక్రగ్రహం తన చుట్టూ తాను తిరిగి రావడానికి ఎంత కాలం పడుతుందో ఇంతవరకూ ఎవ్వరూ తెలుసుకోలేకపోయారు. దానికి కారణం ఆ గ్రహం మీద స్థిరమయిన గుర్తులేవీ లేకపోవడమే.

'బోలో మీటరు' వంటి అతి సున్నితమైన పనిముట్లు ఉపయోగించి గ్రహముల ఉష్ణోగ్రతలను తెలుసుకుంటారు శాస్త్రజ్ఞులు. శుక్రగ్రహం చుట్టూ ఆవరించి ఉన్న దట్టమైన మేఘాల పైభాగం మీద 50, 60 డిగ్రీల (సెం. గ్రే.) ఉష్ణోగ్రత ఉందని తెలిసింది. అయితే ఆ మేఘాల కింద నీడగా ఉండి ఇంతకన్న చల్లగా ఉంటుందా ? అప్పుడు అక్కడ జీవులు హాయిగా జీవించగలవేమో ? శుక్రుని మీది మేఘాలు మన భూమిమీది మేఘాల వంటివే అయితే వాటి నీడలు చల్లగానే ఉండును కాని, శుక్రుని మేఘాల క్రింద చల్లగా ఉండడానికి మారుగా వేడిగా ఉంటుంది! 100 డిగ్రీల (సెం గ్రే.) కన్న ఉష్ణోగ్రత ఎక్కువగానే ఉంటుందని అంచనా వేశారు. అంటే నీళ్ళు సలసలా మరిగిపోయే వేడి అది! దీనికి కారణం భూశుక్రుల వాతావరణాలు పూర్తిగా భిన్నమైనవి కావడమే. భూవాతావరణంలో 0.03% మాత్రమే

శుక్రగ్రహం


బొగ్గుపులుసువాయువు (కార్బన్‌డైఆక్సైడ్) ఉంది. శుక్రునిమీద 3% దాకా ఉన్నదని అంచనావేశారు. (వీనస్—4 పంపిన భోగట్టా ప్రకారం 98% బొగ్గుపులుసు వాయువే అని తేలింది). ఈ బొగ్గుపులుసు వాయువు ఒక చిత్రమైన పనిచేస్తుంది. సూర్యకాంతి ఈ వాయువుగుండా దూరి గ్రహంమీద పడుతుంది. నేల వేడెక్కుతుంది. ఆ వేడిని బయటికి పోనీకుండా మళ్లీ ఈ వాయువే అడ్డుకుంటుంది! (గళ్లాపెట్టె చిల్లులోనుంచి డబ్బులు లోపల పడడమేగాని మళ్లీ బయటికి రాలేనట్లు అన్నమాట). దానితో గ్రహం నేలమీద ఉష్ణోగ్రత మనకు కనబడే పై పొరలకన్న చాలా ఎక్కువగా ఉంటుంది.

'స్పెక్ట్రోస్కోప్' అనే సాధనం ఉపయోగించి శుక్రగ్రహ వాతావరణంలో ఆక్సిజన్, నీటిఆవిరి లేవని తెలుసుకున్నారు. వాతావరణంలో నీటిఆవిరి లేదంటే ఆ గ్రహం నీరులేని పెద్ద ఎడారి అన్నమాట. బొగ్గుపులుసు వాయువు తెరవల్ల గ్రహంమీద వంద డిగ్రీలను మించినవేడి, దానితో బ్రహ్మాండమైన దుమ్ము తుఫానులు—మన భూమిమీద ఎన్నడూ ఎరుగనంత విపరీతమైన గాలి విసుళ్లు—ఎడతెగకుండా నిరంతరమూ శుక్రగ్రహంమీద వీస్తూనే ఉంటాయి. ఈ తుఫానులవల్ల ఎడారుల మీది దుమ్ము పైకిలేచి ఆకాశం అంతా కప్పివేస్తుంది. ఆ దుమ్ము తెర తొలగిపోవడమంటూ ఉండదు. ఈ దుమ్ము పొరవల్లనే మనకు గ్రహపు నేల కనబడడంలేదు. సూర్యకాంతి ఈ గ్రహపు నేలమీద సరాసరి పడదు. దుమ్మువల్ల సూర్యుడు మసక మసగ్గానే కనబడతాడు. అక్కడ ఎత్తయిన పర్వతాలు ఉండే అవకాశంలేదు. విపరీతమైన గాలి విసుళ్లవల్ల పర్వతాలు చదును చేయబడతాయి.

ఆ గ్రహంమీద ఆక్సిజన్ లేదంటే అక్కడ మొక్కలు పెరగడంలేదని అర్థం. మన గ్రహంమీద ఉన్న ఆక్సిజన్ అంతా చెట్లవల్ల తయారైనదే. చెట్లు లేకపోతే జంతువులు ఉండవు. నీరు లేనిచోట, నీళ్లు సలసలా మరిగిపోయేటంత వేడిలో అసలు ఏ రకమైన జీవమూ ఉండే అవకాశమే లేదు.

నిన్న మొన్నటివరకూ శుక్రగ్రహాన్ని గురించి మనకు తెలిసినది ఇంతే. వీనస్-4 స్వయంగా ఆ గ్రహంలోకి అడుగుపెట్టి మనకు అందించిన సమాచారం ఏమి చెబుతోందో చూద్దాం.

1967 జూన్ 12వ తేదీని వీనస్—4 అనే అంతరిక్షనౌక శుక్రునిదిశలో బయలుదేరింది. 128 రోజులపాటు 22 కోట్ల మైళ్లదూరం ప్రయాణంచేసి ఈ అంతరిక్షనౌకనుంచి రేడియో పరికరాలు విడి



'పరీక్షాగమనం'లో పారచూట్‌తో దిగుతున్న వెనెరా-4.

పోయి, శుక్రుని చుట్టూ ఉన్న దట్టమైన వాతావరణపు రాపిడికి వేగం బాగా తగ్గి, చిట్టచివరికి పేరాచూట్ సాయంతో నింపాదిగా శుక్రగ్రహపు నేలమీదికి దిగేయి.

శుక్రగ్రహాన్ని సమీపిస్తూ ఉండగానే ఆ గ్రహం చుట్టూ 'విద్యుత్కాంతి వలయాలు' లేవు అని పరికరాలు తెలియచేశాయి. మన భూమిచుట్టూ బహు ప్రమాదకరమైన విద్యుత్కాంతి వలయాలు ఉన్నాయి. (వీటినే వాన్ ఎల్లెన్ వలయాలు అంటారు). ఇవి ఏర్పడడానికి కారణం మన

భూమికి అయస్కాంత శక్తి ఉండడమే! విశ్వాంతరాళంనుంచీ, సూర్యుడినుంచీ వెలువడే బహు శక్తివంతమైన విద్యుత్కణాలు భూమి దరిదాపుల్లోకి రాగానే భూ అయస్కాంతం వాటి మార్గాన్ని తప్పించి, బయటికి పోనీకుండా అటకాయించి, తన చుట్టూ తిప్పుకుంటుంది. ఈ విధంగా బందీలైన విద్యుత్కణాలు కోటానకోట్లు జేరి ఈ వలయాలు ఏర్పడ్డాయి. ఈ వలయాలను అంతరిక్ష నావికులు దాటి వెళ్ళేటప్పుడు తగినన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే నాశనమైపోయే ప్రమాదం ఉంది.

ఇటువంటి విద్యుత్కణ వలయాలు శుక్రుని చుట్టూ లేవు అని వీనస్–4 తెలియజేసింది. అంటే శుక్రగ్రహానికి అయస్కాంతశక్తి లేదన్నమాట! ఈ విషయంలో ఈ గ్రహం చంద్రుడినీ, కుజుణ్ణీ పోలిఉన్నది.

శుక్రగ్రహ వాతావరణపు పై పొరలలో ఉష్ణోగ్రత 40 డిగ్రీలు (సెం. గ్రే) ఉన్నదనీ, గ్రహంమీదికి దిగుతున్నకొద్దీ ఉష్ణోగ్రత పెరిగిపెరిగి నేలమీద 280 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నదనీ ఈ అంతరిక్ష నౌక తెలియజేసింది! ఇంతటి అధిక ఉష్ణోగ్రత ఉంటుందని ఇదివరలో ఎవరూ ఊహించలేదు. ఇంత వేడిలో ఆ గ్రహంమీద జీవాలు ఏవీ నివసించలేవని నిశ్చయంగా చెప్పవచ్చు.

అక్కడి వాతావరణపు ఒత్తిడి మన భూవాతావరణపు ఒత్తిడికి 15 రెట్లు ఉన్నదట!

ఆ గ్రహ వాతావరణంలో ఇంచుమించు అంతా బొగ్గుపులుసు వాయువేనని తెలియజేసింది. ఒత్తిడి, ఉష్ణోగ్రత ఇంత అధికంగా ఉండడానికి ఈ వాయువే ముఖ్య కారణం. భూవాతావరణంలో 80% వరకూ ఉండే నైట్రోజెన్ వాయువు ఆ గ్రహ వాతావరణంలో మచ్చుకి కూడా కనబడలేదట. అక్కడినేల 'క్వార్ట్జ్' అనే ఒక ప్రత్యేక శిలవలె ఉన్నదట.

ఈ వ్యాసం వ్రాసే సరికి తెలిసిన విశేషాలివి మాత్రమే. శాస్త్రజ్ఞులు ఇంతకుపూర్వం ఎన్నడూ ఊహించి ఉండని కొత్తకొత్త విశేషాల నెన్నింటినో వీనస్–4 దరిమిలాని మనకు అందించబోతుంది. పూర్వం నిజమనుకున్న కొన్ని సిద్ధాంతాలు తారుమారు కాబోతున్నాయి.

వేచి చూద్దాం, ఏమేమి వింతలు బయటపడతాయో. ●

మూన్ రేకర్ -6.

జేమ్స్‌బాండ్ బొమ్మల సీరియల్




రాకెట్ స్థావరానికి వెడుతూ అనుకున్నాను, తనని పేకాటలో మోసం చేసిన మనిషికి సర్ హ్యూగో డ్రాక్స్‌లాంటి మహానుభావుడు ఎలాంటి స్వాగతం చెప్తాడు?

నేను సందేహించి ఉండనక్కరలేదు. ఎంతో జోరుగా ఆహ్వానించాడు నన్ను "రావోయ్! రా............."




తన సెక్రెటరి గాలా బ్రాండ్, రాకెట్ శాస్త్రజ్ఞులలో ముఖ్యుడు డాక్టర్ వాల్టర్ తన పర్సనల్ ఎసిస్టెంట్ విల్లీ క్రెబ్స్‌లకి నన్ను పరిచయం చేశాడు.

గాలా, డ్రాక్స్, నేనూ తప్ప స్థావరంలో ఉన్న ప్రతి శాస్త్రజ్ఞుడూ జర్మనీనుంచి దిగుమతి అయిన మనిషే. ఇక్కడ 'భద్రత' తేలిక పని కాదు..



భోజనం దగ్గిర గాలాతో కబుర్లు చెప్పటం తేలిక అనిపించలేదు నాకు. మర్యాదగానే మాట్లాడినా ముభావంగా ఉండిపోయింది.

చివరికి సర్ హ్యూగో నాకు 'మూన్‌రేకర్' రాకెట్టుని చూపిస్తానన్నప్పుడు, 'అమ్మయ్య' అనుకున్నాను.



చనిపోయిన రక్షక అధికారి గది ఇచ్చారు నాకు. అతని స్థానే నేను వచ్చాను..

("ఇదేదో తమాషాగానే ఉంది"...)

("కొండ అంచు అవతలే 'ఫిక్సు'.....")



పడుకోబోయేముందు వెన్నెల్లో మెరుస్తున్న సముద్రం వంక చూస్తూ ఉండిపోయాను ఒక్క క్షణం.

హత్యచేయబడిన టాలన్ ఇక్కడినుంచే ఈ కిటికీలోనుంచే— ఏదో చూసి దానిని చార్టు మీద రాసి దాని వల్లనే హత్య చేయ్యబడ్డాడనిపించింది నాకు...



మర్నాడు ఉదయమే వెళ్లి యార్డులో వాలన్స్‌కి ఫోన్ చేశాను. చార్టుమీది 'గుర్తు'ని గురించి చెప్పాను. ...

"ఓ కే బాండ్. చార్టుని నాకు పంపు ఏది శోధన చేయిస్తాను."

"గుడ్‌మార్నింగ్ మిస్ బ్రాండ్. ఇంత పొద్దున్నే లెక్కలు మొదలు పెట్టారేమిటి?"

"నిజం చెప్పాలంటే ఇవి గైరో సెట్టింగులు...."

(ఇంకా ఉంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. ఆర్. ఆర్, ఖర్గపూర్

ఒకప్పుడు నన్ను చూసి అసహ్యించుకొన్నవాళ్ళే ఇప్పుడు నా స్నేహం కాంక్షిస్తున్నారు. ఎందుకు?

మీ విద్యార్థులకు అసహ్యం ఎంతసేపు? ఆమోదం ఎంతసేపు? తమని కాదంటే అసహ్యించుకుంటారు. అవునంటే స్నేహం అంటారు. అంతే.

వి. వి. ఎస్, కరీంనగర్

బాధ్యతా నిర్వహణ భారం అని తోస్తే?

ఏముంది? పలాయన మంత్రం పఠించడమే! లేదా హాయిగా బాధ్యతలని ఎదటివాడి భుజానికి ఎక్కించడమే!

పి. ఆర్,

వారణాశి అంటే కాశీ పుణ్యక్షేత్రమేనా?

కాశీ క్షేత్రానికే వారణాసి అని మరో పేరు. ఉత్తరంనుంచి వరుణానది, దక్షిణాన్నుంచి అసీనది గంగానదిలో కలిసే మధ్యప్రదేశం కాశీ. అంచేత దానికి వారణాసి క్షేత్రం అని కూడా పేరు వచ్చింది.

డి. కె, అనకాపల్లి

రుచికి అర్థం ఏమిటి?

తిన సహింపనగునది రుచ్యము.

పి. జె. ఆర్, పిఠాపురం

అధిక జనాభా సమస్యపై మీ అభిప్రాయం ఏమిటి?

అరికట్టవలసిన ముఖ్య సమస్య అని.

ఎస్. బి, హైదరాబాదు

మానవుడు దేవుడు నిర్మించిన మట్టి బొమ్మ. మరి ఆ మానవుడు ఒకానొక సమయంలో దేవుడు ఉన్నాడనీ, ఒకానొక సమయంలో దేవుడు లేడని వాదిస్తూ ఉంటాడు. ఎందుకని?

మానవుడు మట్టి బొమ్మ ఎలా అయ్యాడు? దేవుడు ప్రాణంపోసి మరీ వదిలాడుగా?.... దానికి తోడు నరంలేని నాలుక కూడా యివ్వడంతో— ఇలా సంశయాలు పైకి అరుస్తూ ఉంటాడు.

ఎ. సిహెచ్. పి. ఆర్, ఉనికిలి

నేటి స్త్రీల అసహ్యకర వస్త్రాలంకరణ శరీరాలంకరణలపట్ల సంసార స్త్రీయో సన్యాసిస్త్రీయో తెలియక పురుషుడు పరాకు పడుటలో పొరపాటు కలదా? అట్టి స్త్రీలకు బుద్ధి చెప్పరేరా?

అలంకరణవల్ల ఆ స్త్రీ యిటువంటిదని నిర్ణయించే హక్కు మీ మగవారి కెవరు యిచ్చారో? అయినా రోడ్డు మీద వెళ్ళే స్త్రీ సంసారియా? సన్యాసియా అని తర్కించుకోవడం, నిర్ణయాలు చేసెయ్యడం— యిలా అడగడం తప్పించి వేరు వ్యాపకాలు లేవా?........

సి. ఎ, మద్రాసు

'వి'తో ప్రారంభమయే క్రిస్టియను పేర్లు సూచించకలరా?

వేలరీ, వెనొర, వీనస్, వెరోనిక, విక్టోరియా, వయొల, వైలెట్, వర్జీనియా, వివియన్..... చాలా?

ఎస్. ఎం. హెచ్, కడప

అసలు స్త్రీతో స్నేహం చేయడం చాలా తప్పు అనుకుంటాను.

చేయకండి! ఎవరు నిర్బంధిస్తున్నారు?

టి. హెచ్. ఆర్, భోపాలు

కొంతమందికి యిష్టమైతే అవతలివాళ్ల సంగతి ఆలోచించకుండా ఎప్పుడూ మాట్లాడుతారు. లేకపోతే అసలు మాట్లాడరు. వాళ్లు ఎలాంటి వాళ్లంటారు?

స్నేహాలు నిలుపుకోలేని వాళ్ళు.

ఎస్. టి. వి, ఖర్గపూరు

మా వూరునుంచి 'తెలుగు తల్లి' అనే లిఖిత మాసపత్రిక వెలువడుతోంది. పత్రిక నిండా ఎన్నో రంగులూ, ఎన్నో డిజైన్లలో ఎంతో ఆకర్షణీయంగా వెలువరిస్తున్నారు. అంత ఆకర్షణీయంగా బెంగాలీలోవస్తే తగిన పారితోషికం లభిస్తుందట. కాని అలాంటి ప్రోత్సాహం, ఆదరణ మనరాష్ట్రం నుంచి వాళ్ళ కెందుకు లభించకూడదు?

అడుగుతేగాని అమ్మైనా పెట్టదు కదా? ఆంధ్ర ప్రభుత్వపు సాంస్కృతికశాఖవారితో సంప్రదింపులు చేయుమనండి.

డి. బి. ఏ, కాయరెడ్డి

మా ఆవిడ ఎప్పుడు పలుకరించినా కసురుకుంటూంది. కారణం?

అలిగావు కాబోలు!

కె సిహెచ్. ఎ, హైదరాబాదు

నా ముందే నా తల్లితండ్రులు దెబ్బలాడుకుంటున్నారు. నేను బి.ఎస్సీ చదువుకుంటున్నాను వారి తగువులకు నివారణోపాయం లేదా?

పెద్ద పిల్లలను యుక్తవయస్కులుగా గుర్తించకపోడంవల్ల వచ్చే చిక్కు యిది. మన కుటుంబాలలో ఈ పెద్దల చిన్నతనపు బుద్ధులు యువతరంలో మనస్తాపానికి దారి తీస్తాయన్న సంగతి జ్ఞాపకం చేయండి. తప్పులేదు. అదే వారికి కనువిప్పు కల్గించవచ్చును.

డి. ఎస్. కె. ముదుంపాడు

హిందీ పరీక్షలకి కట్టి చదువుతానంటే ఇందిరాగాంధీతో మాట్లాడాలా? అంటారు. కాని నాకు సరదాగా ఉంది.

తప్పకుండా చదువుకోండి. ఈసడించేవాళ్ళు ఎప్పుడూ ఉంటూనే ఉంటారు. వారి మాటలు పట్టించుకో కూడదు.

ఎస. ఎస్. జి, నిజామాబాద్

తల్లితండ్రులను గౌరవించలేని పిల్లలని ఏమనాలి.

కడుపున చెడపుట్టిన వాళ్లనాలి.

వి. ఆర్. ఎస్, చేబ్రోలు

నాకు కోపం ఎక్కువ. తగ్గడానికేం చేయాలి?

కోపంతో ఏ పని చేయక పోడమే.

పి. ఎ, బందరు

అన్నం సహించడంలేదు.

కొన్నాళ్ళు మానేయండి. లంఖణం పరమౌషధం అన్నారుగా?

కె. ఎస్, అనంతపురం

దేవుడనేవాడున్నాడా? ఉంటే మానవులకు ఎందుకు కనబడడు అక్కయ్యా?

ఉన్నాడన్నవారికి ఉన్నాడు. లేడన్న వారికి లేడు. సర్వాంతర్యామి అయిన దేవునికోసం ఏదో ఒక చోట వెదకడం దేనికి? నీలో లేడా? నువ్వు పీల్చే గాలిలో లేడా తమ్ముడూ.

ఇ. వి. ఎల్, రాజమండ్రి

కట్నమే ప్రధానం అనుకునే పెళ్లివారిని, యువకుని ఏమనాలి?


ఏమీ అనుకోకండి పాపం. కట్నంతో చదువు కోసం అయిన కర్చుని రాబట్టాలని పెళ్లివారి కోరిక. తీరని కోరికలకి కావలసిన మూలధనం భార్యతోసహా వస్తుందని యువకుని కోరిక....... మానవుడు ఆశాజీవి కదా?!

బి. ఆర్, హైదరాబాదు

రెండేజతల బట్టలుంటే?

ఉతుక్కు తొడుక్కోవడమే!

పక్కింటిపిల్లలు



కె. రామలక్ష్మి

మన పిల్లలు బంగారు కొండల్లాగా, పక్కింటి పిల్లలు ఏబ్రాసి మూకలగా ప్రతి తల్లికీ తోచడం పరిపాటే. ఎటొచ్చి తన పిల్లలు పక్కింటావిడకీ అలాగే తోస్తారంటే ఏ తల్లీ ఒప్పుకోదు సరికదా దెబ్బలాటకి ఎగబడుతుంది! 'నా పిల్లలేం దిక్కులేని వాళ్ళనుకున్నావా చెడ్డగుణాలూ, చెడ్డపనులూ చేయడానికి వాళ్ళేం తక్కువ పుట్టుక పుట్టారని' అంటూ గయ్యిమని లేస్తుంది. పిల్ల తల్లికీ పెట్టకోడికీ ఇక్కడే చాలా పోలికలున్నాయి. ఎక్కడో గద్ద అరవడం వినిపించేసరికి తన చుట్టూ మేతమేస్తున్న పిల్లలని కేకవేసి పిలిచి రెక్కలకింద దాచేస్తుంది కోడి. ఆ ఉపద్రవం దాటిపోయిందనేదాకా పైకి రానివ్వదు తల్లి అంతే. తన పిల్లల మీద ఈగ వాలనీయదు పిల్లలని పై వాళ్ళు కేకే వేసినా, కసిరినా, కొట్టినా నానా హైరానా పడిపోతుంది.

ఇలా హైరానుపడి పిల్లలని పదునుకునే తల్లులుంటారు. వారిదొక తరగతి. ఒకసారి పక్కింటావిడ తన పిల్లని కేక వేసిందని తెలుస్తే చాలు, ఇక ఆ ఛాయలను కూడా తన బిడ్డని వెళ్ళనివ్వదు. ఆ పక్కింటావిడ పిల్ల వచ్చినా 'మా పిల్లతో ఆడకమ్మా. మీ అమ్మ కేకలు వేస్తుంది. మా దాని చెడ్డబుద్ధులు నీకూ అబ్బుతాయని మీ అమ్మభయం' అని పెటీ పెట్టినట్టు వాతవేస్తుంది. ఇలా హైరానపడి పిల్లలని సరిదిద్దుకోవడమే కాకుండా చచ్చేలా బాదే (శిక్షించే!!) తల్లులుంటారు. వీరిది ఒక తరగతి. పక్కింటావిడా ఎదురింటావిడా ఏదో అన్నదని తెలిస్తే చాలు 'నీ ముఖం యీడ్వ, నీకేం పోయేకాలం వచ్చిందే వాళ్ళింట్లో దూరేవు?' అంటూ దండకం చదువుతూనే వీపు విమానం మోత మోగిస్తుంది 'మళ్ళీ వెడతావా? అడ్డమైన వాళ్ళ చేతా మాటలు పడతావా?' అంటూ అడుగుతూ బుగ్గలు గిల్లడమో మొట్టికాయలు మొట్టడమో సాగిస్తుంది. పై వాళ్ళదగ్గర మాట పడి తన ముద్దుబిడ్డ తన పరువు తీసినట్టు బాధపడుతుంది తరగతి గృహిణి. వీరందరికీ అతీతమైన తరహా తల్లులు కొందరుంటారు. వీరు నిజంగా లోకజ్ఞానం కలవాళ్ళు పిల్లల మనస్తత్వాన్ని కొద్దిగానైనా అర్థం చేసుకున్నవాళ్ళు. పిల్లలూ పిల్లలూ కలిసి ఆడుకుంటున్నప్పుడు దెబ్బలాడుకుంటారు. ఏడ్చుకుంటారు, మళ్ళీ వాళ్ళే సద్దుకుపోతారు. ఇది గ్రహించిన తల్లి అనవసరంగా జోక్యం కలిగించుకోదు. పిల్లల తగవులలో కలగజేసుకుంటే పెద్దవాళ్ళదాకా అవి పాకుతాయని గ్రహించిన గృహిణి, ఈ కలిపి కయ్యాలని చూసీ చూడనట్టు ఊరుకుంటుంది అదే ఉత్తమోత్తమ పద్ధతి నా స్నేహితురాలి కొకామెకి ఆరు సంవత్సరాల పిల్లఉంది ఆవిడగారి నోటికి దడిసి ఆ పిల్లని వీధిలో ఏ పిల్లలూ ఆడుకుందుకు రానీయరు పాపం ఆ చిన్నారి దిక్కూ దిక్కూ మంటూ అరుగు మీద కూర్చుని ఉంటుందిట 'స్నేహంగా ఉంటే నీ సొమ్మేం పోయిందే? పిల్లది వెలాకీగా ఆడుతూ పాడుతూ ఉంటుంది కదా?' అని ఎవరైనా సూచిస్తే, 'అడ్డమైనవాళ్ళతోటీ స్నేహాలు చేస్తే పాడు బుద్ధులు అబ్బుతాయి' అంటూ ఎగిరిపడుతుందీ స్నేహితురాలు ఈ తల్లి మూలంగా పిల్ల ఎంత బాధపడుతోందో గ్రహించి ఎవరూ ఏం చేయలేరు కదా? అందుకే తల్లికే ఉండాలి లోకజ్ఞానం

పిల్లలలో సంఘీభావం పెరగాలంటే ఇచ్చిపుచ్చుకొనే స్నేహ సహృదయతల పెరగాలంటే విశాలదృక్పథంతో పిల్ల పెరిగి పెద్దదవాలంటే తల్లికా బుద్ధులన్నీ కొంతలో కొంతైనా ఉండాలి 'పక్కింటిపిల్లతో ఆడేవంటే వీపు చీరేస్తా'నవేలా తల్లి ఉంటే అటు తల్లికీ, యిటు పిల్లకీ కూడా స్నేహితులు ఉండరు ఒంటిపిల్లి రాకాసులలాగా తయారు కాక తప్పదు అందుకే పిల్లలకి స్నేహబృందం ఉండనీయండి అనడం. స్నేహితులలోని మంచిగుణాలు అలవరచుకొనే — చేయాలి చెడ్డగుణాలు అలవాటు కాకుండా జాగ్రత్త పడాలి. అంతేగాని పక్కిల్లు 'దెయ్యాల కొంప'గా పిల్లలకి బోధించడం అన్యాయం.

కన్సొలేషన్ బహుమతి

పెరిగిపోతున్న జనాభా

దేశంలో, అంచనాలకు మించి అదుపు తప్పి పర్వతాల్లా పెరిగిపోతున్నవి ఏవయినా ఉన్నవంటే--అవి ఒకటి ధరలు, రెండు జనాభా. ఒకవేపు ధరలు ముక్కాల మూస్తుంటే—మరొక వైపు పరంపరాభివృద్ధిగా, నిరాటంకంగా, తామర తంపరగా నిరంతరం, జనాభా పెరిగిపోతుంది.

ఇండియాలో జనాభా ఎలా పెరుగుతుందంటే-- ప్రతి సంవత్సరం ఆస్ట్రేలియా ఖండాన్ని తనలో ఇముడ్చుకుంటున్నదని ఒకరు చెప్పారు. అంటే ఇండియాలో పాలినా పెరిగే జనాభా ఆస్ట్రేలియా జనాభాకు సమానమని అర్థం. ఇలా పెరుగుతూ పోతే కొంతకాలానికి ప్రతి ఒక్క మనిషికీ ఓ చదరపు గజం నేల కూడా నిలవడానికి ఉండదేమో! అప్పుడు దేశమంతా అభోజనం, అరాజకం అవక తప్పదు. అలాంటి పరిస్థితి రాకుండా ముందుగా ప్రభుత్వం 'కుటుంబ నియంత్రణ' పథకాన్ని దేశంలో ప్రవేశ పెట్టింది.

ప్రభుత్వం తలపెట్టిన ఈ కుటుంబ నియంత్రణ పథకాలు ఎంతవరకు ప్రజల ఆమోదం, అంగీకారం పొందగలిగినవి? అవి ఎదుర్కొంటున్న అవరోధాలు ఏవి? అనే ప్రశ్నలకు సూటి సమాధానాలే ప్రస్తుతమున చర్చనీయాంశాలు. ఈ పథకంలో పని చేస్తున్న ఒక మెడికల్ ఆఫీసరుగా దైనందినం ఎదురయ్యే సమస్యల్ని, అవరోధాల్ని, యధాతథంగా మీ ముందు ఉంచుతాను.

కుటుంబనియంత్రణ పథకాలు ప్రభుత్వమయితే ప్రవేశపెట్టింది కాని, ఆ పథకాల్ని అమలువేసి. ఉద్దేశించిన ప్రయోజనాల్ని పొందవలసినవారు ప్రజలు. ప్రజల అంగీకారం, సహకారంమీదనే దాని జయాపజయాలు ఆధారపడి ఉన్నవనేది సత్యం.

కుటుంబనియంత్రణ నిర్వహణలో ఆంధ్ర రాష్ట్రం వెనుకబడిఉన్నది. అంచేత ఆంధ్ర వనితాలోకం అగ్రగాములుగా ముందు నిలిచి, పథకాల్ని విజయవంతం చేయవలసిన గురుతర బాధ్యత వారిపైన ఉన్నది. ఈ ఉద్యమం ఉభయతారకం. అందులో స్వప్రయోజనం, దేశసేవ ఇమిడిఉన్నవి

కుటుంబ నియంత్రణా పథకాలు ఎదుర్కొంటున్న అవరోధాలలో మొట్టమొదటిది ప్రజాసామాన్యంలోని అవిద్య, అజ్ఞానం, ఆ తర్వాత సంప్రదాయ సిద్ధమయిన మూఢ నమ్మకాలు, కర్మసిద్ధాంతం. ముఖ్యంగా సామాన్యప్రజలకు దేశాన్ని వేధిస్తున్న జనాభా పెరుగుదలవంటి సమస్యల్ని వారి దృష్టికి తీసికొనిరావడం కష్టసాధ్యం. అందుకే—'సంతాన నిరోధప్రస్తావన చేయగానే సామాన్యప్రజలు 'ఛీ' అని తేల్చివేస్తారు. 'మూతి పెట్టినవాడు మేత పెట్టకపోతాడా' అని కొందరు, 'నారు పోసినవాడు నీరు పోయకపోతాడా, అని మరి కొందరు మెట్టవేదాంతాన్ని వెనురువేస్తారు.

గర్భనిరోధక ప్రస్తావన చేయగానే చాలా మంది స్త్రీలు అది అస్వాభావికమైన విషయంగా పరిగణించటం పరిపాటి. 'సంతానం దేవుడు ప్రసాదించేది. దానిని తప్పించటానికి మానవ మాత్రు లెంతటివారు? బిడ్డల కన్నమ్మ, భిక్షమెత్తినమ్మ ఎప్పటికి చెడదు?' అని దంతవేదాంతం ఏకరువు పెడ్తారు. కొందరి స్త్రీల దృష్టిలో హెల్తు విజిటర్లు, ప్రభుత్వ సిబ్బంది చేసే ప్రచారం హాస్యాస్పదంగాను, అపవాదంగాను గణిస్తారు. పైగా వారు తమ స్వంతవిషయాల్లో అనవసరంగా కల్పించుకొంటున్నారని ఈసడించుకోవడంకూడా కద్దు. అందుకే అటు పంచాయితీ సమితులు, ఇటు ప్రభుత్వ సిబ్బంది ఎంత ప్రచారం చేసినా ఆశించిన ఫలితాలు కలగడంలేదు. చివరకు రెండు రూపాయల పారితోషికం (లూపు వేయించు

డాక్టర్ కబుర్లు

పిచికారీల బాధలు

మీ ఇంటి దగ్గిర పిచికారీలు ఏమయినా కొడ్తున్నారా? తోటలకి, చెంగులకి లేక గోధుమ పొలాలకి వాడే పిచికారీల మందులు మీకు అనారోగ్యం కలిగించవచ్చు. ఈ అనారోగ్యాలకి డాక్టరు సరిగ్గా చికిత్స చెయ్యలేక పోవచ్చునని పరిశోధనలు తెలుపుతున్నాయి. కొందరికి మాట తడబడుతుంది. చేతులు కాళ్ళు సరిగ్గా పని చెయ్యవు......


ఈ మధ్య ఒక పేషంటు శరీరం పరీక్ష చేయగా అతనిలో 'సగటు' కన్నా ఆరురెట్లు డి. డి. టి అధికంగా ఉందని తేలింది. పొలాలలో, తోటల్లో పనిచేసేవారు— ఆధునిక పరిస్థితులలో.— ఈ సంగతి గుర్తుంచుకోటం మంచిది

కొత్త వ్యవసాయ— రసాయనాల వల్ల వచ్చేదే అస్వస్థతలు అంత ప్రమా



దకరం కాకపోయినా వాటిని కొట్టి పారెయ్యటం మాత్రం తగదు.'

హెచ్. ఎల్ హెర్షన్‌సొన్
(కాపీరయిట్)



అందరు స్త్రీలకీ తెలుసు...కొన్ని సమయాల్లో
కేవలం నివారణ మాత్రమే సరిపోదు...

ఒక్కొక్కప్పుడు సారిడన్‌తో సేదదేర్చుకొనే ఆవశ్యకత స్త్రీలకు వుంటుంది. మీకు ఎక్కువ మాంద్యము, నిరుత్సాహము లేక బాధ వున్న యెడల ఒకే ఒక సారిడన్ బాధాన్ని తగ్గించి, ఉత్సాహాన్నిస్తుంది. సారిడన్ నొప్పిని, దానివలన కలిగే శ్రమను పోగొట్టును. దానిని వేసుకోగానే మీలో ఎంత మార్పు వస్తుంది! మీరు శక్తితో ఉత్సాహపూరితులై వుంటారు...సరిగ్గా ఆలోచించ కలుగుతారు... స్నేహితులతో సరదాగా వుండగలుగుతారు!

ఒకే ఒక సారిడన్ నొప్పిని పోగొట్టును, సేద దేర్చును, నవోత్సాహమును కలిగించును. అందరు స్త్రీలు నిశ్చయమైన నివారణకు సారిడన్ మీద ఆధారపడవచ్చు. తెలివిగా తలనొప్పి, పంటినొప్పి మరియు ఒంటినొప్పికి కూడ ఎల్లప్పుడూ సారిడన్‌ను మీ దగ్గర వుంచుకోండి.

'రోష్' తయారి

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్లాస్ లిమిటెడ్

ఉన్నవారికి (ప్రభుత్వం ఇస్తుంది) కూడా స్త్రీలను ఆట్టే ఆకర్షించలేకపోయింది. స్థూలంగా దీనికంతా కారణం—ప్రజా సామాన్యంలో అవిద్య, అజ్ఞానం. వారితో ఈ పథకాల్ని గురించి ప్రస్తావించే విధానంలో ఏదో కొరత!

రెండవది 'సిగ్గు' 'బిడియం'. సిగ్గు స్త్రీలకు అందమే కావచ్చును. కాని, ఇలాంటి క్లిష్ట సమస్యాపరిష్కారానికి అది తీరని అవరోధంగా తయారు కావడం శోచనీయం. 'సంతాననిరోధ' ప్రస్తావన చేయగానే కొందరు స్త్రీలు సిగ్గుతో మెలికలు తిరిగిపోతారు.

విషయాలు గ్రహించి ముందుకు వచ్చిన ఆ కొంతమంది వనితలు 'కుటుంబ నియంత్రణ' క్లినిక్‌లకు రావడానికి, సలహాలు పొందటానికి, వల్లమాలిన సిగ్గుపడతారు. వచ్చినా, దొంగచాటుగా, రహస్యంగానస్తారు. తీరా వచ్చాక అక్కడ (క్లినిక్‌లో) తమకు తెలిసిన ముఖాలు ఏమయినా ఉన్నాయేమోనని ఆందోళన పడతారు. అందుకని వేళకాని వేళలో వచ్చి, తిరిగిపోతారు. 'గర్భనిరోధక' సాధనాలు ఒకరి సహాయంలేకుండా స్వయంగా అమర్చుకోలేకపోవడం మరొక సమస్య దానికి తగ్గట్టు కొందరు భర్తలు భార్యలతో సహకరించక, పరుషంగా ప్రవర్తించడం సమస్యల్లో మరొక సమస్య.

మూడవది, ముఖ్యమయినది 'భయం'. భయంతోపాటు అనుమానం. ఈ కృత్రిమ సాధనాలు తమ శరీరానికి ఏదో అపాయం కలిగిస్తాయని భయం. ఈ భయం చాలా వరకు ఊహాజనితం మాత్రమే. నూటికి ఒకటిరెండు కేసులో స్వల్పమైన అసౌకర్యత, దుర్గుణాలు (Complications) కలగవచ్చును. సకాలంలో వెంటనే వచ్చి, వైద్యం చేయించుకుంటే ఏమీ ఉండదు. తాత్సారం చేస్తారు. రారు. ఆపైన దానిని గోరంతలు కొండంతలు చేసి వ్యతిరేక ప్రచారం చేస్తారు. అయితే ఏ దుర్గుణాలు లేక సలక్షణంగా ఉన్న ఇల్లాలు పెదవి విప్పి 'లూపు' (గర్భనిరోధకసాధనం) యొక్క ప్రయోజనం, మంచితనం ఇతరులకు చెప్పక పోవడం గమనార్హం.

ఒకసారి, 'లూపు' వేయించుకున్న ఒక స్త్రీ—తనకు అది లోపల గుచ్చుకొంటున్నట్టు ఉన్నదని ఫిర్యాదు చేసింది. పరీక్ష

పెరిగిపోతున్న జనాభా

చేసి చూస్తే—ఆ 'లూపు' సరి అయిన స్థానంలో భద్రంగా ఉన్నది. గుచ్చుకోవడం ఆ స్త్రీ అనుమానం మాత్రమేనని తేలిపోయింది. అయినా ఆమె గుచ్చుకుంటున్నదని తిరిగి చెప్పింది. తనిఖీ చేసినట్లు చేసి, తీయకుండానే 'లూపు' తీసివేసినట్లు ఆమెతో చెప్పగా ఆ స్త్రీ అప్పటినుండి నిశ్చింతగా ఉన్నది.

ఈ భయం, అనుమానాలు స్త్రీలకే పరిమితం కాదు. సంతానానికి భాగస్థులయిన భర్తలను కూడా పీడిస్తున్నవి 'వేసెక్టమి' (సంతాన నిరోధానికి పురుషులకు చేసే శస్త్రచికిత్స) చేయించుకుంటే పుంసత్వ లోపం కలుగుతుందని కొందరి పురుషుల భయం. అది వాస్తవంకాదు. సంతానానికి కారణమైన జీవకణాల్ని పురుషావయవం లోనికి చేర్చే చిన్న నాళాల్ని ఖండించి, వేరు చేయడమే ఈ శస్త్రంలోని పరమార్థం. అలాగే స్త్రీలకు చేసే శస్త్రం కూడాను. ఈ శస్త్రము (ఆపరేషను) వలన సంభోగేచ్ఛయందుగాని, సంభోగ క్రియలోగాని, ఎలాంటి మార్పున్నూ రాదు. రావటానికి అవకాశంకూడా లేదు.

చాలామంది భర్తలు ఏదో మిషతో సంతానాన్ని కంటూనే ఉంటారు. మా బంధువు ఒకాయన ఉన్నాడు. సామాన్య స్థితిపరుడు. పదిమంది ఆడపిల్లలు వరసగా పుట్టారు. మగ నలుసు కలగలేదనే నెపంతో శస్త్రం చేయించుకోలేదు. తర్వాత మగ సంతానం కూడా కలిగింది. అంతటితోనైనా శస్త్రం చేయించుకున్నాడా? లేదు. 'నాకు రక్తం పోటు, నా భార్యకు రక్తం లేదు. ఏం చేయను?' అని నీళ్లు నమిలాడు. ఆ పుణ్య దంపతులు ఇంకా సంతానాన్ని కంటూనే ఉన్నారు, ఓపికగా!

అప్పుగే—ఈ అవరోధాలకు, సమస్యలకు పరిష్కారమార్గం లేదా? ఉన్నది. అది స్త్రీల చేతుల్లోనే ఉన్నది. ఎందుకంటే—'కుటుంబనియంత్రణ' కని, పెంచే తల్లిగా మొదట నీ సమస్య! నీ ఆరోగ్య సమస్య! తర్వాత నీ కుటుంబానికి చెందిన ఆర్థిక సమస్య. ఆ తర్వాత జనాభాకు చెందిన దేశసమస్య, జాతిసమస్య. అందుకే ఈ పథకాలు విజయవంతం కావడానికి వనితాలోకం మీద ముఖ్యంగా ఆధారపడి ఉన్నవనుటలో సందేహంలేదు. ఆపైన భర్తల అంగీకారం, సహకారం కూడా అవసరం.

'కుటుంబనియంత్రణ' విధానాన్ని ఆచరణలో పెట్టి ప్రయోజనాలు పొందిన వనితలే ఈ పథకానికి మూలస్తంభాలు వారు, వారికి తెలిసిన స్త్రీలకు, సన్నిహితులైన వారికి, వారి ఇండ్లలో పనిపాటలు చేసే తోటి స్త్రీ జనాలకు దీనియొక్క మంచి చెడ్డలు వివరించి చెప్పి, ఒప్పించి, ఆచరణలో పెట్టించడానికి అర్హులయినవారు. ప్రభుత్వ సిబ్బందికంటె స్త్రీలు, తోటి స్త్రీలను సులభంగా ఒప్పించగలరు. ముఖ్యంగా విద్యాజ్ఞానములేని సామాన్య స్త్రీలు, పల్లెపడుచులు—అనుభవం కలిగిన ఒక బిడ్డలతల్లి చెప్పితే వారు వింటారు. నియమితకుటుంబ పథకాన్ని చెప్పి, ఒప్పించటానికి ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానము, శిక్షణ, అవసరం లేదు. ఆచరణతో కూడిన అనుభవం ఇతరులకు తమయందు విశ్వాసాన్ని కలిగిస్తాయి.

బహు సంతానంతో బాధపడే బీద కుటుంబాలను అనేకం మనం చూస్తుంటాము. వారి సంతానం కూటికి గుడ్డకు నోచుకోక వీధికుక్కలకంటే కనాకష్టంగా జీవించడం కండ్లార చూస్తాం. అలాంటి స్త్రీలకు ఈ పథకాన్ని గురించి నచ్చచెప్పి, ఆచరణలో పెట్టించడం మన కనీసధర్మం. ఉత్సాహికులయిన వనితలు—ప్రతి ఒక్కరు ఒక తోటి వనితను నియమిత కుటుంబవిధానాన్ని ఆచరించేట్లు చేయగలిగితే—ఒక్క నెలరోజుల్లో ఆంధ్రరాష్ట్రం, దేశంలో—అగ్రగామిగా పురోగమించగలదు. ఆ విధంగా ప్రతి రాష్ట్రం ఒక్క సంవత్సరం చేయగలిగితే—దేశాన్ని వేధిస్తున్న ఈ జనాభా పెరుగుదలను అదుపులోనికి తెచ్చి, క్లిష్ట పరిస్థితుల్ని పరిష్కరించగలదని నా దృఢ విశ్వాసం. అందుకు ఆంధ్ర వనితాలోకం ముందుకువచ్చి, ఉద్దేశించిన లక్ష్యాన్ని సాధించి, ఆదర్శప్రాయులవుతారని, ఆశిస్తాను.

—డాక్టర్ పి. జ్యోత్స్న శకుమారి

కుటుంబ నియంత్రణకు ప్రజలలో మానసిక వికాసం రావాలి

జనాభా పెరుగుదల ప్రజలలోని బాధ్యతా రాహిత్యమని ప్రతి వ్యక్తి అంగీకరించక తప్పదు. పరిమితమైన సంపదతో మన్న దేశంలో అసంఖ్యాక ప్రజ, వెల్లువల్లా వుంటే ఆదేశం యితర దేశాలపై ఆధారపడక తప్పదు. ఒక్క దేశమే కాదు, ప్రతి కుటుంబ పరిస్థితీ అంతే. పరిమితమైన ఆదాయంతో ఎంతో మందిని పోషించాలంటే మాటలా? తన చుట్టూ చేరి తిండికి, బట్టలకు, చదువులకు వేధించే బిడ్డలకు తగిన వసతులు కల్పించలేక, అంత మంది బిడ్డలను కన్నందుకు కుమిలి, కృశించి పోయే వనితలు చాలామంది మన కళ్ళెదుట వున్నారు. అందువల్ల చేతులు కాలకముందే జాగ్రత్త పడవలసిన బాధ్యత, భారం నేటి భారత వనితలపైన ఎంతైనా వుంది.

ప్రభుత్వం, జనాభా పెరుగుదల వల్ల దేశానికి అరిష్టం కల్గుతుందని పదే పదే హెచ్చరిస్తుంది. విభిన్న పద్ధతుల ద్వారా జనాభా పెరుగుదలను అరికట్టే సౌకర్యాలు ఏర్పాటు చేసింది. ఆరోగ్యానికి భంగకరం కాని వివిధమైన పద్ధతులు ఆచరణలో వున్నాయి. తాత్కాలికంగా కొంతకాలం గర్భం నిరోధించి మరలా అవసరమని భావించినప్పుడు సంతానం పొందగల్గిన విశిష్టమైన పథకాలు అమలుకు వచ్చాయి. ఈ పథకాలు యింతకు పూర్వం కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం. కాని నేడు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల వల్ల ఈ పథకాలు గ్రామప్రాంతాలకు కూడా విస్తృతపర్చబడ్డాయి. దేశంలో వేలకొద్దీ కుటుంబ నియంత్రణ కేంద్రాలు స్థాపించబడ్డాయి. ఎందరో డాక్టర్లు, హెల్తు విజిటర్లు, నర్సులు కుటుంబ నియంత్రణ సాఫల్యానికి అవిరళ కృషిచేస్తున్నారు. అయినా ఈ ఉద్యమం అనేక అవరోధాలను, సమస్యలను ఎదుర్కొంటున్నది. ఈ అవరోధాలకు ప్రజల్లో మానసిక వికాసం రాకపోవడమేనని నా స్వంత అనుభవం ద్వారా అర్థం చేసుకొన్నాను.

నేను (మెటర్నిటీ అసిస్టెంటుగా) అయా గ్రామాలను దర్శించి కుటుంబ నియంత్రణావశ్యకతను వివరిస్తుంటాను. నాకు ప్రోత్సాహంతో బాటు, తిరస్కృతి కూడా ఎదురైంది. చాలామందిలో దేవుడు ప్రసాదించే పిల్లలను అరికట్టడం నైతికంగా క్షమించరాని నేరమనే దృక్పథం బాగా పాతుకుపోయింది. అలాంటివారిని మార్చాలని ఎంతగానో కృషి చేశాను. కాని ఫలితం శూన్యమే అయింది. అలాంటివారికి నిర్బంధాలు, చట్టాలు కూడా పనిచెయ్యవు. వారి మనసు వికసించేవరకు ఆ మూఢనమ్మకాల బూజును దులుపుకోలేరు. ఆ దృక్పథం మార్చడానికి ప్రయత్నించాలంటే వారిలో మానసిక చైతన్యానికి గట్టిగా కృషిచెయ్యాలి.

ఒక గ్రామాన్ని దర్శించి, ఒక యిల్లాలు (ఇప్పటికే ముగ్గురు బిడ్డలుకాగా మరలా గర్భవతియైన స్త్రీ)తో కుటుంబనియంత్రణావశ్యకతను గురించి వివరిస్తూ వుండగా ఆమె అత్త మడికట్టుకువచ్చింది. ఆమెలో భక్తి, భజనలపట్ల ఆసక్తి, సంకీర్తనల పట్ల శ్రద్ధ, పారాయణాలపట్ల ప్రేమ, నిష్ఠ గరిష్ఠులపట్ల అత్యంత వాత్సల్యం యిట్టే కన్పిస్తుంది. నామాటలు (కోడలుకు చెప్పినవి) బాగావిని, నన్నుద్దేశించి 'ఏమ్మా నరుసమ్మా! ఓపిగ్గా కూర్చొని వినే మా కోడలుకు బుద్ధిలేకపోయినా, నీకూ, పుట్టబోయే బిడ్డల్ని చంపుకోమని సలహాయిచ్చే పని ఎవరప్పగించారు? మనిషన్న తర్వాత కాస్త జ్ఞానమంటూ వుండొద్దూ?' అని ప్రశ్నించింది. నేను ఆవిడకు నచ్చచెప్పాలని ప్రయత్నిస్తూ, 'బామ్మగారూ! గాయాలు తగిలినవారికి కాళ్ళో, చేతులో అపరేషన్

వ్యాసరచన పోటీలో బహుమతిపొందిన రచయిత్రులు

కన్సొలేషన్ బహుమతి

డాక్టర్ డి జ్యోత్స్నకుమారి

వీరు ప్రస్తుతం కర్నూల్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్నారు.

ప్రత్యేకంగా ఎన్నుకున్న వ్యాసాలు

కుమారి యర్రమల్లి సుశీల

ఎస్. ఎస్ ఎల్. సి., పాసై విశాఖపట్నంలోని హెచ్‌ఎమ్‌హెచ్‌లో హెల్తు విజిటర్ ట్రైనింగ్ పొందారు. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలోని ప్రైమరీ హెల్తు సెంటర్‌లో హెల్తు విజిటర్‌గా పనిచేస్తున్నారు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లాలోని కళింగపట్నం. ఇంకా వివాహం కాలేదు. వయసు 25 సంవత్సరాలు.

శ్రీమతి యస్. సరళ

హైదరాబాదులోని 'సింథటిక్ డ్రగ్స్ ప్రిజెక్టులో క్లర్కు - టైపిస్టుగ ఉద్యోగం. ఆంధ్రపత్రిక వార పత్రిక యిదివరలో నిర్వహించిన 'సినిమాలో నేను కోరేదేమిటి?' అన్న వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందారు.

శ్రీమతి డి. అన్నపూర్ణ

ప్రైమరీ హెల్తు సెంటర్‌లో మెటర్నిటీ అసిస్టెంటుగ పనిచేస్తున్నారు. మహిళలకు, శిశు సంక్షేమానికి సేవచేయుటలో ఎంతో తృప్తిపడుతుంటారు. వయస్సు 29 [illegible] సాహిత్యాభిలాష ఎక్కువ. [illegible]



వీరి శ్రీవారు బి. ఏ. బి. యిడి. ఒకపాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. సాహిత్యరంగంలో కూడ సేవచేయాలని వీరు ఆశిస్తున్నారు.

* * *

కుమారి ఎస్. కమల కర్నూలు (కన్సొలేషన్ బహుమతి) ఫోటో, వివరాలు మాకు అందనందున ప్రచురించలేకపోయాము. —సం॥

కుటుంబనియంత్రణ...

చేయించి తీసివేయించడం కళ్ళారా చూస్తున్నాం కదా. అకాళ్ళు, చేతులు ఎందుకు తీసివెయ్యాలి? అది హత్య కాదా? కాని తీసివెయ్యకపోతే అసలు ప్రాణానికే ముప్పువస్తుంది కదా! కుటుంబనియంత్రణ వల్ల పుట్టబోయే బిడ్డల ప్రాణం తీయడం లేదే! అసలు సంతానోత్పత్తి జరగకుండా నిరోధిస్తాము. మాబుద్ధి, జ్ఞానాల విషయం అలావుంచు. నీకోడలు యిప్పటికే ముగ్గురికి తల్లి అయింది. కొద్దిరోజుల్లో నాల్గవ బిడ్డ కలగబోతుంది. నీ కోడలుకు పట్టుమని పాతికేళ్ళు నిండలేదు. అప్పుడే ముఖం పాలిపోయి, శరీరం బక్కచిక్కి, ఆరోగ్యం క్షీణించిపోయింది. ఇలాగే ఇంకా కొన్ని ఏళ్ళపాటు, ఏడాదికోకాన్పు కంటూపోతే ఆమె అసలు ప్రాణానికే మోసం జరుగుతుంది. బాగా ఆలోచించండి' అంటూ అభ్యర్థించాను. కాని నేను చెప్పినవేమీ ఆమె చెవులలోకి పోలేదు. ఆమెలో ఆలోచించే పద్ధతే లేదులావుంది. మనసులు సంకుచితమైనప్పుడు భావదారిద్ర్యం కుంచించుకుపోతుంది గదా!

ఒకరోజు ఒక హరిజనవాడను దర్శించాను. ఒకామెకు ఇప్పటికే పదకొండుమంది బిడ్డలు. మరలా గర్భవతి. ఆశ్చర్యమేమంటే ఆమె పెద్దకుమార్తె ప్రసవించడానికి అత్తగారి యింటినుండి పుట్టింటికి వచ్చి వుంది. ఒక్క పర్యాయమే తల్లీ బిడ్డలు గర్భవతులు. ఆ యింటిలోని బిడ్డలను పరిశీలనగా చూచాను. ఏ ఒక్కరికీ దేహం నిండా బట్టలేదు. సరిగా స్నానాలు లేక దేహం బాహు మురికిగా వుంది. కడుపు నిండా తిండిలేక పిల్లలు చిక్కి శల్యమై వున్నారు. కొందరికి ఆరోగ్యం కూడా సరిగా లేదు. ఆమెకు నేను చెప్పాల్సిందంతా చెప్పాను. అన్నీ సావధానంగా విన్న ఆమె 'రేపు మేము ముసలివాళ్ళమైనప్పుడు తలా ఒక ముద్ద పెడ్తే మా జగం తెల్లార్తుంది. వాళ్ళను లేకుండా చేసుకోమంటావేమిటమ్మా. నీకేమైనా మతిపోయిందా?' అని పరిహాసం చేసింది. విపులంగా, విస్పష్టంగా వివరించినా అర్థం చేసికోలేని వారికి చెప్పడం నిజంగా మతిపోవడమేమోననిపించింది. ఇందరు బిడ్డల్ని బలహీనంగా లేక, మానసిక ఆందోళనలేక, పుష్టిగా, చక్కగా పెంచాలంటే మన తరంగాదు. ఆ సత్యాన్ని ఈ స్త్రీ ఏనాడైనా ఆలోచించిందా?

ఒక యింటిలో పదిమంది స్త్రీలను (యిరుగు పొరుగువారిని) చేర్చి వారితో కుటుంబ నియంత్రణను గురించి చెప్పున్నాను. నా మాటలు విన్నవారికి బాగా నచ్చాయి, నా మాటలు. యింతలో ఆ యింటాయన వచ్చి 'ఏమండమ్మా! మీకు యిండ్లవద్ద పనిలేదా! ఆమెకేమి? గవర్నమెంటువారు లక్షణంగా జీతమిస్తారు, ఎన్ని మాటలైనా చెప్తుంది. మీరు ఆమె ఎదురుగా కూర్చొని వింటే యిక కాపురాలు అయినట్లే' అంటూ కోప్పడ్డాడు. అంతే! ఎక్కడి వాళ్ళక్కడ లేచి వాళ్ళ యిండ్లకు వెళ్ళారు. నన్నసహ్యించుకున్నట్లు చూస్తూ. 'యిక పోరాదటమ్మా'. అని ఆయన అనక ముందే బయటపడ్డాను, 'కడివెడు పాలనైనా యిట్టే విరిచెయ్యగల వుప్పుగల్లు' అని మనసులో అనుకొంటూ.

నాకు పరిచయున్తురాలొకామె వుంది. ఆమెకు పరిమిత కుటుంబంపట్ల అనాసక్తి. మొదట వరుసగా ముగ్గురు కుమార్తెలు పుట్టారు. ఈసారైనా మగ పిల్లాడు కలగ్గలడంటూ నిరీక్షిస్తూ యిప్పటికి మొత్తం ఆరుగురు ఆడపిల్లల తల్లయింది. అదే నిరీక్షణతో యింకా ఎంత మంది ఆడపిల్లలను కంటుందో తెలియదు.

ఈలాంటి దృక్పథాలన్నీ సహజ నైతిక పతనానికి సూచనలు. ప్రజల్లో మానసిక వికాసం రావాలి. మనసులు ఎంతో పరిణతి చెందాలి. వెనకటికి, అన్నింటికి ఇంగ్లీషు వారిని, యిప్పుడు ప్రభుత్వాన్ని మంత్రుల్ని అంటున్నారు. కాదు. ప్రజల్లో మానసిక వికాసం రానివారిని అనాలి. ఇల్లాలుగా ప్రతిస్త్రీ, తమ బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతను గుర్తించి, ఆ లక్ష్యసాధనకోసం అహర్నిశలు కృషిచెయ్యడం ఎంత ముఖ్యమో, పరిమిత కుటుంబం కొరకు పాటుపడ్డం అంతముఖ్యం. ఈ పథకంలో పనిచేసేవారు ప్రజల్లో మానసిక వికాసానికి కృషిచెయ్యాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు లభ్యం కాగలవు.

—శ్రీమతి డి. అన్నమ్మ ●

హింస - భక్తి

జీసస్‌ని శిలువ వేసిన తర్వాత అతని అనుచరుల బాధలు అధికం అయ్యాయి. క్రయిస్తవులని అధికంగా హింసించిన అధికారులలో ముఖ్యమయిన వారిలో ఒకడు సాల్ అనే అతను. సాల్ జెరూసలెమ్‌లో ఇంటింటికీ వెళ్లి క్రయిస్తవ మతం స్వీకరించిన ప్రతి వ్యక్తినీ స్త్రీ పురుష విచక్షణ లేకుండా, బయటికి ఈడిపించి కారాగృహంలో వేయించాడు.

క్రయిస్తవులని ఇంత క్రూరంగా హింసించిన ఈ సాల్ తర్వాత జీసస్ ప్రథమ శిష్యులలో ఒకడుగా మారటం ఒక పెద్ద విచిత్రం. క్రయిస్తవ మతం పుట్టుకోవటమేకాక, సాల్ ఆ మతం కోసం తన ప్రాణాన్ని కూడా అర్పించాడు. గొప్ప 'మార్టిర్' అయిపోయాడు.

సాల్ ఇలా మారటానికి కారణం ఏమిటి? ఒకనాడు అతను డమాస్కస్‌లో క్రయిస్తవులు కొందరు ఉన్నారని విని వారిని జెరూసలెమ్‌కి తీసుకురావటం కోసం అక్కడికి బయలుదేరాడు. దారిలో అతనికొక దివ్య ప్రకాశం కనిపించింది. దానిని చూసి సాల్ భయపడిపోయాడు కళ్లు మూసుకుని, భయంతో నేలమీదకి కూలిపోయాడు. అదే సమయంలో ఒక ఆకాశవాణి అతన్ని, 'సాల్! నన్నెందుకిలా బాధపెడుతున్నావు?' అని అడిగింది

'ప్రభూ, నువ్వెవరు?' అని అడిగాడు సాల్.

'నేనే జీసస్‌ని, నన్నే నువ్వు హింసిస్తున్నావు!'

భయంతో వణికిపోతున్న సాల్ ఇలా అన్నాడు. 'ప్రభూ, నన్నేమి చెయ్యమంటావు?'

'లే! లేచి నగరంలోకి వెళ్లు! అక్కడ నీకు నువ్వు చెయ్యవలసింది చెప్తారు!'

సాల్ లేచి కళ్లు తెరిచాడు. కాని, అతని చూపు పోయింది. గుడ్డివాడయిపోయాడు అతని అనుచరులు అతన్ని చెయ్యి పట్టుకుని డమాస్కస్‌కి తీసుకు వెళ్లారు. అక్కడ అతను మూడురోజులు నిరాహార, పానీయాల ఉపవాసం చేశాడు. ఆ తర్వాత జీసస్ శిష్యులలో అరామియాస్ అనే అతను అతని దగ్గిరికి వచ్చి, 'సోదరా, సాల్! నన్ను ఏసుప్రభువు పంపించాడు! నీ కంటి చూపు తిరిగి వచ్చేస్తుంది! భగవంతుడి పవిత్ర ఆత్మ నిన్ను ఆవహిస్తుంది!' అన్నాడు.

సాల్ దృష్టి వెంటనే సరిపోయింది అరామియాస్ అతన్ని 'బాప్టయిజ్' చేశాడు. ఈ కొత్త క్రయిస్తవుడు జీసస్ భగవంతుడి పుత్రుడని బోధించటం ప్రారంభించాడు.

అతని పేరు పాల్‌గా మారిపోయింది. పాల్ కొంతకాలం సిరియా పాత రాజధాని అయిన ఆంటియోక్‌లో మతోపదేశం చేసి, తర్వాత వివిధ దేశాలు తిరగటం మొదలుపెట్టాడు.

ఒకసారి పాల్ ఆంటియోక్‌లో ఉపన్యసిస్తున్నప్పుడు కొందరు యూదులు అతన్ని రాళ్లతో కొట్టగా పాల్ మూర్ఛపోయాడు. అతను మరణించాడనుకుని వారు అతని దేహాన్ని ఊరి వెలుపల పారవేశారు. కాని, పాల్ కోలుకుని తన ప్రచారం కొనసాగించాడు.

పాల్ జెరూసలెమ్‌లో మతోపదేశం చేస్తూ ఉండగా అతన్ని పట్టుకుని కారాగృహంలో వేశారు. రెండు సంవత్సరాల నిర్బంధం తర్వాత రోమ్‌కి పంపించారు. అప్పటి చక్రవర్తి నీరో అతని తల తీయించి వేశాడు. ఇది క్రీ. శ. 64లో జరిగింది. జీసస్ శత్రువుగా బయలుదేరిన సాల్ క్రయిస్తవమత చరిత్రలో జీసస్ తర్వాత అందరికన్నా ముఖ్యుడనిపించుకున్న 'సెయింట్ పాల్' అయిపోయాడు.

ఎస్.

వంటలు.

మాంగో జామ్

1 కిలో మామిడిపళ్ళు.

3/4 కిలో పంచదార.

బాగా గుజ్జు ఉండే రకం పళ్ళు తీసుకుని తొక్క తీసి గుజ్జు సిద్ధం చేసుకోవాలి. దీనిలో పంచదార వేసి పొయ్యిమీద పెట్టాలి. పంచదార, మామిడిగుజ్జు బాగా కలిసిపోయి చిక్కని రంగు వస్తుంది అప్పుడు ఒక చెంచాడు నిమ్మరసం వేస్తే వెయ్యవచ్చు లేకున్నా పరవాలేదు. ఇది గాజు సీసాలో పోసి కలిపి పెట్టి గట్టిపడుతూ ఉండగా దింపుకోవాలి ఇది చాలారుచిగా కుదురుతుంది. చెయ్యడానికి సరిగ్గా పావుగంట పట్టదు. కమ్యూనిటీ సెంటర్‌లో చిన్న కుంటే (మద్రాసు నివాసులు) ఇట్టే చేసి తెచ్చుకోవచ్చు. అక్కడ ఇలాంటివి చేసుకుందుకు అన్ని సదుపాయాలూ ఉన్నాయి.

—కె. రామలక్ష్మి



సీరియల్



కె. రామలక్ష్మి

జరిగిన కథ

కళ్యాణి గవర్నమెంటు హాస్పిటల్లో డాక్టరు. ప్రిస్క్రిప్షన్లకే ఆమెకు సంతకాల గొడవే ఎక్కువ. మతి చాంచల్యంతో ఒక పిల్లవాడ్ని హత్య చేసిందన్న నేరారోపణపై, పోలీసు ఉద్యోగి ఒకామెను కళ్యాణిదగ్గరకు తీసుకొచ్చాడు. కళ్యాణి ఆమెని పరీక్షించింది. ఆమె పేరు సరళ. చేతులో గుడ్డలమూటని పసిబిడ్డలా కాపాడుకుంటోంది! కళ్యాణి ఆమెమీద ఎంతో జాలిపడింది. స్నేహితురాలు లాయరు శాంత సహాయాన్ని కోరింది. మర్నాడు ఇద్దరూ కలిసి సరళని చూడ్డానికి పిచ్చాసుపత్రికి వెళ్లారు.

2

'ష' వార్డు కొంచెం దూరంగా ఉన్నా చాలా ప్రశాంతంగా ఉంది ఆరో నెంబరు గది కూడా శుభ్రంగా విశాలంగా ఉంది. ఒక మంచం. పక్కనే చిన్న కబోర్డు. కిటికీలకి గుమ్మానికి తెర ఉంది. (మూసి ఉంది. అది వేరే సంగతి!)

మంచంమీద కూర్చుని ఉంది సరళ.

తలుపు తాళం తీసి జవాను వెళ్ళిపోయాడు.

'సరళా' అంటూ గదిలోకి అడుగు పెట్టింది కళ్యాణి. ఆమెవెంటనే నడిచింది శాంత.

పిలుపు విని ఉలిక్కిపడి పమిటచాటున పాత బట్టలమూట దాచుకుంది సరళ.

'సరళా, నే గుర్తులేనూ. డాక్టరుని!' అంది కళ్యాణి

వెర్రి చూపు చూస్తూ ఊరుకుంది సరళ.

'కాఫీ తాగావా?' అడిగింది కళ్యాణి.

తల తిప్పింది సరళ.

'ఫరవాలేదు' అనుకుంది శాంత.

'నిన్ను ఇక్కడి కెందుకు పంపారో తెలుసా?' అడిగింది శాంత.

సమాధానం లేదు.

'నీకోసం వచ్చాం. నువ్వేమైనా చెప్తే నీకు సహాయంచేయకలం. లేకుంటే ఎలా?' అంది.

'చెప్పు సరళా. ఏం జరిగిందో కొంచెమైనా చెప్పలేవా?' చిన్నపిల్లని బతిమాలుతున్నట్టు అడిగింది కళ్యాణి.

'ఏమిటి?' అంది చివరికి.

'అదే నిన్ను ఇక్కడికి ఎందుకు తీసుకు వచ్చారు? నువ్వు ఏం చేశావు?'

నవ్వి ఊరుకుంది సరళ.

'తెలియదా?'

'పంతులు చెప్తాడు' అంది సరళ.

'ఎవరీ కొత్త పాత్ర?' అన్నట్టు చూసింది శాంత.

తనకీ తెలియదని తలాడించింది కళ్యాణి.

'పంతులెవరు? నీమీద కేసు పెట్టిన వాడా?' అడిగింది శాంత.

'కాదు. పంతులే' అంది సరళ తలెత్తకుండానే.

వంచిన సరళ తల నిమరాలన్నంత జాలి వేసింది కళ్యాణికి.

సరళ కళ్లు ఎంత వెర్రి చూపులు చూస్తున్నా వాటిపై ఒక నీటిపొర కమ్మి ఉంది. అదే ఆమె అసహాయ స్థితికి విషాదపు [illegible]

'రా పోదాం' అంది శాంత.

నిస్సహాయంగా చూసింది డాక్టరు.

'మళ్ళీ మేం రేపు వస్తాం సరళా, మరేం ఫరవాలేదు' అని చెప్తూనే ఇవతలికి నడిచింది శాంత. ఆమె వెంట నడిచింది కళ్యాణి.

'అయితే ఏమంటావు?' ఆత్రంగా అడిగింది.

'అండానికేముందే? పిచ్చిది. కాని ఈ పిచ్చి ఎలా ఎక్కిందనే ఆలోచించాలి ఈ పంతులెవర్తో కనిపెట్టాలి' అంది శాంత.

'అదంత సులభమా?' అనుమానంగా అడిగింది కళ్యాణి.

'అదేమంత కష్టం అవదులే. కేసులో ఎన్నో విషయాలు బయట పడతాయిగా. ఈయనా రావచ్చు. చూద్దాం!' అంది ఏదో ఆలోచనలోపడ్డ శాంత.

'అయితే నువ్వు ఈ కేసు తీసుకుంటావా?' ఆనందంగా అడిగింది కళ్యాణి.

'అక్కడికి మీ డాక్టర్లకే కాని మాకు హృదయం లేనట్టు ఏమిటా ప్రశ్న? చూస్తూ చూస్తూ పిచ్చిదాన్ని ఎలా ఉపేక్షించడం. మనలాంటి వాళ్లం వదిలేస్తే అంతే ముట్టినట్టు కేసు అయిందనిపించేస్తారు. అదేదో మనమే చూద్దాం.' అంది శాంత.

శాంత చేయి తన చేతిలోకి తీసుకుంటూ 'థాంక్యూ శాంతా, ఈ పిచ్చిది నా మనస్తిమితాన్ని పాడుచేసింది. ఈమెని చూసిన దగ్గిర నుంచీ — ఏమిటో ఈవిడ హత్య చేయగలదని కూడా నాకు నమ్మకం

తోచలేదు.' అంది డాక్టరు కళ్యాణి.

'ఎలాగా తొమ్మిదయిపోయింది. నన్ను మా సీనియరు ఇంటి దగ్గర దింపివెళ్ళు. ఈ కేసుకి కావలసినవన్నీ సిద్ధం చేసుకుని ఊరికి వెడతాను.' అంది శాంత.

శాంతని దింపి కారు మేఘాల మీద తేలింది—డాక్టరు కళ్యాణి. ఆమె హృదయం తేలికైంది.

*　　*　　*

నేరస్థురాలు పిచ్చిది అని తెలియడంతో ఈ కేసుకి ఎక్కడలేని పబ్లిసిటీ వచ్చింది. 'పిచ్చి దాని హత్యకేసు' అంటూ పత్రికలు చిలవలూ పలవలూ అల్లి ప్రచురిస్తున్నాయి అంతేకాదు ఉత్సాహవంతులైన రిపోర్టర్లు శ్రమపడి ఆ పిచ్చిదాని జీవిత విశేషాలను సేకరించడానికి తాపత్రయ పడుతున్నారు.

ఆ రోజే కోర్టులో కేసు ప్రారంభం కోర్టులో ప్రేక్షకుల గ్యాలరీ క్రిక్కిరిసి ఉంది. నేరారోపణ జరగడం, సాక్షుల పరీక్ష మొదలు అవుతాయి.

పిచ్చిదాని మీద నేరం మోపినది మధ్య వయస్కులైన ఒక తల్లీ తండ్రీ. కోర్టులో తేలిన దేమిటంటే— 'మా పిల్లవాడు కనిపించడంలేదు. ఇంట్లోంచి పారిపోయాడు. చేతనయినంత వరకు వెతికాం. చివరికి పోలీసు రిపోర్టు ఇచ్చాం. రిపోర్టు ఇచ్చిన నాల్గోరోజు ఒక కానిస్టేబులు మాకు ఓ చొక్కా గుడ్డా అని చూపించాడు. అది మా కుర్రవాడు వేసుకొన్నదే. నిశ్చయంగా చెప్పగలను. అందుకే ఈ పిచ్చిది వాడిని పొట్టన పెట్టుకుందని నమ్ముతున్నాము కావలిస్తే చాలా మంది సాక్షులు కూడా ఉన్నారు. పిచ్చిది వాణ్ణి కొట్టితే వాడి అరుపు విన్నవాళ్ళు కూడా ఉన్నారు.' అని తండ్రి కోర్టువారితో చెప్పుకున్నాడు.

'ఇదంతా నిజమా కలా అన్నంత శ్రద్ధగా చెవులు రిక్కించుకొని వింటున్నారు ప్రేక్షకులు.

'పిల్లవాడు ఇంట్లోంచి ఎందుకు పారిపోయాడు.' అన్న ప్రశ్నకి ఓ పెద్ద సాంఘిక సమస్య చర్చించడం జరిగింది.

'ఎంత సవతికొడుకైతేమటుకు అలా కొట్టుకుంటారా? దెబ్బలు భరించలేక పారిపోయి ఉంటాడు'

'అదికాదు. తరిమేసి ఉంటుంది'

'అట్టే చూస్తూ చూస్తూ కుర్రవాడు చెడిపోతూంటే తల్లి అయితే ఊరుకో కలదా! సవతితల్లి కనక వాణ్ణి అదుపులో పెట్టడానికేనా ప్రయత్నించకుండా ఊరుకుంటే లోకం ఏమంటుంది?'

'అయితే ఈ పారిపోయిన కుర్రవాణ్ణి పిచ్చిది చంపడం కళ్లారా చూశానన్నావే? ఎందుకూరుకున్నావు?' అన్న ప్రశ్నని ప్రేక్షకులంతా గొల్లుమన్నారు. నిజమే. ఎంత పిచ్చిదైతేమటుకు ఒకనిండు ప్రాణం



తీస్తూంటే చూస్తూ ఊరుకునే వ్యక్తికి ఏమాత్రం సాంఘిక బాధ్యత లేదనే కదా అర్థం? అలాంటప్పుడు డిటువంటి వ్యక్తి ఇచ్చే సాక్ష్యానికి మాత్రం ఏం బలం ఉంటుంది?'

'లేదుసార్, నేను ఆరాత్రి తెగించి వెళ్ళలేకపోయాను. సన్నగా చినుకులు పడుతున్నాయి. ఒకటే ఈదరగాలి వేస్తూంది. అన్ని కిటికీలూ వేసుకుని పడుకున్నాం. ఎక్కడో ఏదో పడుగుతున్నట్టు, ఏదో చప్పుడు అవుతున్నట్టు అనిపించింది. మంచంమీద పడుకునే విన్నాను ఇంతట్లోకే నా భార్యకికూడా మెలుకువ వచ్చింది.

'ఏదో చప్పుడు వినిపిస్తోందండీ' అంది.

'నాకూ వినిపించింది' అన్నాను.

'లైటు పెద్దది చేస్తాను. తలుపుతీసి చూస్తారా?' అని అడిగింది. అసలే చీకటి. దాంట్లో వాన. గాలికి చెట్లుతెగ ఊగుతున్నాయి ఎలా ధైర్యంచేసి వెళ్ళడం? ఒక కిటికీరెక్క తెరిచి లాంతరు పైకెత్తి అవతల చీకట్లోకి చూశాను. మా ఇంటికి ఎదురుపక్కగా మట్టిదిబ్బ ఉంది దానికటు వైపు బాగా పల్లం. అలా క్రిందికిపోతే చెట్లూ చేమలూ తప్పించి ఇక ఇళ్ళులేవు. నేను అలా చూస్తూనే ఉన్నాను. ఇంతట్లోకి పిచ్చిది కొంచెం నిటారుగా నిలబడ్డట్టుంది, దాని కళ్ళూ నుదురుమాత్రం కనిపించాయి.

అది ఇటూ అటూ చూసింది. రెండుచేతులా ఏదో ఎత్తింది. అది గునపమే. సందేహం లేదు. నేను భయంతో వణికిపోతూనే అలా చూస్తున్నాను. నా భుజంమీదినుంచి నాభార్య కూడా చూసింది.

'ఏమండీ అది పిచ్చిదికదూ ?' నెమ్మదిగా అంది.

'అవును గునపంఎత్తి దేన్నో తవ్వుతోంది' అన్నాను.

'అక్కడేముందండీ తవ్వడానికి, నా ముఖం' అంది ఇంతట్లోనే 'అమ్మ బాబోయ్' చచ్చాను అని ఒక్క అరుపు వినబడింది అంతే. ఎంతసేపు చూసినా మళ్ళీ ఆ పిచ్చిది కనబడలేదు. దాని చేతుల్లో గునపం కనబడ లేదు...'

'పక్కింటి వాళ్ళెవరూ చూసిఉండరంటావా ?' అడిగాను.

'ఎందుకు చూడరండీ ? వాళ్ళకు మటుకు వినిపించి ఉండదంటారా ?' అంది నా భార్య.

అప్పుడే పక్కింటి వాళ్ళింటివైపు ఉన్న కిటికీతెరిచి—

'కామయ్యగారూ,' అని కేకవేశాను.

నా పిలుపుకోసం కాచుకు కూర్చున్నట్టుగా వచ్చింది ఆయన సమాధానం.

ఆడది

'ఇదో ఇక్కడ వీధిలో ఉన్నానయ్యా' అన్నాడు. అప్పుడు తలుపుతీసి నేను అరుగు మీదికి వెళ్ళాను. కామయ్యగారితోపాటు ఇంకా అయిదారుగురు పోగయ్యారు. అంతా ఆ కేక విన్నవాళ్ళేనండీ.

'పోయి చూద్దాం. చేపాటీకర్రలు పట్టుకొండి' అన్నారు ఒకరు.

'ఎందుకొచ్చిన గొడవండీ. పొద్దుటే పోలీసులకిచెప్పి వాళ్ళు వచ్చాకే వెడదాం. ఏమంటారు ?' అన్నాడు. అంతా అదే మంచి దంటే అదే మంచిదన్నారు. అలాగే ఉదయం స్టేషనులో చెప్పాం. దర్యాప్తు చేస్తాం అన్నారు. నాటికి నేడు మొదలుపెట్టారు. మేం చెప్పిన నాలుగురోజులకి కాబోలు మాకోసం మనిషివచ్చాడు. ఇంతే బాబూ, నే చెప్పిందాట్లో ఏమాత్రం అబద్ధంలేదు. కావలిస్తే కామయ్యగారిని అడిగి చూడండి.' అన్నాడు ముఖ్యమైన సాక్షి.

'అంతేసార్. సరిగ్గా అంతే జరిగింది... మరేమిటంటే...' చెప్పాలా వద్దా అని సందేహంతోపడ్డ కామయ్యని కొంచెం ప్రోత్సహించడంతో చెప్పడం ప్రారంభించాడు.

'రోజూ సాయంత్రం పూట ఊళ్ళో తిరిగేది. కాని ఓ పది పదిహేనురోజులుగా అంతగా రోడ్లమీద కనిపించడం మానేసింది. ఊరు వదిలిపోయిందేమో అనుకున్నాం. చచ్చిపోయిందేమో అనుకున్నాం. కాని హఠాత్తుగా నాకు ఆదివారం సంతలో కనబడింది. సంతలో పాడా విడిగా తిరుగుతూంది. కూరలూ అవీ అడిగి అడిగి తీసుకుని కొంగులో దాచుకుంటుంది. చేతిలో ఒక కొత్త చట్టి కూడా ఉంది. 'చచ్చిపోలేదన్నమాట' అనుకున్నాను.

ఇదేసంగతి ఇంటికివచ్చి మా ఆవిడతో అన్నాను.


'పోనీలెండి పీడా వదిలింది. ఇళ్ళ జోలికి రాకుండా ఉంటే అంతే చాలు' అంది.


ఇళ్ళమీదపడి ప్రాణాలు తోడేది. అందులోనూ పిల్లా పాపా ఉన్న ఇళ్ళయితే చాలు. అడుగువదిలి పోయేదికాదు.

సంతలో చూశాక మళ్ళీ దాన్ని చూడలేదు. కాని ఆరోజు వానగానూ, గాలిగానూ ఉంటే తలుపులు వేసుకున్నాం. ఓ రాత్రివేళ సన్నగా మాట్లాడుతున్నట్టు, ఏదో తవ్వుతున్నట్టు చప్పుళ్ళు వినిపించాయి. 'ఈ వానా గాలిలో వెళ్ళి చూసేదేమిటిలే' అని ఊరుకున్నాను అలా అనుకొన్నానో లేదో 'అయ్య బాబోయ్. చచ్చాను' అన్న కేక ఆ చీకట్లోనే వానకి చీల్చుకుంటూ వచ్చింది. మరుక్షణంలో మెరుపులాగాలేచి తలుపుతీసి అరుగు మీదకివచ్చి నిలబడ్డాను. మళ్ళీ ఏ చప్పుడూ వినబడలేదు, అసలు అలికిడే అవలేదు. ఇంతట్లోనే, పక్కింటాయన కేకవేశాడు. అంతా గుమిగూడాం. ధైర్యంచేసి వెళ్ళి చూద్దాం అనుకున్నాం. కాని ముందు పోలీసులు చూస్తే మంచిదని ఊరుకున్నాం. అంతేనండి' అంటూ తనకి తెలిసినది చెప్పి ముగించాడు కామయ్య అనేసాక్షి.

ఆ ఊరి నుంచి వచ్చిన అందరు సాక్షులూ మొత్తం మీద ఇలాంటి కథలే చెప్పారు. ఎవరికి వారే 'ఈ పిచ్చిది చేసే ఉంటుంది.' అన్న నమ్మకం వెలిబుచ్చారు గాని గట్టిగా ప్రత్యక్షంగా చేసింది అని ఎవరూ అనలేక పోయారు.

'పిచ్చిది ప్రమాదకరమైనదా ?' అంటే 'ఇప్పటి దాకా ఎవరి మీదా పడలేద'ని తెలిసింది.





'ఆశా' మగువల
అందమునకు మెఱుగులు దిద్దును
ఆశా స్నో మరియు పౌడరును ఉపయోగిస్తే మీ ముఖ వర్ఛస్సు
సొగసుగా, సహజముగా వెలుగొందును. వీటితో మీ ముఖ
చర్మమును మృదువుగా మనోహరముగా చేసుకోండి.
నల్లని ఆకర్షణీయమైన మీ కళ్లకు ఆశా కాటుకను కన్ను
రెప్పలకు దిద్దుకోండి. కాటుకలలో మేలైన ఆశా కాటుక
మీ కళ్లకు చల్లదనమును కూడా ఇస్తుంది.
ముస్తాబు పూర్తి చేయుటకు ఆశా కుంకుమతో బొట్టు
పెట్టుకోండి. ఇది దీప శిఖవంటి ఎరుపు, ముదర ఎరుపు,
నలుపు, మూడు రంగులలో లభించును.
'ఫేస్ పౌడరు • స్నో • కాటుక • కుంకుమ
Asha
SNOW
ASHA KUMKUM • LUCKY

V-13-Tel

కొట్టడం, కొంత తరమడం, ఏది దొరికితే దాన్ని ఎత్తుకుపోవడం లాంటివి చేస్తుందా?' అంటే,

'ఆశ్చే మనుష్యులంటే పడి చస్తుంది. అందులోకీ పిల్లలంటే మరీను. దూరం గానే కూర్చుని కళ్ళప్పగించి చూస్తుంది, అంతే. చంటివాళ్ళు చేతికి అందుబాటులో కనక చిక్కితే, ఎత్తుకోపోతుంది.' అని తేలింది.

ఆ సంటప్పుడే జరిగిన ఒక సంఘటన బయట పెట్టాడొక సాక్షి.

'ఆ రోజు సాయంత్రం పిల్లదాన్ని ఎత్తుకుంది. దాంతో భయపడి ఊళ్ళో ఓ పదిమంది కలిసి పిచ్చిదాన్ని తన్నారు. ఊపిరి వరం దాకా తగిలేసే వారే కాని ఇంతలో సంతులు వచ్చి అడ్డుకున్నాడు. 'పిచ్చిది మళ్ళీ ఎవరినీ ముట్టుకోకుండా నే కట్టు దిట్టం చేస్తాను' అని హామీ ఇచ్చాడు. అన్నమాట నిలబెట్టుకున్నాడనే చెప్పాలి. ఆ రోజు మొదలు పిచ్చిది దూరదూరంగా తిరిగిందేగాని మరీ ఇళ్ళ దగ్గరకి రావడం మానేసింది. అసలూ ఒకొక్కసారి పదేసి రోజులు కనబడ్డమే మానేసింది. చచ్చి పోయిందేమో అనుకునే వాళ్ళం కూడా. తరువాతే ఇలా ఇదొక గుంటణ్ణి చంపిందని విన్నాను.' అన్నాడు.

'వినడమే కాని నీకేం తెలియదా?' అంటే


'లేదు బాబూ. నే నెరగను. పక్కింటి కావయ్యబాబు రమ్మంటే వచ్చానే గాని నాకేం తెలియదు' అన్నాడు. పిచ్చిదాని తరఫున రెండు మాటలు చెప్పి కేసు వాయిదా వేయించాలని శాంత ఉద్దేశ్యం. అలాగే కోర్టులో లేచి నిలబడింది. డాక్టరు కళ్యాణి ముఖం ప్రశాంతంగా ఉంది. ప్రేక్షకులలో ముందు బెంచీలో కూర్చుని చూస్తూంది.

'పిచ్చిదాని వక్షంగా వకాల్తా పుచ్చుకుని నేనీ కేసులో పాల్గొంటాను. కాని ఈ సాక్షులవల్ల తెలిసినదాన్నిబట్టి అంతా అను మానమేగాని సంగతి ఇదీ అని తేలలేదు. ముఖ్యంగా ఈ పిచ్చిది ఎవరు ? అన్న దాని కెవరినుండీ ఇప్పటిదాకా సరైన సమాధానం రాలేదు. ఈమె గత జీవితం కూలంకషంగా పరిశీలించి మాకు ఉపయోగపడే సాక్ష్యాలు సేకరించడానికి వ్యవధికావాలి. ముఖ్యంగా పిచ్చిదానిపట్ల సానుభూతికల్గిన ఆ సంతులు ఎవరు? ఆయన ఈ కోర్టు వారికి చెప్పగల సంగతులేమైనా ఉంటాయా? అన్నవి సేకరించాలి. కోర్టువారు అనుమతిస్తే వారంరోజులు ఈ కేసు వాయిదా వేయ కోరుతున్నాను. ఈలోగా ఆ సంతులు గారిని మా ముఖ్యసాక్షిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తాను' అంది లాయర్ శాంత.

ఆమె కోరినట్లుగానే కేసు వారం రోజులు వాయిదా పడింది.

(ఇంకా ఉంది)




కన్నయ్య అభివృద్ధిలోని పరమరహస్యం-2
కన్నయ్యా ... నీకు ఓ.కె. పిండిని ఉపయోగించాలని ఎలాతోచిందో మాకుకూడా కొంచెం చెప్పు...
ఒకరోజు నేను ఎంత డబ్బు వెచ్చించినాగూడా మంచిరకమైన పశువుల పిండి దొరకడం లేదనే విచారముతో ఒక్కొక్క దుకాణానికి వెళ్ళి విచారించసాగాను...
ఈ మామూలు పశువుల పిండికే ఇంతధరలు పెరిగిపోతూ ఉంటే, కొద్ది రోజులలోనే నా పశువులన్నింటిని అమ్మివేయాల్సిందే! ఈ పశువులపిండితో నష్టమే కలుగుతున్నది.
అయ్యా .... మీరు చెప్పేది నిజమే ....! అయితే... మీరు శాస్త్రప్రకారము తయారుచేయబడిన పశువుల పిండిని గురించి వినలేదా....?
అలాగా...ఆ పిండినిగురించి నాకేమీ తెలియదే! ఈమధ్య ఏవేవో రకరకాల పశువుల పిండివస్తున్నది. వీటన్నిటిని నమ్మి వాటిని నా పశువులకు ఎలా ఇవ్వగలను?
అదిసరే...కాని నేనిప్పుడు మీకుచెప్పబోయేది అలాంటి పశువుల పిండినిగురించి కాదు. మన దుకాణాదారుడు కొంచెము మాదిరికోసం ఇచ్చే పిండిని ఉపయోగించి చూడండి!
ఓ. కె. పిండి, ఎద్దులు, ఆవులు, గేదలు ... మొదలగు పశువులన్నింటికి గాను ప్రత్యేకముగా ఆధునిక యంత్రాలతో గొప్ప నిపుణులచే శాస్త్ర ప్రకారము తయారు చేయబడుచున్నది
OK
CATTLE FEED
VITAMINISED
OK
ఓ. కె. పశువుల పిండి తాజాగా ఎప్పటికప్పుడు విరివిగా వస్తున్నది.
అందుచేత, ఎప్పుడూ ఎంత కావలసిన, అంత, ప్రతీదుకాణములలోను దొరుకుచున్నది.
OK
ఆనాటినుండే ఓ.కె. పశువుల పిండినే నేను ఉపయోగిస్తున్నాను. ఇది ఎల్లప్పుడూ దొరుకుచున్నది......సరసమైనదిగూడాను.
ది ఈస్టు ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్, మదరాసు-1



శ్రీ రామ్ మనోహర్ లోహియా డాక్టర్ల అశ్రద్ధవల్ల మరణించి ఉండవచ్చునవే ఆరోపణ శ్రీ మధూలిమాయే చేశారు. ఇటువంటి ఆరోపణల ప్రయోజనం తక్కువ అవటమే కాక, వాటికి భయపడి ఇకముందు డాక్టర్లు ప్రముఖుల చికిత్స విషయంలో అతి జాగ్రత్తపడి, సరయిన చికిత్స ఇవ్వటానికే జంకుతారని ఒక పత్రిక అన్నది.

డాక్టర్ల భయం ఎలా ఉన్నా, నేటి మందుల ధరలకి మాత్రం ప్రజలు భయపడుతున్నారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

రెండు లెడర్మయిసిన్ 'కాప్సూల్స్' వెల రు. 5 ట; గామ్మాగ్లోబులిన్ అనే ఇంజక్షన్ ఒక ఆంపూల్ రు. 52 ట; 12 క్లోరోమయిసిటిన్ కాప్సూల్‌ల వెల రు. 8 65ట! ఎంప్లాయీస్ స్టేట్ ఇన్షూరెన్స్ వంటి సంస్థల ఆధారంలేని సాధారణ జనానికి ఇటువంటి మందులు వాడటం అనేది అసాధ్యం.



మన దేశంలో మందుల ఉత్పత్తి 92 శాతం విదేశీ కంపెనీలవని అంచనా వేస్తున్నారు. ఖరీదయిన మందులు పూర్తిగా ఈ కంపెనీల చేతుల్లో ఉన్న సంగతి అందరికి తెలిసినదే. దీనికితోడు చాలామంది డాక్టర్లు ఇటువంటి మందులవే రాసి ఇవ్వటంచేత మామూలు జనం ఎంతో కష్టానికి లోనవుతున్నారు. [ఒకే రకం మందు—ఒకే మందు కూడా—ఎంతో తేడా ధరలకి అమ్ముడుపోతున్న దంటారు. 'గ్లాక్సాన్' '[illegible]' వయిటమిన్, మాత్రలు ఒక వేరాతాదు, నూటికి రు. 19.50 కి అమ్ముడుపోతే, అదే వయిటమిన్ మాత్రలు మరొక పేరుకింద రు. 12.50 కి అమ్ముడుపోతున్నాయిట.] ప్రభుత్వమే కొన్ని ఆంటీబయోటిక్స్ తయారీకి పూనుకుంది కాని ఈ కర్మాగారాల మందుల వెలలు కూడా అధికంగా ఉన్నట్లు ప్రభుత్వమే ఏర్పాటుచేసిన 'అంచనాల సంఘం' అన్నది.

ఉత్పత్తి విధానంమీద హక్కు, అమ్మకం హక్కులవల్ల భారతదేశంలో మందుల వెలలు అత్యధికంగా ఉన్నాయంటారు. ఈ విధానాలకి సంబంధించిన హక్కులు ఎక్కువగా విదేశీ సంస్థలకి చెందిఉండటంచేత, వారు తమ పరిశోధనలకోసం చేసిన పెట్టుబడులు రాబట్టుకొనటానికి అధిక ధరలు కోరటంచేత వెలలు సాధారణ ప్రజలకి అందుబాటులో లేవంటారు.

ఇటలీలో ఈ హక్కులని గుర్తించరు. పెన్సిలిన్ వంటి మందులు స్థానిక సంస్థలు విరివిగా ఉత్పత్తి చేస్తాయి. భారతదేశంలో ఈ హక్కులకి సంబంధించిన 'పేటెంట్' శాసనాలని మార్చాలని కొందరు భావిస్తున్నారు. అసలు మన దేశంలో ఉత్పత్తి అంచనాలకి చాలా వెనుకబడిఉంది. దిగుమతులు అధికంగా ఉన్నాయి. ఉదాహరణకి, క్షయకి వాడే స్ట్రెప్టోమయిసిన్ ఉత్పత్తికి 205 టన్నులదాకా అయిపెన్సులు యిస్తే, 1966 లో 100.7 టన్నులు మాత్రమే ఉత్పత్తి అయిందిట! (పెన్సిలిన్ విషయంలో ఈ అంకెలు 264 ఎం.ఎం.యు., 295 ఎం.ఎం.యు.; సల్ఫా — 214, 1197 కి.గ్రాం.: వయిటమిన్ బి.6, 692, 8787!)


కర్మాగారాలకి కావలసినంత ముడిసరుకు దిగుమతికి ప్రభుత్వం ఒప్పుకోనటం లేదని మందుల పరిశ్రమవారు అంటారు. అంతే కాక, ముడి సరుకు ఎగుమతిచేసే విదేశీ ఉత్పత్తిదారులు అత్యధికధరలు అడుగుతున్నారంటారు. అత్యవసరమయిన అవుషధాలని ప్రభుత్వేవారే, 'వ్యాపార నామా'ల ప్రకారం కాక దినుసు పేర్ల ప్రకారం అమ్మేటు చూడాలని కొందరు నిపుణుల సలహా. మందులు తయారుచేసే 'కంపెనీల లాభాలని శోధించాలనే సూచన కూడా ఉంది.


బ్రిటిష్ అవుషధ పరిశ్రమలో పెట్టుబడి సుమారు 66 శాతం



విదేశీ సంస్థలదిట. అక్కడే మందుల ధరలకి సంబంధించిన ఆందోళన ఒక విచారణ సంఘం నిర్మాణానికి దారితీసింది. బ్రిటన్‌లో 'నేషనల్ హెల్త్ సర్వీస్' పథకానికి అధిక ధరల వల్ల మాత్రం కొన్ని కోట్ల రూపాయల నష్టం వచ్చిఉంటుందని పైన చెప్పిన సంఘం (సెయిన్స్‌బరీ సంఘం) అంచనా వేసింది.

—(ఇమ్) పేషంట్





ధర్మపథం

బులుసు వెంకటరమణయ్య

పెద్దలయెడల వినయ విధేయాలతో ప్రవర్తించాలి; వారి విషయంలో అగౌరవం చూపకూడదు. వారిని అవమానించాలను కుంటే సరి— మనకే గొప్ప నష్టం కలుగుతుంది.

పెద్దలను గౌరవంతో చూడడం అన్ని దేశాలలోనూ ఉన్నది. మన భారతదేశంలో దానికి ప్రాముఖ్యం ఎక్కువ.

ఎంత ఉన్నత స్థితిలో ఉన్న వారయినా సరే — గురుజనావమానంవల్ల అధోగతికి పాలవుతారు.

పెద్దలను అవమానించడంవల్లనే యాదవ కులం నశించి పోయింది; యాదవులకు ప్రభువైన కృష్ణ భగవానుడుకూడా తన కుల వినాశాన్ని తప్పించలేక పోయాడు.

ఆయన నిర్యాణానిక్కూడా అదే కారణమైంది!

అసలు సంగతి యేమిటంటారా?

అవతారపురుషుడైన శ్రీకృష్ణుడు ద్వారకలో ఉండడంవల్ల ఆయన దర్శనంకోసం మహామునులంతా తరచు వస్తూవుండేవారు. నగరంలో స్వేచ్ఛగా తిరిగే యాదవ యువకులకి మహామునుల ఆకారమూ, వేషమూ విచిత్రంగా కానవచ్చేవి.

మహామునులను అపహాస్యం చెయ్యాలనే బుద్ధి కలిగింది వాళ్లకి. 'వినాశకాలే విపరీతబుద్ధిః' అని అంటారు కదా!

ఒకనాడు కణ్వవిశ్వామిత్రాదులగు మహర్షులు ద్వారకకువచ్చి భగవానుని దర్శనానికి రాజభవనానికి వెళ్ళుతున్నారు.

దీన్ని ముందే గ్రహించిన యాదవ యువకులు శ్రీకృష్ణుని కుమారుడైన సాంబుడికి ఆడవేషం—అందులోనూ గర్భవతివేషం వేయించారు. వారు ఆ వేషధారితో కూడా మునులవద్దకువచ్చి సాష్టాంగ నమస్కారాలు చేశారు. సాంబుడిచేతకూడా నమస్కారం చేయించారు.

తర్వాత ఒకడు 'మహామునులారా! తమరందరూ త్రికాలజ్ఞులు; మీకు తెలియనిది ఉండదు. ఈమె బభ్రుడి భార్య, గర్భవతి. ఈమెకు ఏ సంతానం కలుగుతుందో తెలుపవలెనని ప్రార్థన' అని సవినయంగా అడిగినట్లు నటించారు.

వెనకనున్న కొందరు ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు.

ఆ మాటలవల్లనే అర్థమయింది మహామునులకి, తమ్మందరినీ అవమానించడానికే యీ తతంగం జరిగిందని యథార్థం రెప్పపాటు కాలంలోనే వారిమనోదృష్టికి తెలిసింది. వారికి విపరీతంగా కోపం కలిగింది.

'ఇదిగో చెప్తున్నాం ఈమెకు మగ శిశువూ జన్మించదు; స్త్రీ శిశువూ పుట్టదు మీ యాదవకులాన్ని నశింపజేసే ముసలం పుడుతుంది' అని అన్నారు. అది భవిష్యత్తు చెప్పడంతోపాటు శాపంగా కూడా పరిణమించింది.

యాదవ బాలకులు హడలెత్తిపోయారు!

సాంబుడు భయంతో కట్టుకున్న చీర విప్పివేశాడు. ఆ చీరలోంచి ఒక ముసలం (రోకలి) కిందపడింది వెంటనే.

శ్రీకృష్ణునికి యీ అపచారం తెలిసింది. మహామునులకు మహాపచారం జరిగినందుకు ఆయన ఎంతో బాధపడ్డాడు.

యాదవ కులానికి నాశనం తప్పదనుకున్నాడు. అయినా, ఆ ముసలాన్ని రూపం లేకుండా అరగదీసి, ఆ ముద్దను సముద్రంలో కలిపి వెయ్యాలని ఆదేశించాడు.


యాదవులు అట్లే చేశారు. అయితేనేమి? అది అలలద్వారా ఒడ్డునకు కొట్టుకొనివచ్చి బలమైన రెల్లుగా తయారయింది.

మధుపాన మత్తులైన యాదవులు పరస్పరం కలహించి, ఆ రెల్లు దుబ్బులతో కొట్టుకొని మరణించారు.

అరగదీయగా చివరకు మిగిలిపోయిన ముసలావశేషం ములికిగామారి, శ్రీకృష్ణ నిర్యాణానికి కారణమయింది.

మహాసముద్రం ద్వారకా నగరాన్ని ముంచివేసింది!

పెద్దలను అవమానించడంవల్ల కలిగే ఫలితం యిది!



సమాంతరాలు

విహారి & శాలివాహన



'ఉద్యోగం పురుషలక్షణమేనేమో గాని రాధా, నాకుమాత్రం అది మహా బాధాకరంగా వుంది నిజం చెప్పాలంటే రిజైన్ చెయ్యాలనిపిస్తోంది కూడా''

'బాబ్బాబు, అంతపని మాత్రం చెయ్యకండి. పెళ్ళయి ఆర్నెల్లైందో లేదో, మా అబ్బాయికి ఉన్న ఉద్యోగం కాస్తా ఊడింది' అని మీ అమ్మగారు సాధింపు మొదలెడతారు పనిబడా ఈ పూరొచ్చి'

'సాధించేది నిన్నేగా. నాకేం. ఒకవేళ వాళ్ళు ఏదైనా నష్టం కలిగినా సహిస్తాను గాని గొంతుకు వురేసినట్లుగా ఊపిరాడనివ్వని ఈ వుద్యోగాన్ని మాత్రం నేను చేయలేను అసలు ఉద్యోగమంటే ఏమిటో తెలుసా?'

'ఊఁ' తెలీదన్నట్లు అమాయకంగా తల ఆడించింది రాధ.

'నీ కెలా తెలుస్తుంది నీకు తెలీదు. నే చెప్తా విను. మనిషిలోని ఉత్సాహాన్నీ, కోరికల్నీ అణచివేసే ఉక్కు యంత్రం అందాన్ని ఆస్వాదించటానికీ ఆనందాన్ని అనుభవించటానికీ గల ఒకటి అరా అవకాశాల్ని అమాంతం కాలదన్నుకపోయే డేగలాంటిది ఈ ఉద్యోగం. గనుక నేచెప్పొచ్చే దేమంటే...'

'సార్, సార్! చిన్న డవుట్. అంత ఉపద్రవాన్ని మీ మంచి ఉద్యోగం ఇప్పుడేం తెచ్చిపెట్టిందని?'

'అలా అడిగేవు బాగుంది. అందుకు సజావైన సమాధానం సిద్ధంగా వుంది చెప్తాను విను.' కృష్ణ ఒకసారి టైనీ, గొంతునీ సవరించుకుని మళ్ళీ చెప్పడం మొదలెట్టేడు. 'ఈ వుద్యోగం వల్లనే కదూ, ఇప్పుడీ ముగ్ధ మోహన సౌందర్య రాశిని వంటరిగా వదలి వెళ్ళవలసిన అవసరం ఏర్పడింది? ఏవేవో రహస్యాల్ని తెలుపుతూ తీయని మధురానుభూతుల్ని జపిస్తూ [illegible] తెచ్చి మనసును పారవశ్యంలో ముంచే ఈ నయనద్వయాన్ని విడిచి వెళ్ళవలసిరావడం నా యొక్క ఉద్యోగం మూలంగానే కదూ? తుచ్ఛమైన ఈ ఉద్యోగంకంటే కోటిరెట్లు మిన్నయైన, మధురానందదాయకమైన మరో వుద్యోగం నాకుంది. నా మానాన నన్నొదిలిపెట్టండి, అంటే వినేవాళ్ళే లేకపోయె గద! హా దైవమా!!'

'కటకటా ఎన్ని ఇక్కట్లువచ్చె! ఇంతకీ ఆదరు మధురానందదాయకమైన ఉద్యోగమేమిటో!'

'అది చాల అందమైన ఉద్యోగం. ఆనందదాయకమైంది కూడా ... చెంతనున్న చెలి శిరమును ఈ విశాలమైన ఛాతీలో ఇలా దాచుకుని మృదువైన కపోలాల్ని ఇలా స్పృశిస్తూ, అరమోడ్పులైన ఆ చక్కని కళ్ళమీద......'

'పోస్ట్'

'జస్టమినిట్ ప్లీజ్!'

బయట పిలుపు విని రాధ గబగబా కృష్ణ చేతుల్ని విడదీసుకుని వరండాలోకి పరుగెత్తింది.

అర్ధాంతరంగా వచ్చిపడిన ఆ పోస్ట్ బంట్రోతుని, ఆ బంట్రోతుని అలా రప్పించిన ఈ కథకుల్ని తిట్టుకున్నాడో ఏమో గాని, రాధ తెచ్చియిచ్చిన కవరును చూసిం తర్వాతమాత్రం కృష్ణ మొహం సంతోషంతో ట్యూబ్ లైటులా వెలిగింది.

'ఎక్కడ్నుంచీ, ఉత్తరం?' రాధ ఉత్సుకతను ఆపుకోలేక పోయింది.

'వాడు లేడూ, నా పెన్ ఫ్రెండ్ అనబడే రవి, వాడిదగ్గర్నుంచి. ఆరే, ఏమిటి అలా అయిపోతున్నావ్, కేవలం పెన్ ఫ్రెండ్ ని 'వాడు' అంటున్నాననేనా? మై డియర్ ఇన్నోసెంట్ రాధా! ఇంతమాత్రానికే ఆశ్చర్యపడట మెందుకు? చూడు, మనసులు కలిసినప్పుడు అంటే ఒకరిభావాలు మరొకరికి నచ్చినపుడు, ఒకరి అభిరుచులు మరొకరికి నగటుకలిగించనపుడు — వారిద్దరి మధ్యా వుండే దూరం దూరంకాదు. అడ్డుగోడలు కుప్పగా కూలిపోతాయి. చూపుల్లో మాటల్లో, చేతల్లో వారిద్దరికీ సాన్నిహిత్యమేగాని దూరం వుండదు. ఆ స్థితి వచ్చినపుడు సంబోధనలోని ఈ ఉచ్ఛనీచాలు మారినంటవు. ఎందుకీ ఆశ్చర్యం? నా మాటల్లో కవిత్వం, వేదాంతం కలిసి వున్నందుకేనా?'

ఎరుపు తెచ్చుకున్నట్లున్న సన్నని చిరునవ్వును రంగు పులిమినట్లు పెదాలమీద పులుముకుని ఆ రంగు చిరునవ్వునే సమాధానంగా భావించుకోమని, భావగర్భితంగా వుంటూనే పైకి తేలనీయనట్లుండే కృష్ణ వైపు, అతని ముందున్న టీపాయిమీది పింకుకవరువైపు మార్చిమార్చి చూడసాగింది రాధ.

రాధ కళ్ళలోకి ఒకసారి సూటిగాచూసి తిరిగి చెప్పడం మొదలెట్టేడు కృష్ణ. 'నాకీ కవిత్వధోరణి ఈ రవిగాడి ఉత్తరాలు చదవడం వల్లనే అలవాటైంది రాధా! అసలు నీకీవిషయం చెప్పానా రాధా? రవి స్టేట్సుకు వెళ్ళినతర్వాత బాగా మారిపోయాట్ట. ఇక్కడున్నప్పుడు ఆవేశం, కోపం, అహంభావం మూర్తీభవించినట్లు ఉండేవాడుట. ఇప్పుడెంతో నిదానాన్ని అలవరచుకుని, మానసికావస్థల నన్నిటినీ ఒకే విధమైన నిగ్రహంతో అనుభవించటం నేర్చుకున్నాడట. అలాంటి మార్పును పొందటం చాలా గొప్పవిషయంకదూ రాధా? పైగా మన భారతీయ సిద్ధాంతాల గొప్పదనాన్ని పొగుడుతూ కథలూ, కవితా ఖండాలూ వ్రాసేస్తున్నాడుట త్వరలో ఇక్కడికి వచ్చినపుడు మనకి చూపిస్తానన్నాడు వాటిని.'

'ఇక్కడికి వస్తాడా' రాధ ఆశ్చర్యంగా చూస్తూ అడిగింది.

'అవును రాధా. ఒకనెల్లరోజుల్లో రావచ్చునని రాశాడు. కావాలంటే ఇదుగో ఈ వుత్తరం చదువు.'

కృష్ణ కవరును రాధకిచ్చి టైం చూసుకున్నాడు.

'ఓ, మై గాడ్. చూశావా ఎలా పరుగెత్తుతోందో కాలం కాలానుగుణ్యమైన ఈ వుద్యోగం వెనకాల పరుగెత్తటం నాకు తప్పదు కాబోలు రాధా! అంతేగాదు ఆ పరుగెత్తడంలో ఎక్కడా కాలుజారకుండా పొరపాట్లు దొర్లకుండా 'యుస్సార్'ను కాపాడుకోవాలి. ఖర్మ. వస్తా. బై. బై.'

వెళ్తున్న కృష్ణవైపే చూస్తూ నిల్చున్న రాధ కొంతసేపటికి తేరుకుని, వీధివాకిలి గడియవేసివచ్చి కుర్చీలో కూర్చుంది. మనస్సు మంచుముద్దలా అయిపోయినట్లనిపించిందామెకు. కృష్ణ మాట్లాడే విస్మయకరమైన మాటలతీరూ, ఆ మాటల్లోని విషయాలూ, ఆరమరికల్లేకుండా తనను దగ్గరకు తీసుకుని లాలనగా, ఆప్యాయంగా ప్రేమగా స్పృశించి, తామిద్దరూ ఒకరిలో ఒకరు లీనమైపోవాలని చేసే కృష్ణ చేతలు జ్ఞప్తికి వచ్చినప్పుడల్లా మంచుకరగి ద్రవిస్తున్నట్లుగా కన్నీరు కారుతుంది ఆమె గుండెని కండ్లనుంచి. దుఃఖం పెల్లుబుకుతుంది. ఎందుకు? తను కృష్ణను మోసం చేస్తున్నదనా? తనేం చేయకూడని పనులేవీ చేయలేదు. మనసుకు నచ్చిన మధురమైన భావాల్ని, ఆ భావాల్ని కలిగించిన ఒకటిరెండు సంఘటనల్నీ హృదయపు లోపలి పొరల్లో నిక్షిప్తం చేసుకుంది. అలా దాచుకోటం నేరమా? పోనీ అలా దాచుకోకుండా వాటిని బహిర్గతం చేస్తే? ఎవరికి? ఇంకెవరికీ, కృష్ణకే చేయాలి. చేస్తే? ఆ భావాల తీవ్రతకు, సంఘటనల తాకిడికీ కృష్ణ నిలవగలడా? తనను నిలవనిస్తాడా?

ఏమో. హృదయవైశాల్యమున్న కృష్ణ, తన మనసును అర్థం చేసుకోలేడా? 'పిచ్చి రాధా. ఇంత తేలిక విషయాలు నాతో చెప్పాల్నా? నన్ను నీవు అర్థంచేసుకున్న దింతేనా? అనవసరమైన ఆలోచనల్ని పెంచుకుని బాధపడకు.' అని భరోసా ఇవ్వకూడదూ?

కాని, తీరా చెప్పేంతర్వాత తనుకొంతే చెప్పాననీ, చెప్పనిదే ఎక్కువవుండి వుంటుందనీ అనుమానించి మనసును కలవరపరచుకుంటే కలిగే పరిణామాలు ఎంత తీవ్రంగా వుంటాయి! సుఖంగా ఆనంద డోలికలలో తూగుతున్న సంసారంలో ప్రచండ ఝంఝామారుతం వీయదూ? తలచుకుంటేనే శరీరం చల్లబడి భయం ముంచుకొస్తోందే.

శారద ఏంచేసింది? గతాన్ని మర్చిపోయింది. అంతేగాదు, భవిష్యత్తులో కావలసిన సుఖశాంతులనే సుమసౌరభాల కోసం వర్తమానపు నందనోద్యానవనాన్ని పెంచిపెద్దది చేసుకుంటోంది

కాని, కృష్ణతరహా వేరు మనిషి మనసుకూ, శరీరానికీ గల సంబంధాన్ని వివరిస్తూ కృష్ణ అనేమాట లివి: 'మనసులో వున్నదేదో పైకి చెప్పుకోవాలి. చెప్పుకోలేనపుడు ఏదో విధంగా దాన్ని ఇతరులుకూడా తెలుసుకునేలా చేయాలి అలా ఏమీ చేయలేనప్పుడు మనసు మనిషిని తినేయకమానదు. మనిషికివచ్చే చాలా రుగ్మతలకి మనసే కారణమనే దాంట్లో అతిశయోక్తి లేదంటాను.'

అనటమేకాదు, ఆచరణలోకూడా చేసి చూపెడతాడు కృష్ణ ఆ రాత్రి......

ఈ రాధకు మరచిపోలేని రాత్రి. కృష్ణ ఈ రాధను తనస్వంతం చేసుకున్న నాటి రాత్రి. పందిరిమంచం చుట్టూ దోమ తెర అక్కరలేకుండా అమర్చిన మల్లెపూలదండల్ని చూసి, గుబాళింపుల్ని మనసునిండా నింపుకుంటూ నిల్చుంటే 'రాధా' అంటూ మెల్లిగా, తియ్యగా పిల్చారు అదే తొలిపలుకు. ఆ తర్వాత ఒక కావ్యానికి సరిపడా మాట్లాడుకున్నారు తామిద్దరూ. ఆ కావ్యంలో తన 'ఊఁ' లే ఎక్కువ.

ఆ రోజు కృష్ణ మాట్లాడిన ప్రతిమాటా తనకిప్పటికీ బాగా జ్ఞాపకం. మరచిపోలేనంతగా హృదయానికి హత్తుకున్న మాటలవి. ఆ మాటల్నీ కొన్నిటిని పొందుపరుస్తూ శారదకు ఉత్తరం రాసింది......

రాధ గబగబాలేచి బీరువాలోని చీరమడతల్లో దాచిన ఒక కవరును బయటకు తీసింది. అందులో రెండు ఉత్తరాలున్నై. ఒకదాని తర్వాత ఒకటిగా వాటిని ఇలా చదువుకుంది రాధ.

'శారదా!' మనం అప్పుడప్పుడూ అనుకునే వాళ్ళం గుర్తుందా, అనుకున్నది అనుకున్నట్లుగా చేసేయడానికి అవసరమైన ధైర్యసాహసాలుండటం ఒక వరంలాంటిదని? నాకలాంటి ధైర్యం లేకపోవడం నాకో శాపంలానే పరిణమించింది. ఏ విషయంలోనూ చొరవగా తలదూర్చే తత్వంకాదు నాది. అలా తలదూర్చడమంటూ జరిగేక ఆ విషయాన్ని అంతసులభంగా మరచిపోనూ లేను మనం కాలేజీలో చదివే రోజుల్లో నాకంటే నువ్వే ఎక్కువమందితో కలసి తిరుగుతూ చలాకీగా మాట్లాడుతూ, నీ స్నేహాన్ని కాంక్షించి నీ చుట్టూ తిరిగే విద్యార్థుల్ని ముఖ్యంగా రవిని చిలిపిగా ఆటలు పట్టిస్తుండే దానివి. నన్నూ నీలానే సరదాగా వుండమని ప్రోత్సహించే దానివి. అప్పుడే నేను రవితో స్నేహాన్ని పెంచుకున్నాను. అతనిలోని ఆవేశం, కోపం వీటికి కారణభూతమైన అతని అమాయకత్వం నన్ను ఆకర్షించాయి. అతనూ నాలోటి సరదాగా కబుర్లు చెప్తూ నాకు దగ్గరైనాడు. ఇంతలోనే పరీక్ష అయిపోవడం అందరి

ణాళ్ళు వేరు కావడం జరిగింది.


'ఇదంతా ఎందుకు చెవ్తున్నానంటే అప్పట్లో రవీ, నేనూ వివాహం చేసుకుందా మనుకున్నాం. శెలవుల్లో మా వాళ్ళకీ విష యాన్నిచెప్పి వొప్పించాలనుకున్నాను. అను కున్నానేగాని అనుకున్నంత తేలిగ్గా చెప్పలేక పోయాను. ఈలోగానే మావాళ్ళు నాకు 'ఈయనతో' వివాహాన్ని నిశ్చయించారు. అప్పుడు నేను బయట పడటమేగాని నా మనసులోని విషయం చెప్పికూడా ప్రయోజన ముండదని నా కనిపించింది. నా ప్రయి త్నాన్ని మానుకున్నాను.

'మావారు చాలా మంచివారనీ, నన్నెంతో ప్రేమతో చూస్తారనీ, ఉద్యోగంకూడా మానేసి ఎప్పుడూ నాతోనే సరదాగా కాల క్షేపంచేస్తూ కూర్చోవాలని అంటారనీ రాస్తే నీవు నమ్మలేవేమోగాని, అందులో పిసరంతైనా కూడా అతిశయోక్తి లేదు ఆయన మనసు అంతమంచిది. (నేనింతగా పొగిడే స్తున్న మావార్ని చూడాలనివుందికదూ నీకు? అందుకే నా పెళ్ళినాటి ఫొటో ఒకటి పంపుతున్నాను.) అలాంటి మంచి మనిషికి నా మనసును విప్పిచెప్పలేని నా బలహీనత నన్ను కృంగదీస్తోంది. ఆయనలా చెప్తారు. నన్ను చెప్పమంటారు. ఒకరోజు ఏమన్నారో తెలుసా?

'రాధా! ప్రతివ్యక్తికీ కాస్తో కూస్తో గతం వుంటుందంటారు. అది ఎంతవరకు

సమానాంతరాలు

నిజమోగాని, నా జీవిత భాగస్వామివైన నీకు తెలియజేయాల్సిన నాగతం కొంచెంవుంది చెప్పనా? విశాఖపట్టణంలో ఆనర్సు చదివే టప్పుడు నా క్లాస్‌మెట్ ఒక అమ్మాయి వుండేది. మామూలు అమ్మాయికాదు. చాకు లాంటి అమ్మాయి. ఫంకీ అమ్మాయి. నా కెప్పుడూ ఆ అమ్మాయి చెప్పే తీయని కబుర్లు వినాలనివుండేది. మేమెంతగా కలిసి మెలిసి తిరిగేవాళ్ళమంటే అందరూ మేమిద్దరం ప్రేమించుకున్నామని భావించే వాళ్ళు, కాని నాకు తెలిసినంతవరకూ అలాంటిదేమీలేదు. కాని ఓ చిన్నసంఘటన మాత్రం చెప్పుకోవాలి ఓరోజు మేమిద్దరం బీచికివెళ్ళాం. పైన పండువెన్నెల, ప్రక్కనే ఉవ్వెత్తు అలలతో సముద్రం, చుట్టూ మమ్మల్ని చుట్టుముట్టిన చల్లనిగాలి మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంటే 'ఇలాంటి వాతావరణంలో నీకేంచేయాలని వుంది' అని ఆ అమ్మాయిని ప్రశ్నించాను, కాశీమజిలీ కథల్లోలా. జవాబు చెప్పకుండానే అదే ప్రశ్న నన్నడిగింది. నేనేమన్నానో చెప్పనా? 'అందమైన నీలాంటి యువతిని నా బాహువుల్లో బంధించాలని వుంది' అన్నాను. ఆ మాట అన్నానో లేదో, 'పొద్దు పోయింది పోదాం పదండి' అంటూ లేచింది. లోలోపల నవ్వుకుంటూ నేనూ లేచాను.



ఇద్దరం నడుస్తున్నాం. నేను తక్కున ఆగిపోయి 'పాము, పాము' అని అరిచాను. పాపం ఆ అమ్మాయి ఖంగారు పడిపోయి నా పైకి వొరిగిపోయింది. అక్కడ నిజానికి పామూ లేదు, ఏమీలేదని తెలుసుకున్న తర్వాత 'మీ కోరిక నెరవేర్చుకున్నారన్న మాట' అంది మెల్లిగా. ఆ అమ్మాయిపేరు చెప్పనా.'

'వొద్దువొద్ద'ని వారించాను. నేను వినదలచుకోలేదు నా వ్యక్తిగత విష యాలు అతనికి చెప్పేధైర్యం నాకు లేనప్పుడు అతని వ్యక్తిగత విషయాల నే నెందుకు వినాలి? తనను గురించి ఆయన అలా చెప్పుకున్నప్పుడల్లా నాకు రవి గుర్తు కొస్తాడు. రవీ నేనూ చేసుకున్న బాసలు, కట్టుకున్న ఆశాహర్మ్యాలూ జ్ఞాపకం వస్తాయి. రవిని గురించి ఆయనకు చెప్పడమా మానడమా అని మధనపడతాను. చెప్తే రాగల ప్రమాదాల దృష్ట్యా చెప్పకుండా వున్నందు వల్ల పొందలేని లాభాల్ని వదులుకోడమే మంచిదేమోననిపిస్తుంది. నీ సలహా ఏమిటో చెప్తావా శారదా!

నీ

రాధ.'

గట్టిగా నిట్టూరుస్తూ రెండో వుత్త రాన్ని విప్పింది' రాధ.

'రాధా!

నీ ఉత్తరంతోబాటు వచ్చిన నీ పెళ్ళి నాటి ఫొటో నీ వుత్తరం చెప్పలేని విషయా లెన్నిటినో చెప్పింది చెప్పి, మర్చిపోయిన నా గతాన్ని మళ్ళీ నాకు జ్ఞప్తికి తెచ్చింది. మనిద్దరం స్నేహితులమైనందుకు మన జీవితాలు కూడా కొంతవరకు ఒకేవిధంగా సాగుతున్నై.

నా చదువు ముగిసే రోజుల్లో నేనూ నీలానే ఒకతన్ని ప్రేమించాను. కాని నా ప్రేమ 'వన్ వే ట్రాఫిక్' అని, అతను కేవలం వినోద వస్తువుగానే నన్ను చూస్తు న్నాడనీ అప్పట్లో నాకు తెలీలేదు. అయిం దేదో అయిపోయింది. నేనిప్పుడు సుఖంగా నే కాపురం చేస్తున్నాననుకుంటున్నాను. గనుక గతాన్ని గురించి విచారించను. అంతా మరచిపోయాను. మరచిపోయినదాటిని మళ్ళీ జ్ఞప్తికి తెచ్చిన మీ పెళ్ళినాటి ఫొటోను తిప్పి పంపుతున్నాను, మరోసారి నా గతం నన్ను వెక్కిరించకుండా.

సమానాంతరాలు

ఉత్తరం ముగించేముందు మరొక్క మాట చెప్పాలని వుంది. మీ వారు చెప్తే నన్నా నీవు చెప్పనీయని ఆ అమ్మాయిపేరు... శారద. ఈ విషయాల్ని గురించి ఇకనేమీ వుత్తరాలు రాయవద్దని నా రిక్వెస్టు. అందుకే నీ వుత్తరాన్ని కూడా నీకే పంపుతున్నాను. నీకు నా సలహా ఏమిటో ఈ పాటికి అర్థం చేసుకునే వుంటావు, శలవు— శారద.'

* * *

'రాధా! రాధా!! ఈ డేంఫూల్‌గాడు ఏం చేశాడో చూశావా'

'ఎవరు?'

'వీడే. ఈ రవిగాడు. నెలరోజుల్లో వస్తున్నానని రాశాడు గదూ! ఆ నెలని నాలుగుచేత భాగారించి వారంరోజుల్లోనే తయారౌతున్నాడు. మధ్యాహ్నం రైల్లో ఇక్కడికొస్తున్నాట్ట.'

రాధ గుండె ఒక్కసారి ఆగి, మళ్లీ పని చేయడం మొదలెట్టింది. నుదుట ఏర్పడిన చమటను తుడుచుకుంటూ 'అలాగా' అంది.

'అలాగా' అని అంత తేలిగ్గా అన్నావు గాని నాకో పెద్ద సమస్య ఎదురైంది.'

కృష్ణ ఏం చెప్తాడోనని రాధ భయపడిపోయింది. రవి వస్తే అతనితో తను ఎలా మాట్లాడాలో ఏమని మాట్లాడాలో ఆలోచిస్తూ వుండిపోయింది.

'మాట్లాడవేం రాధా, ఏం చేద్దామంటావ్' కృష్ణ రెట్టించాడు.

'ఏ విషయం?'

'మైగాడ్ అలా అడుగుతావేం రాధా. రవి. రవి వస్తున్నాడు. వాణ్ణి రిసీవ్ చేసేదెలా?'

'ఏం?'

'నేను ఆఫీసులో వుంటాను. శలవు పెట్టడానికి కూడా వీలులేకుండావుంది.'

'అడ్రస్సు తెలుసుగా. నేరుగా ఇంటికే వస్తారు'

'నో. నో. రాధా. బావుండదు. స్టేషనుకువెళ్లి అతన్ని రిసీవ్ చేయకపోతే అతను బాధపడిపోతాడు. అతని సంగతి నీకు తెలీదు. చాలా సెన్సిటివ్'

'అయితే ఏం చేద్దామంటారూ?' విసుగ్గా అడిగింది రాధ.

'అదే తోచకుండా వుంది. నువ్వుగాని ఆ పనిచేస్తేనో?'

'అలాగే చేసేయండి.'

'నేను కాదు. నీవు'

'ఏమిటి?'

'నీవు వెళ్లి రవిని రిసీవ్ చేయి.'

'నేనా. అబ్సర్డ్. నో. నేవెళ్లలేను. వెళ్లను.'

'అలా అనకు రాధా. ప్లీజ్. ఇందులో తప్పేముంది? చదువుకున్నదానివి, సొసైటీలో మువ్ అవుతున్నదానివి. నా ఫ్రెండ్, ఐమీన్ నా ఫ్రెండ్‌ను అత్యవసర పరిస్థితుల్లో రిసీవ్ చేయడంలో తప్పేముంది. ప్లీజ్ డోన్ట్ బి టిమిడ్.'

రాధకు ఏడ్పొచ్చినంత పనైంది. గుండెల్లో దడదడమని వినిపిస్తోంది. కాళ్లు వణుకుతున్నై. సంభవించకూడదనుకున్న సన్నివేశం సంభవించి ఎదుర్కోగూడదనుకున్న సంఘటనను ఎదుర్కోవలసివచ్చినందుకు కుమిలిపోయింది. మళ్లీ ఆ కుమిలింపు బైట చూపగూడదు. అదీ తనస్థితి. నిస్సహాయంగా చూసింది కృష్ణవైపు.

'ఒప్పుకున్నట్లేనా డియర్. వెరీగుడ్ ప్రెట్టీగర్ల్. నే వెళ్తున్నాను. ఆఫ్‌కోర్స్ మూడింటికి స్టేషనుకి రావడానికి ప్రయత్నిస్తాను...అరె...నీ వెంత తెలివితక్కువదానివి రాధా.'

ఆశ్చర్యంగా, భయంగా కృష్ణ వైపు చూసింది రాధ.

'రవి నీకు తెలుసా'

రాధ నిర్విణ్ణురాలైంది. 'నాకా'

'మరి, రవి నెలా గుర్తుపడదామనుకున్నావ్? ఊఁ, ఉండు, ఫొటో చూద్దువు గాని ఒకసారి.' కృష్ణ లోపలికి వెళ్లాడు.

కృష్ణ మాటలకు రాధ బాగా భయపడిపోయింది. రవితో తనకున్న స్నేహాన్ని పసిగట్టాడా అని అనుమానించింది.

కృష్ణ బయటికివచ్చి 'ఇదేనేమో వాడు అతని ఫొటో. ఆయామ్‌సారీ. నిన్నడుగుతానేంటి. ఇదే అతని ఫొటో నే వెళ్తున్నాను. బై.'

చేతులోని ఫొటో వైపొకసారి చూసి, దాన్ని టేబులుమీదకు విసిరి, రెండు చేతుల్లోనూ మొహాన్ని దాచుకుంది రాధ.

* * *

మూడు కావస్తోంది మధ్యాహ్నం. ఎండ తీవ్రత భరించరానిదిగావుంది. గాలి కూడా ఎండ పక్షమేనన్నట్లు తన వునికిని కూడా తెలియజేయడంలేదు. రాధ స్టేషను కొచ్చే వరకే రైలింకా రాలేదు. చాలా హుందాగా తయారై, బెరుకూ, సంకోచమూ ఏమీ లేకుండా ధైర్యంగా, ఠీవిగా నడుస్తూ వచ్చింది. తన రిస్టువాచీ వైపోకసారి చూసుకుని 'ఇంకా పదినిముషాలుందే' అను కుని విసుగ్గా అటూ ఇటూ తిరగసాగింది.

రైలువచ్చి ఆగింది. ఫస్టుక్లాస్ కంపార్ట్మెంట్ రాధ కెదురుగా ఆగింది. అందులో నుంచి దిగేడు రవి. ఎరుపూ, పసిమీ కలిసిన వింతరంగు శరీరం వల్చని గ్లాస్కో లాల్చీలోనుంచి కనుపిస్తోంది. చేతులో ఖరీదైన సిగరెట్.

'ఓ...రాధా...నువ్వేనా, వెరీ హేపీ టు సీ యూ. నువ్వూ ఈవూళ్లోనే వుంటున్నావా? నే వొస్తున్నానని నీకెలా తెలుసు?'

రాధ పన్నగా నవ్వి 'మా యింటికేగా మీరు రావడం' అంది.

'ఏం. అంటే కృష్ణ నీ భర్తన్నమాట! యామై కరెక్ట్?'

'ఆ. నేను కృష్ణ భార్యను.'

రవి వొకసారి నొసలు చిట్లించి, రాధను వింతంగా చూశాడు. చివరికి నవ్వు తెప్పించుకుంటూ 'ఫన్నీగర్ల్' అన్నాడు. వెంటనే 'సారీ! సారీ?!' అని పిలిచాడు.

'సారీ ఎందుకు? అక్కర్లేదు...'

రవి అర్థంగానట్లు చూసి 'రాధా' అన్నాడు.

'నా పేరు రాధాదేవి...'

'అయామ్‌సారీ...కృష్ణ ఎక్కడ?'

'మీ రిక్కడకు ఎందుకు వచ్చినట్లు?'

'కృష్ణ నా ఫ్రెండ్. అఫ్ కోర్స్ ఇంత వరకూ పెన్ ఫ్రెండే. అతన్ని చూడాలని. అతనూ రమ్మన్నాడు. మీతో చెప్పలేదా?'

'అంతకంటే వేరేపని లేకుంటే మీరు మీ జర్నీని బ్రేక్ చేయకుండావుంటే నేనెంతో సంతోషిస్తాను.'

'రాధా...దేవీ...మీరిలా ఎందుకు, ఎలా మాట్లాడుతున్నారో నాకర్థం కావడం లేదు. కృష్ణ వూళ్లో లేడా?'

'వున్నారు. కాని ఆ డ్యూటీ నాకు పడింది. రైలు కదలబోతోంది ప్లీజ్...'

'నా విషాద కోపమా రాధా!'

'లేదు. గతాన్ని మర్చిపోవడం నేర్చుకుంటున్నాను. గమ్యాలు వేరైన మనం కలుసుకోకుండా వుంటేనే బావుండేది. కాని... మళ్లీ నా జీవితంలోకి తొంగిమూడవద్దని మిమ్మల్ని రిక్వెస్ట్ చెయ్యడం...సభ్యత కు వ్యతిరేకంగా తోస్తే క్షంతవ్యురాల్ని...'

రైలు వెళ్లిపోతోంది. ఫస్ట్‌క్లాస్‌కంపార్ట్మెంటులోని రవి దిగ్భ్రమ చెందినట్లు రాధవైపు చూస్తూనే వున్నాడు. అతనూ రైలూ కనుమరుగవుతుండగా...రాధ వెను దిరుగుతుండగా.

'రాధా వచ్చేశాను...ఇప్పుడే వచ్చేను. అరె రైలు వెళ్లిపోయిందా? రవి రాలేదా?' అంటూ రాధ భుజంమీద చేయివేశాడు కృష్ణ.

'వచ్చారు' అంది ముక్తసరిగా.

'మరి ఏడి?'


'దిగలేదు'

'ఎందుకని?'


'అర్జంటు పనులున్నాయట వెళ్ళిపోతా అన్నారు. మిమ్మల్ని కలుసుకోలేనందుకు విచారాన్ని వ్యక్తం చేశారు'

'జెస్ట్ ఛాన్స్. నా కొచ్చిన ఒకేఒక్క అవకాశాన్ని వినియోగించుకోలేక పోయాను. వాడికి నేను చాలా చెప్పాలనుకున్నాను రాధా. వాడి వుత్తరాల్లో అన్ని సంగతులూ వుంటాయిగాని తనను గురించి ఎప్పుడూ వివరంగా రాయడు. నా కనిపిస్తోంది, మన సులో ఏదో మథన పడుతున్నాడని. నిజం రాధా, రవిని నేను బాగా అర్థం చేసుకున్నాను. అతన్ని గురించిన వివరాలన్నీ సేకరించాను. అందుకే అతనికి ప్లెయిన్‌గా చెప్దామనుకున్నాను. రవీ! నువ్వు నాకు చెప్పకుండా దాచినా, నీ మనసులోని బాధ నాకు అర్థమైంది. నువ్వెవరిని ప్రేమించినా నీ ప్రేమ పవిత్రమైంది. స్వార్థంలేని ఆరాధన అది. అయినా అది గతం. దాన్ని గురించి ఇప్పుడు బాధపడటం మానేసి జీవితాన్ని ఆనంద మయం చేసుకోడానికి ప్రయత్నించు' అని. కాని నాకి అవకాశం లేకుండా పోయింది. బెస్టాఫ్ లైట్. నా మనసులోది మీకు చెప్పేను. ఇక నాకు ఏ దిగులూ వుండదు. కమాన్. లెటజ్ గో.'

అతని మాటల్ని విన్న రాధ అతని కళ్లలోకి భయంగా, ఆశ్చర్యంగా దిగులుగా చూసింది. రిక్షా కుదుపులో అతనిమీదకు వొరిగిపడిన రాధను పొదివి పట్టుకున్నాడు కృష్ణ. ●



ఫాస్ఫామిన్, శక్తిని పెంపొం దించును,




ఆకలిని అధికముచేయును,



సహనశక్తిని హెచ్చించును, శరీరము



యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును




అవును —
కుటుంబము అంతటికి ఫాస్ఫామిన్
వల్ల ఆరోగ్యము కలుగును.

ఫాస్ఫామిన్...బి కాంప్లెక్స్ విటమినులు మల్టిపుల్
గ్లిసరోఫాస్ఫేటులు గల ఆకుపచ్చని పండ్ల రుచిగల టానిక్.

SQUIBB® ® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్, ఇన్కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు.
SARABHAI CHEMICALS

shilpi sc 49/67 Tel



మల్లన్న మంత్రి

కౌటిల్య

మల్లన్న మంత్రి రాజ్యంలో వెంకయ్య అని ఒక వర్తకుడు ఉండేవాడు. అతనికి భార్యా, పిల్లలూ లేకపోవడంవలన సుబ్బయ్య అనే పిల్లవాణ్ణి పెంచుకొన్నాడు. సుబ్బయ్య పెద్దవాడై తన పెంపుడు తండ్రి తాలూకు వ్యాపారాన్ని చూస్తుండేవాడు. ఒకసారి వ్యాపారంమీద సుబ్బయ్య దూరదేశం వెళ్ళినప్పుడు వెంకయ్యకు ఆకస్మికంగా జబ్బు చేసింది. జబ్బు చాలా తీవ్రంగా ఉండడంవలన వెంకయ్యకు తాను బ్రతుకుతాననే ఆశ లేకుండాపోయింది.

వెంకయ్య, తాను సుబ్బయ్యను దత్తత చేసికొన్నాననీ, అందుచేత తన యావదాస్తీ సుబ్బయ్యకే చెందుతుందనీ ఒక పత్రాన్ని తయారుచేసి ఒక రహస్య స్థలంలో దాచి ఉంచాడు. ఆ పత్రాన్ని యెక్కడ దాచిందీ వెంకయ్యకు తప్ప మరెవరికీ తెలియదు. అందుచేత వెంకయ్య తాను ఆ పత్రాన్ని యెక్కడ దాచిందీ, తనకు వైద్యం చేస్తున్న వైద్యుడికి మాత్రం చెప్పి మరణించాడు.

ఈ సంగతిని తెల్సుకొనగానే వైద్యుడికి దురాశ కలిగింది. ఆ దత్తపత్రిక సుబ్బయ్యవద్ద లేకపోతే అతనికి ఆ ఆస్తిలో యేమీ హక్కులేదు. కాబట్టి యీ అవకాశాన్ని వినియోగించుకొని సుబ్బయ్యవద్ద సగం ఆస్తి కాజేయాలనుకొన్నాడు వైద్యుడు.

సుబ్బయ్య దూరదేశంనుంచి తిరిగి రాగానే 'తన తండ్రి యేమైనా చెప్పేడా ?' అని వైద్యుణ్ణి అడిగేడు. 'తనకు సగం ఆస్తిని యిచ్చినట్లయితే దత్తపత్రిక యెక్కడ ఉన్నదీ చెబుతా'నని సమాధానం యిచ్చేడు వైద్యుడు. ఇంతలో వెంకయ్య తాలూకు వారసులు వెంకయ్య ఆస్తి అంతా తమకే చెందుతుందని సుబ్బయ్యమీద వ్యాజ్యం వేశారు.

ఈ పరిస్థితిలో యేమి చేయాలో తోచకపోవడంవలన సుబ్బయ్య రహస్యంగా మల్లన్న మంత్రిని కల్సుకొని 'తనను యీ చిక్కులోనుంచి తప్పించవలసినది'గా వేడుకొన్నాడు. మల్లన్న మంత్రి అప్పుడు యేమీ చేయాలో సుబ్బయ్యకు వివరంగా బోధించాడు.

వెంటనే సుబ్బయ్య తన తండ్రి తాలూకు యింటిని ఖాళీ చేసివేసి దూరంగా మరొక యింట్లో మకాం యేర్పాటు చేసికొన్నాడు. పాత యింటికి కాపలాగాని సరియైన తాళంగాని కూడా లేకుండా చేశాడు. తరువాత తన తండ్రి రాసిఉంచిన దత్తపత్రిక తనకు దొరికిందని ఊళ్ళో వదంతిని వ్యాపింపజేశాడు.

ఈ వదంతి క్రమంగా వైద్యుడి చెవినికూడా పడింది. 'సుబ్బయ్యకు నిజంగా దత్తపత్రిక దొరికిందా ?' అని వైద్యుడికి అనుమానం కలిగింది. ఆ రాత్రే వైద్యుడు రహస్యంగా వెంకయ్య యింట్లో ప్రవేశించి ఉత్తరపుగదిలో మధ్యను తవ్వడం ప్రారంభించాడు. కొంతసేపు తవ్వగా ఒక చిన్న పెట్టె దొరికింది. వైద్యుడు ఆ పెట్టెను తెరచి చూచేలోగా రాజభటులతోసహా సుబ్బయ్య తాము అంతవరకు దాగిఉన్న రహస్య స్థలంనుంచి బయటకువచ్చి ఆ పెట్టెను స్వాధీనం చేసికొన్నాడు. ఆ పెట్టెలోనే దత్తపత్రిక ఉంది. తరువాత సుబ్బయ్య మల్లన్న మంత్రిని కల్సుకొని తన కృతజ్ఞతను వెల్లడించాడు. ●



జీవనరాగం

ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

ఇద్దరు అన్నయ్యలకి, ఇద్దరు అక్కయ్యలకి ముద్దుల తమ్ముడు నిరంజనం. అందరిలోకి పచ్చగావున్నవాడు అతను. అతనికి భార్య పోవడంతో అత్తగారు సీతమ్మగారిదే యజమాయిషీ. పెద్దక్కయ్యకి జబ్బుగావుందని టెలిగ్రాం వస్తుంది. పెద్దక్కయ్యంటే నిరంజనానికి ప్రాణం. వెంటనే బయలుదేరి వెళ్లాడు. వసంత నిరంజనం కూతురు. ఆమెకి చాల గొప్ప సంబంధం చేయాలని సీతమ్మగారి వాంఛ. వసంతని చూడ్డానికి పెళ్లివారు వస్తున్న సమయంలోనే ఈ అవాంతరం రావడంవల్ల సీతమ్మగారికి కొళ్లుమండుతుంది.

2

పెళ్లిచూపులకి పెళ్లికొడుకూ చెల్లెలూ తండ్రి వచ్చారు. తల్లి రాలేదు. అన్నీ బాగానే వున్నా యనిపించింది. ఆ వచ్చి నమ్మాయి సీతమ్మగారి కెంతో నచ్చింది. అక్కడున్న కాస్సేపటిలోనే ఆ అమ్మాయి వసంతతో స్నేహం కలిపి కాబోయే వదినగారిని చూసుకుని మురిసిపోయింది. ఇంక సంబంధం స్థిరపడిపోయినట్లే అనుకున్నారు. కాని అంతలోనే సీతమ్మగారికో అనుమానం వచ్చింది.— 'అసలు వీళ్ల తల్లి నెందుకు తీసుకురాలేదు. పెద్దది ఆవిడవుండీ చిన్నపిల్లని పంపటం ఏమిటి ఇందులో ఏదో కిటుకు వుంది. ఆవిడ కాస్త గడుగ్గాయిరకం అయి వుంటుంది. మనిషిని చూడగానే నేను పోల్చేస్తానని నలుగురూ అనుకుంటూంటే వినేవుంటుంది. అందుకే తను రాకుండా కూతుర్ని పంపించింది నేను ఆవిడతో మాట్లాడి ఏ సంగతీ తేల్చుకునే దాకా తాంబూలాలు పుచ్చుకోవద్దు. పెళ్లంటే ఎన్ని చూసుకోవాలి ?' అంటూ అల్లుడిని పోరి వాళ్లకి కబురు చేయించింది.

'మా అబ్బాయికి నచ్చింది. నేను మా అమ్మాయి కూడ చూడనే చూశాం. కదా. ఇంక మా ఆవిడ చూడక్కర్లేదు' అని అవతలి పెద్దమనిషి ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది.

మనం మరీ యింత బలవంతం చేస్తే పట్టుదలకి పోయి వాళ్లు సంబంధము వదులుకుంటారేమో ననుకున్నాడు నిరంజనం. కాని వాళ్లు మర్యాదగానే కబురు చేశారు మధ్యవర్తి ద్వారా. అతనే అబ్బాయి తల్లిని క్రితంసారి వచ్చిన చెల్లెల్ని వెంటబెట్టుకు వచ్చాడు.

ఆవిడని చూడగానే సీతమ్మగారి మనస్సులో ఏదో అనుమానం లాంటిది కలిగింది. దానికి తోడు అడిగినవాటన్నింటికీ ఆ అమ్మాయే సమాధానం చెప్తూ అదివరకు అయిన పరిచయంతో సీతమ్మగారితోనూ, వసంతతోనూ చనువుగా మాట్లాడటం మొదలుపెట్టింది. ఆ అమ్మాయి ఎంత తెలివిగా సంభాషణ మళ్లించాలని చూసినా ఆవలిస్తే పేగులు లెక్కపెట్టగలిగే సీతమ్మగారిముందు అది సాధ్యం కాలేదు ఆ అమ్మాయి 'వద్దువద్దు' అని కళ్లు ముక్కుతిప్పి ఎన్నిసార్లు సంజ్ఞ చేసినా ఆ ఇల్లాలు సీతమ్మగారితో ఖబుర్లలో పడిపోయింది. నాలుగు మాటలతోనే ఆవిడ రహస్యం బయటపడిపోయింది ఆవిడికి మతి స్థిమితంలేదు. అలాగని అందర్నీ కొట్టటం, తిట్టటం లాంటివి చేసేరకం లాగాలేదు. మన మాటల్ని అర్థంచేసుకోకుండా తన ధోరణిలో తను మాట్లాడుతూ కూర్చుంటుంది. అలా మాట్లాడేమాటల్లో ఒకటీ అరా మన ప్రశ్నలకి సమాధానాలు కూడ వుంటాయి

'అయ్యో, ఇంత మోసంచేసి నిక్షేపం లాంటి పిల్లని ఎగరేసుకు పోవాలనుకున్నారా' అనుకుంటూ బుసలుకొడుతూ పొంగుకువచ్చిన కోపాన్ని అణచుకుని ఎలాగు కాస్సేపు మర్యాదగానే మాట్లాడింది సీతమ్మగారు. వాళ్లు అటు వెళ్లగానే అల్లుడికి అసలు సంగతి చెప్పేసింది.

'మళ్లీ వాళ్లని పిలిపించటం ఎంతో మేలుచేసింది. ఆ తల్లి పిచ్చిది. అది వంశ పారంపర్యంగా వస్తుందంటారు. ఇప్పటికి బాగానేవున్నా నాలుగేళ్లుపోతే అతనూ ఇలాగే తయారవుతాడు. ఈ పిచ్చి మేళం సంగతి తెలిసే ఎవ్వరూ పిల్లనివ్వటం లేదేమో. అందుకే మనం ఎన్నిసార్లు రమ్మన్నా వినుక్కోకుండా వచ్చి ఎలాగో మన కళ్లుకప్పి పెళ్లికానిచ్చేసు కుందామనుకున్నారు. ఏం మాట్లాడకుండా కూర్చోమని నూరిపోసినట్లున్నారు. చాలాసేపు అలాగే కూర్చుంది. నేను తెగమాట్లాడించేసరికి ఇంక వూరుకోలేకపోయింది. ఓసారి నోరు తెరిచాక ఇక ఆ ధోరణికి ఆగటం అంటూ వుండదు. కూతురు ఎన్నిసార్లు గుద్దుతూ మినా ఏం లక్ష్యపెట్టలేదు. పాపం ఆ అమ్మాయి ఇంతమొహం చేసుకొని తల వంచుకుని కూర్చుంది— ఇంక వాళ్లగొడవ మనకెందుకుగాని, ఆ నారాయణమూర్తి దయవల్ల మనకీ ఘోరం తప్పిపోయింది.' అంటూ ఓసారి దేవుడ్ని తలుచుకుని, మనవరాల్ని దగ్గరికి తీసుకుంది.

అత్తగారు చెప్తున్నది వింటూ స్థాణువులా నిలబడిపోయిన నిరంజనం అప్పటికి తేరుకుని ఆవిడ తెలివితేటల్ని మనస్సులోనే మెచ్చుకుని కృతజ్ఞత తెలుపుకున్నాడు.

వ్యవహారం ఎలా వుంటుందో ముందుగానే గ్రహించినట్లు ఆ పెద్దమనిషిదగ్గర నుండి మర్నాడు వుత్తరం వచ్చింది—

'మా ఆవిడ వైఖరి మీకు అనుమానాస్పదంగా వుండొచ్చు. అయితే అది వంశ పారంపర్యంగావచ్చే మామూలు పిచ్చికాదు. ఆవిడ తండ్రివైపుకాని తల్లివైపుకాని ఎవరికీ ఆ వ్యాధిలేదు. మా ఆవిడైనా మొన్నటిదాకా బాగానేవుంది. రెండేళ్లక్రింద పద్దెనిమిదేళ్లవాడు, మా రెండో అబ్బాయి కృష్ణలో స్నానంచేసి వస్తానని వెళ్లి ప్రమాదవశాత్తు అందులోమునిగి చచ్చిపోయాడు. అబ్బాయి వస్తాడు, హడావిడిపడతాడు అని ఆదరవులు దగ్గర్నించి కంచంలో వడ్డించి వాడికోసం ఎదురుచూస్తూ కూర్చున్న మా ఆవిడ హఠాత్తుగా ఆవార్తవిని మూర్ఛపోయింది. తెలివివచ్చిన దగ్గర్నించీ ఆవిడ

ధోరణి మారిపోయింది. ఎక్కడకీ వెళ్లడు. ఎవ్వరితోటీ మాట్లాడడు. బుద్ధి కుదిరితే ఒక్కోసారి ఏదో మాట్లాడుతుంది. ఇదీ సంగతి ఈ విషయం మీకు ముందుగా చెప్పకపోవటం పొరపాటే...'

చదువుతున్న నిరంజనం మనస్సు ఆ కుటుంబంపట్ల జాలి సానుభూతితో నిండి పోయింది. అంత తీవ్రమైన షాక్‌కి తట్టుకో లేక ఆవిడ అలా అయిపోయిందన్న దాంట్లో అతనికేమీ అపనమ్మకం కలగలేదు—కాని ఏమిటో మనస్సంగీకరించలేదు పిల్ల నివ్వ టానికి.

'మనం అనుకోగానే అయిపోతుందా. అందుకే అప్పటినుంచి మొత్తుకుంటు న్నాను. చెవిని పెట్టలేదు.' అంటూ మధ్య మధ్య అల్లుడిని దెప్పుతూండేది సీతమ్మ గారు.

ఇప్పుడు ఈ సంబంధం అన్నివిధాల బాగున్నట్లేవుంది. ఇదయినా కుదిరితే బాగుండునని నిరంజనం కూడ ఆత్రంగానే వున్నాడు.

వస్తున్నవారిని ఆహ్వానించి తీసుకురావ టానికి నిరంజనం, శంకరయ్య స్టేషనుకి వెళ్లారు.

రైలు ఆగగానే అందరిలోకీ ముందుగా దిగబోయిన ఉమాపతి ప్లాటుఫారంమీద నిలబడిన నిరంజనాన్ని చూసి ఒక్కక్షణం తెల్లబోయాడు. నిరంజనం పరిస్థితి కూడ అలాగే అయింది. అంతలోనే ఇద్దరికీ ఒక్క సారే గుర్తువచ్చినట్లయి మొహంనిండా సంతోషం, చిరునవ్వు పరుచుకున్నాయి 'నువ్వా' అనాలా 'మీరా' అనాలా అని ఒక్క క్షణం ఇద్దరూ తటపటాయించి చివరికి ఎలాంటి సంబోధనలేకుండానే. 'జ్ఞాపకం వుందా?' అంటూ ఆప్యాయంగా చేతులు కలుపుకున్నారు.

నిరంజనం ఉమాపతి బి. ఏ.లో సహాధ్యా యులు. మామూలు పరిచయం తప్ప అంత ప్రాణస్నేహం ఏంలేదు. అందుచేతే పేర్లూ వూర్లూకూడ మరిచిపోయి మనుష్యులు కలుసుకుంటేనే కాని గుర్తుపట్టలేక పోయారు. ఉమాపతి భార్యకీ కొడుక్కీ నిరంజనాన్ని పరిచయం చేశాడు.

'సరే కాబోయే వియ్యంకులిద్దరూ పాత స్నేహితులే నన్నమాట.' అని నవ్వేశాడు వాళ్లని తీసుకురావటానికివెళ్లిన జోగయ్య, ఇరువక్కాలవారితోనూ సంప్రదింపులు జరిపి తనవల్లే సంబంధం నిశ్చయం అయింది అనే పేరు తనకి దక్కదనే బాధ మనస్సులో పీడిస్తున్నా.

తరువాత కార్యక్రమం అంతా యధా విధిగా జరిగిపోయింది. అత్తగారేమంటుందో స్నేహితుడిముందు తను ఎలాంటి పరి స్థితిలో ఇరుక్కుంటావో అని నిరంజనం భయపడ్డాడు. కాని సీతమ్మగారు కూడ ఆ సంబంధానికి ఆమోదముద్ర వేసింది.

చైత్రమాసంలో ముహూర్తం పెట్టారు. మీనాక్షి లేనిలోటు హృదయంలో ముల్లులా పొడుస్తూనే ఉన్నా తను చేస్తున్న మొదటి శుభకార్యానికి ఏర్పాట్లన్నీ భారీ ఎత్తుకే చేయించాడు నిరంజనం. మనస్సులో ఏమున్నా అతని తృప్తికోసం బంధువ్వు



అందరూ వారం రోజుల ముందునుంచి రావటం మొదలు పెట్టారు. ఎంతో ఆడంబరంగా ఉత్సాహంగా వివాహ మహోత్సవం జరిగింది.

ఆ పెళ్లిసందడి సద్దుమణిగి బంధువు లందరూ ఎవరిళ్లకి వాళ్లు వెళ్లేసరికి ఇల్లు మరీ బావురుమంటూ వుంది.

'ఇంక తరువాత ఏం చేద్దామనుకుంటున్నావు?' తీరుబడిగా కూర్చున్న నిరంజనం కొడుకుతో కబుర్లు చెప్తూ మాటల ధోరణిలో మామూలుగా అడిగాడు రిజల్ట్సు రాకపోయినా.

'క్లాసు తప్పకుండా వస్తుంది. రీసెర్చికి స్కోపు వుంటుంది. మా ప్రొఫెసర్ ప్రామిస్ చేశాడు కూడ' ఉత్సాహంగా చెప్పాడు మధు.

'ఇంకేం మరి!' నిరంజనం మొహంలో సంతోషం, తృప్తి స్పష్టంగా కనిపిస్తున్నాయి.

కొడుకు తెలివి తేటలమీద అతనికి మొదటి నుంచీ నమ్మకం వుంది. అతనిని డాక్టరు చెయ్యాలని అనుకునేవాడు. కాని మధు ఆ విద్యపట్ల ఆసక్తి కనబరచలేదు - అతని కోరిక అల్లుడివల్ల తీరింది - ఇప్పుడు మధు రిసెర్చిచేసి డాక్టరేటు తెచ్చుకోటంకన్న సంతోషకరమైన విషయం మరొకటివుండదు, అనుకున్నాడతను.

జీవనరాగం

తరువాత కొద్ది రోజులకే రిజల్ట్సు వచ్చాయి. అనుకున్నట్లుగానే మధు ఎమ్మెస్సీ ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడు.


పేపరు కొడుకు చేతిలో వుండగానే ఆత్రంగా ప్రక్కనుంచి చూసిన నిరంజనం.

'మీ అమ్మమ్మకి కూడ చెప్పిరా' అన్నాడు. అతని మొహంలోనే కాకుండా గొంతులో కూడ గర్వం, సంతోషం తొణికిసలాడుతున్నాయి.

మధు వెళ్లకుండానే, వసంత హడావిడిగా విని 'నాకు తెలుసు, వాడెప్పుడూ ఫస్టుక్లాసులోనే ప్యాసవుతాడు, బంగారు తండ్రి' అంటూ వంటింట్లోంచి ఇవతలకి వచ్చిందావిడ.

'అయితే నేను ఇత్తడినన్నమాట'స్కూలు ఫైనల్ ఫేలయిన వసంత మూతి ముడుచుకుని 'నిన్ను ముట్టేసుకుంటాను చూడు' అన్నట్లు ఆవిడమీద చెయ్యి వెయ్యబోయింది.

ముసలావిడ హడిలిపోయి కుచ్చెళ్లు నమిటి చెంగు దగ్గరగా తోసేసుకుని 'తల్లీ తల్లీ అంతపని చెయ్యకు—మరో మడిబట్ట కూడ లేదు - అయినా నిన్నెవరలా అన్నారు. నువ్వు వరహాల మూటవి. అందుకే నీ చదువూ తన చదువూ కూడచదివేసిన మొగుడొచ్చాడు.' అంటూనే ఎవరో తరుముతున్నట్లు లోపలికి వెళ్లిపోయింది.



'అన్నయ్యా నాకే మిస్తావు' అంది వసంత పేపరు టేబిలుమీద పడేసి.

'నా దగ్గరేముంది. నాన్నగారి నడుగు' హాస్యంగా షర్టు జేబు దులిపేసుకున్నాడు.

నిరంజనం నవ్వుకుని, బీరువా తెరచి నూరు రూపాయల నోటు కొడుక్కి అందించాడు.

'ఇదుగో, ఇందులో యాభై నీకు. యాభై నాకు.' అన్నాడు మధు ఆ నోటు అలా చేతిలో పట్టుకునే.

'నీ కెందుకేమిటి?'

'మరి స్నేహితులందరూ పార్టీ ఇమ్మని అడగరూ.'

'టీ పార్టీకి నాన్నగారు మళ్లీ ఇస్తారులే. ఇది నా కిచ్చేయి.' అధికార పూర్వకంగా అడిగింది వసంత.

'నీ ఆశకి అంతులేనట్లుందే. రెండు వేలైనా చాలేదు. నీ కోసం ఎన్నివేలు ఖర్చయిందో తెలుసా?' మధు నవ్వుతూనే అన్నా వసంతకి కోపం వచ్చింది.

'నాకేం ఇవ్వఖ్ఖర్లేదులే' నువ్వే దాచుకో. సరదాకి అడిగానేగాని, నువ్వింత బాధపడతావను కోలేదు.' అనేసింది నిష్ఠూరంగా.

'అన్నయ్యేదో హాస్యానికంటే నువ్వు తగినట్లు సమాధానం చెప్పాలి కాని అలా మూతి ముడుచుకుంటావేం?' నవ్వుతూ అన్న తండ్రి మాటలు వినిపించుకోకుండా వంటింట్లోకి వెళ్లి కూర్చుంది.

'అలా వున్నావేం. మళ్లీ ఏ మొచ్చింది?'

'ఏం లేదు' ముభావంగా సమాధానం ఇచ్చింది వసంత.

వెనకనించి వచ్చిన మధు చెల్లెలి చెయ్యి అందుకుని నోటు పెట్టబోయాడు.

'ఉహూఁ నాకొద్దు' వసంత కోపంపోలేదు.


'అసలేం జరిగింది? ఇప్పటిదాకా ఆ పేపరు పట్టుకుని కేరింతాలు కొట్టారుగా,' అంది సీతమ్మగారు అర్థంకాక.

సంగతి సందర్భాలన్నీ వివరించి చెప్పాడు మధు.

'అన్నయ్యని డబ్బు అడగటం ఏమిటే పిచ్చి మొహమా. అది వినా నాన్న ఎలాగూ ఇస్తాడు వాడ్ని అడగాల్సింది కూతుర్ని.'

'నా కెందుకూ?' అంది వసంత ఇంకా చిరాగ్గా.

అందులో అంతరార్థం వివరించి చెప్పింది



కొత్తబట్టలేంటి పండగేమిటి?— అందులోనూ దీపావళి!

దీపావళికి ఒకపంచా, ఒక చొక్కా తియ్యాలని నా బడ్జెట్టు. పంచ పరవాలేదనుకోండి. ఎటొచ్చీ చొక్కా సంగతే. రెడీమేడు తియ్యటమా? గుడ్డ తీసి కుట్టించటమా?

రెడీమేడులో డిజైనులున్నాయే తప్పదియ్యా— అన్నీ ఇష్టంకాదు. అన్ని డిజైన్స్ ఏ కవర్తి లుక్ ఆర్టిస్టు కూడా సృష్టించలేదు. కొట్లోకెళ్ళగానే కళ్ళు చెదిరిపోయి, ముగ్గులేస్తే, మార్చిన్లినంత పనయింది. అందుకే కాబోలు కొన్నిగొప్పషాపుల్లో కొతాద్మిలకు శీతలోపచారంగా ఫ్రీ కూల్ డ్రింక్సు సప్లయి చేస్తారట. ఇంతకీ అసలు సంగతి, ఏడిజైనులోనూ నా ఒడ్డూ పొడుగూ, వెడల్పుకు సరిపడా ఒక్క చొక్కా అయినా దొరకలేదు. అంతా వృధా ప్రయాస మిగులు.

సరే అని చెప్పి రెడీమేడునించి తిన్నగా అసలు బట్టల దుకాణంలో కొచ్చాం. కిటకిట లాడుతూ ఉన్నారు జనం. ఊరుకుంటే ఎలా?— చొరుచుకుపోయా ముందుకు.

నాకు లైకింగ్ నీలవర్ణం. అక్కరంగు ఆకుపచ్చ. నే ధరించగా చూచి నా పత్నీరత్నం ఇష్టపడేరంగు ఆరెంజి. ఈమూడింటిలోనూ మళ్ళీ ఏది అని కంగారు?—

పండగపూట పసుప్పచ్చరంగు శుభప్రదమూ, శోభస్కరమూ, లక్ష్మీ కటాక్షదాయకమూ అన్నారు. అందుకు తగ్గట్టుగానే పసుపు ఛాయలో చక్కటిగుడ్డ ఒకే ఒక్క చొక్కాకి సరిపడా— నా అదృష్టంకొద్దీ ఒక కట్— బిట్ దొరికింది.

మంచిరకం పసుపుదారం గట్టిది ఉపయోగించి కుట్టమని టైలరుకు పురమాయించా.

* * *

ఇంటింటా ఆనంద దీపావళి మా యింటకూడా బ్రహ్మాండంగా, ధూమ ధామాలతో, చిటపటలతో పండుగ విశేషాలతో, దీపాలతో, దివిటీలతో, వెలుగులతో, జిలుగులతో, ప్రత్యేక సంచికలతో వచ్చింది. వెళ్ళింది.

అయితే – కథమాత్రం ఇంకా పూర్తికాలే.

పండుగ మూడు రోజులూ తొడుక్కున్న నా పసుపురంగు కొత్త చొక్కా కాస్త మాసింది. మురియానికి చాకలిది గైర్‌హాజరు. ఉతుకుంటాంగాని. దానికి మాత్రం పండుగ కాదా?—

నా సమస్యను చక్కగా గ్రహించిన నా శ్రీమతి— నా తలలో నాలిక— పసుప్పచ్చ కొత్త చొక్కాను బక్కెట్టు నీళ్ళలో తడిపింది. అంతే.

నా వళ్ళు జలదరించింది.

గుండె నీరయింది.

నోట్లో తడి ఆరిపోయింది.

రంగువేరు— చొక్కావేరు— పాలువిరిగినట్టు అదీ ఇదీ వేరు వేరయిపోయాయి.

* * *

బ్రహ్మాండమయిన సమస్య అయికూచుంది, నా కొత్త చొక్కా సంగతి.

అది ఏమనగా?—

చొక్కా రంగయితే పోయిందిగాని కుట్టిన దారప్పు పసుపురంగు మాత్రం అలాగే చొక్కా చెదరక నిలిచి పోయింది.

పోతే సమస్య ఏమిటి, మరి?—

చొక్కాకి మళ్ళీ పసుపు అద్దకం వేయించటమా?— లేక చొక్కాను కుట్టినదారానికి తెల్లరంగు వేయించటమా?—

జీవనరాగం

సీతమ్మగారు 'అంటే ఈడోగా మనోళ్ళ కొడుకుని కనాలి.'

'ఛీ.' మొహం చిట్లించి లేచివెళ్ళిపోయింది.

ఆ తరువాత మధు చాలాసేపు బ్రతిమాలుకొని చెల్లెల్ని ప్రసన్నురాలిని చేసుకునేసరికి తాతలు దిగివచ్చారు. అంతా అయ్యాక, 'నా కెందుకన్నయ్యా. ఊరికే సరదాకి అడిగాను. 'నువ్వా 'యాభై' తీసుకో' అంది వసంత ముద్దుగా. పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళబోతున్నా దీని పసితనం వదల్లేదు అనుకున్నాడతను.

భోజనాలు చేస్తూండగా నిరంజనం అన్నాడు. 'నాలుగురోజుల్లో ఆ బ్బాయి వాళ్ళొరు వెళ్తాసంటున్నారు. వాళ్ళ ప్రొఫెసర్ని కలుసుకుని మాట్లాడితే రీసెర్చికి అవకాశం రావచ్చు'

'మళ్ళీ అదేమిటే. చదువయిపోయిందిగా' అందావిడ మనవడి మొహం వంకచూస్తూ.

'దీనిపై చదువులే. డాక్టరేటు వస్తుంది' అన్నాడు మధు.

'ఏమో ఏం చదువులో, ఇప్పుడు నువ్వు చదివిందిమాత్రం పెద్ద చదువు కాదు— నువ్వు మళ్ళీ వెళ్ళిపోతే ఈ ఇంట్లో బిక్కు బిక్కుమంటూ వుండాలి. ఇన్నాళ్ళూ నువ్వు లేకపోయినా చెల్లాయి వుంది కనక కాలక్షేపం అయిపోయింది— నా మాట కాదనలేక ఈ నాల్రోజులూ వుంచారు కాని శ్రావణమాసం వచ్చాక ఒక్కగంటకూడ దాన్ని వాళ్ళు వుంచరు...'

'వాళ్ళు వుండమన్నా వుండదు. నీకు తెలియదేమో నానూ ఇప్పట్నించే ప్రయాణం అవుతోంది.' ఓరగా చెల్లెలివంక చూశాడు మధు.

సిగ్గుపడిపోయిన వసంత అన్నగారిని కళ్ళతోనే వెక్కిరించింది.

సీతమ్మగారు ముసిముసిగా నవ్వుతూ 'అదే మరి. అందుకే నిన్ను ఎక్కడికీ వెళ్ళొద్దంటున్నాను— హాయిగా మీ నాన్న ఫ్యాక్టరీ చదవమంటే విన్నావు కాదు. ఇప్పుడయితే మాత్రం ఏంలే. ఈ వూరి కాలేజీలో ఉద్యోగం దొరక్కపోదు— అందులో అందరూ మీ నాన్నకి తెలిసినవాళ్ళే.' అంది. నిరం

జనం కాస్త ప్రయత్నం చేస్తే మధుకి ఉద్యోగం తప్పకుండా దొరుకుతుంది అన్న ధోరణిలో.

తండ్రీ కొడుకులు అన్నం కలుపుకుంటూ మొహాలు చూసుకున్నారు.

'దొరకదనికాదు. ఇంకా ఏదో చదవాలని సరదా పడుతున్నాడు...' నిరంజనం మాట పూర్తి కాకుండానే అందుకుంది ఆవిడ.

'వాడు త్వరగా పెళ్ళిచేసుకుని, మనవడూ మనవరాలూ నా కళ్ళముందు తిరుగుతూంటే చూసి సంతోషించాలని నాకూ సరదాగానేవుంది' మాటల్లోమాటగా మరో కోరిక కూడ జతచేసిందావిడ.

'బాగా చెప్పావు అమ్మమ్మా. వదిన రావాలని నాకూ సరదాగానేవుంది' అంది వసంత చిన్నగా నవ్వుతూ.

'ఏయుం. ఆడపిల్ల హోదాతో ఆ వదిన్ని కాల్చుకుతినాలని వుందన్నావు కాదు.'

'నీకా భయం అక్కర్లేకుండా నేను వెళ్ళిపోతున్నాగా.' చటుక్కున అనేసిన వసంత సిగ్గుపడిపోయి తల వంచేసుకుంది.

ఇంక ఆపూట మధు చదువుని గురించిన సంభాషణ మరేం జరగలేదు.

'ప్చ్. ఈ ఇంట్లో ఎప్పుడు మాత్రం ఆవిడమాట కెదురు చెప్పటం జరిగింది' సాయంకాలం తీరుబడిగా వీధి వరండాలో వాలు కుర్చీలో కూర్చున్న నిరంజనం మధు చదువు విషయమే ఆలోచిస్తూ అనుకున్నాడు.

కాని మళ్ళీ ఆలోచిస్తే అత్తగారు చెప్పిందే బాగున్నట్లనిపిస్తోంది. అసలే ఏం లోపక ఇదవుతున్న ఇంట్లో ఇంకెవరూ లేకపోతే అసలే వుండలేదేమో. ఆ వంటరితనం ఎంత భయంకరంగా వుంటుందో అతను వూహించుకోగలడు కొడుకూ కోడలూ ఇంట్లో తిరుగుతూంటే సందడిగాను సంతోషంగాను వుంటుంది. కాని ఆ విషయం కొడుక్కేవిూ చెప్పదలుచుకోలేదు. తన కాలక్షేపంకోసం, తనని ఒంటరితనం బాధించకుండా వుండటంకోసం; ఉత్సాహంగా ఉరకలు వేస్తూ ముందుకు పోతున్న మనిషిని అడ్డుపెట్టటానికి అతనికి మనస్కరించలేదు. కాని సీతమ్మగారు వదిలిపెట్టలేదు.

(ఇంకా ఉంది)

వారఫలం

10-11-67 శుక్రవారం మొదలు 16-11-67 గురువారం వరకు

మేషం: వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. విలువైన వస్తువులు పోయే ప్రమాదం ఉంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. దైవకార్యాలు నెరవేరుతాయి.

వృషభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభిస్తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ప్రయాసకు గురికాగలరు. ప్రయాణాలు వాయిదా పడతాయి. అధికవ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మిథునం: భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల కంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. విద్యావైజ్ఞానికరంగల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపల్లో పాల్గొంటారు.

కర్కాటకం: వృత్తివ్యాపారాల్లో ప్రయాసమీద ప్రయోజనం మరొకరిది కాగల పరిస్థితి యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారంమధ్యలో అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసినడబ్బు సమయానికి అందుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

సింహం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. నూతన వ్యవహారాలు శ్రమమీద ఫలిస్తాయి. వారంమధ్యలో అనుకోని చికాకులకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. తరువాత వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— స్వల్ప అనారోగ్యం చేస్తుంది. బంధుమిత్రులను కల్పుకొంటారు.

కన్య: వృత్తివ్యాపారాల్లో మీరు అనుకోనిది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. సాటివారితో పోటాపట్టీలు తగవు. ఉద్యోగంలో యితరుల నిమిత్తం మీరు శ్రమకు గురికాగలరు. ఆర్థికవ్యవహారాలు వారంమధ్యలో బాగా ఉంటాయి. కోర్టు వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆడంబరంకోసం వ్యయంచేస్తారు.

తుల: వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాలసంచలనం పెరుగుతుంది. ప్రయాణాలు లాభదాయకంగ ఉంటాయి. సాహిత్యకళారంగల్లో ఖ్యాతిలభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగ ఉంటుంది. శుభకార్యాలవిషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి.

వృశ్చికం: కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఆర్థికవ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వ్యాపారంలో నూతన అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. బంధువులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

ధనుస్సు: వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో మిత్రుల సహకారం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారంమధ్యలో సామాన్యమైన పనులకుకూడా విశేషమైన ప్రయత్నం చేయవలసివస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాంద్వారా కార్యసాధన చేయగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం: ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. సాహిత్యకళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్పుకొంటారు.

మీనం: వారంప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టంవస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు శ్రమమీద ఫలిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. బంధుమిత్రులను కల్పుకొంటారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

—మహేష్

ముహూర్తం పెట్టించని ప్రియుణ్ణి కాల్చివేసిన వనిత

'మన పెండ్లి ఎప్పుడు' అని తన ప్రియుణ్ణి చాలాసార్లు అడిగింది గియోవన్నా అంటోనాని. కానీ ఆ ప్రియుడు కప్పదాట్లు వేసేవాడు. విసిగి ప్రియుణ్ణి కాల్చేసింది ఆ మహిళ.

గియోవన్నా వయస్సు 19 సంవత్సరాలు. 'తప్పించుకుందా మనుకుంటున్నా డనిపించింది. నన్ను ఇబ్బందిలో పడేశాడు' అని పోలీసులకు చెప్పింది గియోవన్నా జైలుకు వెళ్ళక తప్పలేదు. దక్షిణ ఇటలీ, సెరిగ్నోలా స్వస్థలం. ఆమె ప్రియుడు లారెంజో టియావో వయస్సు కూడా 19 సంవత్సరాలే

వీరిద్దరూ కలుసుకుని నెల రోజులయింది. తొలి పరిచయం ప్రారంభమైన నాడే, మరి పెళ్లి ఎప్పుడో, తేల్చమని అడిగింది గియోవన్నా. కానీ, ఆ ప్రబుద్ధుడు ఎటూ తేల్చలేదు. ఇట్లా కాదని లారెంజో పనిచేస్తున్న కార్యాలయానికే వెళ్ళింది ఒక రోజు. 'ఇప్పుడు కాదు' అన్నాడు లారెంజో. అంతే. చేసంచిలోనుంచి చిన్న రివాల్వరు తీసి టపటపా పేల్చేసింది.

లారెంజో చచ్చిపోయాడు. శవం మీదికి విసిరివేసింది రివాల్వరును. ఆ తరువాత నిబ్బరంగా చేరువలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి తను చేసిన పని పోలీసులకు చెప్పింది

శీలవతి అయిన భార్యను శంకించిన భర్త


రైలుస్టేషన్‌కు వెళుతూండగా తనను ఎవరో బలాత్కరించి చెరిచారని ఒక మహిళ తన భర్తకు చెప్పినది. ఆమె మాటలను భర్త తొలుత నమ్మాడు. ఆమె పేరు శ్రీమతి ఫిరెన్స్ మాట్జ్విక్. వయస్సు 30 సంవత్సరాలు. ఆమె ఫిర్యాదును గురించి పోలీస్ అధికారి ఒకరు దర్యాప్తు చేసి, ఆమె అబద్ధమాడినదని తేల్చాడు. అంతటితో భార్యమీద భర్తకు అనుమానం పుట్టుకొచ్చింది. ఆ తరువాత ఆమెకొక బిడ్డ పుట్టింది. భార్య శీలం పోగొట్టుకున్న మనిషి కనుక విడాకు లిప్పించవలసినదిగా భర్త ఆంటోనియో న్యాయస్థానానికి దరఖాస్తు చేశాడు.

ఆమె కావాలని ఇట్లా చేసిందా? లేక ఎవరైనా ఆమెను బలాత్కరించారా? అన్న సంగతిని న్యాయమూర్తి లేట్ నిర్ణయించవలసి వచ్చినది. శ్రీమతి మాట్జ్విక్ నిజం చెప్పినదని తీర్పు చెప్పారు.

విడాకుల దరఖాస్తును తోసివేస్తూ న్యాయమూర్తి ఇట్లా అన్నారు: 'ఈ అభియోగంలో సాక్షులు చెప్పిన ప్రతి ఒక్క మాటనూ ఆమె భర్త శ్రద్ధగా వినడం నేను చూస్తూనే ఉన్నాను. నిజం ఇప్పటికి అతనికి తెలిసివుంటుందనుకుంటాను.

'ఈ అనవసరం భయంనుంచి ఇద్దరూ ఇప్పుడు బయటపడ్డారనుకుంటాను. కొద్ది రోజుల్లో యిదంతా మరచిపోయి మళ్ళీ హాయిగా సంసారజీవితం సాగిస్తారనుకుంటాను.'

—వి. ఎస్. అవధాని





▣ శేషశాయి ఉద్యోగంలో చేరిన మొదటి రోజు అది. పరిసరాలు క్రొత్త. పనితో పరిచయంలేదు. ఏమిటో కంగారుగా ఉంది అతనికి.

కొంతసేపటికి తోటివాళ్ల పలకరింపులతో కొంత ధైర్యం కల్గి బెరుకుతనం పోయింది. హెడ్‌క్లర్క్ ఒకసారి పిలిచి అతని తత్వం గ్రహించుకొని ప్రోత్సాహపరచి కర్తవ్యబోధచేసాడు. శేషశాయి మధ్యాహ్నానికి కొంత అలవాటుపడ్డాడు!

లేడీ టైపిస్టు అతని టేబిలు దగ్గరకి వచ్చింది. కంగారుగా చూసాడతను.

ఆమె కళ్లు నవ్వుతున్నాయి. అందమైన పలువరుస పసిడినవ్వులు విరజిమ్ముతోంది. అరవిందంలాంటి ముఖంమీద మురిపించే ముంగురులు. అందానికి తగ్గ ఆధునికాలంకరణ...ఆ సౌందర్యాన్ని కన్నులవిందు చేసుకోవాలని ఎవరి కనిపించదు?

పాతికేళ్ల పసిడియౌవనంతో వలుగాకుల పరిహాసాల నడుమ అవివాహితగా ఉద్యోగినియై నిలబడి నెగ్గుకు వస్తున్న పడతులకు మెచ్చుతునక!

'నేను అనూరాధను మీరు శేషశాయి కదూ!' ఆమె అందంగా నవ్వింది.

ఆ పేరు ఎక్కడో ఎప్పుడో విన్నట్లనిపించింది. తా నెంతమంది అనూరాధల్ని చూడలేదు! వారిలో ఈమె ఒకామె కావచ్చు.

'అవును' సిగ్గుగా నవ్వాడు అతను

'ఈ ఫైలు అర్జంటుగా పుటప్ చేయమని మేనేజరు చెప్పారు.'

'అలాగే!'

ఆమె మందహాసంతో తన సీటువైపు వెళ్లిపోయింది.

పులకించిన మనస్సుతో ఫైలు విప్పాడు శేషశాయి అరగంటలో ఆ పని పూర్తిచేసి మేనేజరుకి పంపాడు. మరో పావుగంటకి అనూరాధ టైప్ చేసిన కాగితాలతో అతని దగ్గరకివచ్చి, 'మీరు క్రొత్తఅయినా పని బాగా చేసారని మేనేజరు మెచ్చుకున్నారు. విష్‌యు ఎవ్రి సక్సెస్!' అన్నది.

'థేంక్యూ!' అతని కానందంతో గుండెలు పగిలిపోతున్నాయి. ఆమె వెళ్లినవైపే కొన్ని క్షణాలవరకు ఉత్సాహంగా చూస్తూండిపోయా డతను.

ఎవరో ప్రక్కన నవ్వినట్లయి ఉలిక్కిపడ్డాడు. చూస్తే ప్రక్కసీట్లోని గుమాస్తా నరసింహం వెకిలిగా నవ్వు పులుముకున్న ముఖం కనిపించింది అప్పుడే పరిసరాలెలా వున్నాయో శేషశాయికి అర్థమయింది. తలవంచుకొని తన పనిలో నిమగ్నుడై పోయాడు.

ఆ సాయంత్రం గదికోసం అన్వేషణ ప్రారంభించాడు శేషశాయి. రెండుగంటలసేపు తిరిగితే అతనికి ఎదురైన ప్రశ్నలు మతిపోగొట్టాయి.

'పెళ్లయిందా?...బ్రహ్మచారులకు మా ఇళ్లల్లో గదు లెలా దొరుకుతాయి.'

'జీత మెంత?...మీ ఆఫీసరునుంచి సర్టిఫికెట్ తెచ్చారా?'

'మీ దేవూరు?...మీ కిక్కడ తెల్సినవాళ్లెవరెన్నా వున్నారా?'

'మీకు సినిమాలు చూసే అలవాటుందా? ...రాత్రి పది గంటలకి ముందే ఇంటికి రాగలరా?...'

'మీ కెంతమంది స్నేహితు లున్నారు?... వాళ్ళకు వేరే గదులున్నాయా?'

ఇల్లుగలవాళ్ళు ఏ సంకోచమూ లేకుండ—బొత్తిగా తన్ను కుర్రవాడినిచేసి ఇలాంటి ప్రశ్నలు వేస్తుంటే శేషశాయికి చిర్రెత్తుకు వచ్చింది. అసలు గది గురించి అన్వేషించటమే మానేద్దామనుకున్నాడు. కాని, రోజుకు మూడు రూపాయిలిస్తూ ఎంతకాలం హోటలుగదిలో ఉండగలడు?

'ఉద్యోగమైతే దొరికిందికాని ఈ నగరంలో నిలువనీడ దొరకలేదు. ఆ అశాంతితో అతను పరధ్యానంగా వున్నప్పుడు – తన టేబిలుమీద మునివ్రేళ్లతో ఎవరో శబ్దం చేసేసరికి ఉలిక్కిపడ్డాడు శేషశాయి.

ఎదురుగా మధుర మందహాసాలు చిల్లిస్తోంది అనూరాధ. 'ఏమిటో—దీర్ఘాలోచన!'

'ఆ! ఆ!...ఏంలేదు.' అతను తడబాటుతో సిగ్గుగా నవ్వాడు.

'ఇప్పటి మీ ముఖం చూస్తుంటే మిమ్మల్ని ఎప్పుడో ఎక్కడో చూసినట్లనిపిస్తోంది.' అన్నది ఆమె సాలోచనగా.

'అవును. నాకూ అలానే అనిపిస్తోంది.' అప్రయత్నంగా అన్నాడతను.

'మీదే వూరు.'

'గుంటూరు.'

'ఈ వూరు రావటం ఇదే మొదటిసారా?'

'అవును.'

'ఎక్కడుంటున్నారు.'

'హోటల్లో. గది ఇంకా దొరకలేదు.'

'ఒంటరివాళ్ళకు దొరకటం కష్టమే!' అని నవ్వింది అనూరాధ.

అతనూ నవ్వాడు. 'నిజమే ననుకోండి. కాని, కొందరు వేసే ప్రశ్నలు మరీ వెగటుగా వుంటాయి. నా జీతానికి, కేరక్టరుకు సర్టిఫికెట్లు ఇమ్మన్నారు.. రాత్రి పది దాటకుండా పడుకోవాలిట స్వంత అక్కచెల్లెళ్లు వచ్చినా గదికి తీసుకురాకూడదట.. ఇంక ఆ నిబంధనలకి అడ్డూ అదుపూ అంటూ లేవనుకోండి...వచ్చే ఉద్దేశ్యం లేనివాళ్ళు ఎన్నయినా అడుగుతారు.'

ఆమె సొగసుగా నవ్వింది. 'వాళ్ళు అలా అడగటానికి కారణాలు లేకపోలేదు. రెండు మూడు నెలలయినా అద్దె ఇవ్వనివాళ్ళు, ఆడపిల్లల వెంటబడేవాళ్ళు, చెల్లెలనో—అక్కలనో చెప్పి ఏ అమ్మాయినో గదికి తీసుకొనివచ్చి అసభ్యపు పనులు చేసేవాళ్ళు, పగలనక రాత్రనక తిరిగితిరిగి గదికి వచ్చి పెద్దగా అరుస్తూ మాట్లాడేవాళ్ళు—ఇలాంటి అల్లరిమూకతో విసిగెత్తిపోయారు ఇల్లుగలవాళ్ళు.'

శేషశాయి ముఖం ఎర్రబడింది. 'అందర్నీ రంగుటద్దాలలో చూస్తే ఎలా?'

'అందుకనే తెలిసినవాళ్లద్వారా గదికి ప్రయత్నించుకోవాలి. మీరు చాల బుద్ధిమంతులని ఇల్లుగలవాళ్లకు చెప్పేవాళ్ళు కావాలి.' ఆమె నవ్వుతూ అన్నది.

'మీరే ఇల్లుగలవాళ్లనుకొని నాపై మీ అభిప్రాయ మేమిటో చెప్పండి.' అతనూ నవ్వుతూ అడిగాడు.

'ఏమో! ఒక్కరోజులోనే తెలుస్తుందా!'

ఆమె కవ్వించటంతో అతనికి హుషారు కల్గింది. 'మీలాంటి తెలివైనవాళ్లకి ఒక్క నిమిషం చాలు.'

'ఫర్వాలేదు. దారిలో పడ్డారు.'

'పొస్తపదీనం—అన్నారుగా పెద్దలు.'

'ఇంతకీ వచ్చిన పని మర్చిపోయాను. ఈ ఫైలు అర్జంటుగా పుటప్ చేయమన్నారు మేనేజరుగారు.' అని చెప్పి వెళ్లిపోయింది అనూరాధ.

పక్కసీటులోని నరసింహం సంకేతంగా దగ్గేసరికి ఉలిక్కిపడి అటు చూసాడు శేషశాయి. నరసింహం వెకిలిగా నవ్వుతున్నాడు. తలత్రిప్పుకొని తన ఫైళ్లలోకి దృష్టి మరలించుకున్నాడు శేషశాయి.

రీసెస్‌లో అతను సీటులోంచి లేవబోతుంటే నరసింహం దగ్గరగా వచ్చి 'రండి. కేంటీన్‌కి వెళ్లొద్దాం...' అన్నాడు. సభ్యతకోసం సరేనన్నాడు. టిఫిను టిక్కట్లు తానే కొన్నాడు నరసింహం. ఆఫీసు కబుర్లు అవి అయినాక రిక్రియేషన్ క్లబ్బుకి ప్రక్కగా వున్న వేపచెట్టు క్రిందకు తీసుకువెళ్లాడు. కేంటీన్‌లో త్రాగిన టీ ఇంకా పెదవులమీద కమ్మగా రుచిస్తోంది. సిగరెట్లు వెలిగాయి.

'నేను మీకంటె పెద్దవాడిని. మీ మేలు కోరి ఒక సలహాయిస్తాను—ఏమీ అనుకోను అంటే!' నాందిగా మొదలుపెట్టాడు నరసింహం.

తెల్లబోయాడు శేషశాయి 'మీరనేదేమిటో...'

'...చెప్తాను. అనూరాధ మీకిదివరకు తెలుసా!' నొసలెగరేసాడతను.

'అబ్బే! నాకు తెలియదు.'

'మరి ఎక్కడో చూసినట్లు వుందని ఆవిడంటే మీరూ ఆమాటే అన్నారుగా!'

'ఏమిటో అలా అనిపించింది.'

'మరి అక్కడేవుంది కిటుకు! ఆమెను చూసినట్లు అనిపించటం మీ జ్ఞాపకశక్తి లోపంకాదు. మీమీద ఆమె చూపిన ప్రభావం!'

'...ప్రభావమా!'

'మరోమాట కావాలంటే మత్తుమందు.'

'మీరనేది...'

'...అర్థంకావటంలేదంటావు. అంతేనా?' సంబోధన మార్చేసాడు నరసింహం. స్థాణువులా నిలబడిపోయాడు శేషశాయి.

'అనూరాధ విషయం నీకు తెలియదు. ఆమె అందం చూసాక పిచ్చెక్కని మొగాడు లేడు. ఆమె వలనుంచి తప్పించుకున్నవాడూ లేడు. ఆమె కళ్లల్లో అయస్కాంత ముందయ్యా'

'నన్ను గజిబిజి చేస్తున్నారు మీరు.'

'కాదు. చిక్కుకుంటే శ్లేష్మంలో పడ్డ ఈగలాగ గిజగిజలాడతావని చెప్తున్నాను. అందులో ఎర్రగా బుర్రగా ఉన్నావుకూడ.'

అసహ్యమనిపించాయి అతని మాటలు. 'మరి, మీదంతా స్వానుభవం కాదు కదా!' అని అమాయకంగా ముఖంపెట్టాడు శేషు.

నరసింహం ముఖం నల్లగా మాడిపోయింది. అయినా, కొరుకుడుపడని వ్యక్తి. 'అన్నమాటే! నాదగ్గర ఆవిడ పప్పులుడకలేదు. అందుకనే నేనంటే ఆవిడకు కోపం ...ఆవిడకా బోలెడంతమంది స్నేహితులు. ఆ కళ్లల్లోను అంత ఆకర్షణ వుంది మరి.'

శేషు అతన్ని ఆపాదమస్తకం పరికించాడు. అసలే నల్లగావుండే నరసింహం ఇప్పుడు మరీ వికృతంగా ఉన్నాడు. మనిషన్నవాడు నిలువునా ఎంత విషం దాచుకోగలడో అంతా వెళ్ళగ్రక్కుతున్నాడు.

'మీ సలహాకి కృతజ్ఞుడిని.'

'నీకు గది దొరకలేదనికదా ఆవిడతో చెప్తున్నావు ఆ భారం నాకొదిలెయ్యి. నేను రేపటెల్లుండిలో చూస్తాగా!'

'మంచిదండి.'

ఇద్దరూ విడిపోయారు. తన సీటులోకి పోయి కూర్చున్నాడు శేషశాయి. ఓ పావుగంట పోయాక ఏదో పైపు చేయవల్సిన కాగితాలువుంటె అనూరాధకు పంపాల్సి

లిటిల్ క్విజ్ నెం 24
17 శ్లోకాలకు తెలుగు అనువాదం

1. కేవలం వినోదార్థం/పాప పరిహారార్థం అగ్నిపర్వతాలకు గురియగు రక్తము ప్రవహించే పాదములతో తీవ్రమైన అత్యుగ్ర పథములను (తొక్కే) మానవుడు ఎక్కడున్నాడు!
2. ఎన్నో ప్రాంతాలందలి అనేక విషయాలపట్ల ఉండే/ఉండగోరే జనులకు ఎప్పటికీ అంతరంగిక చింతన కలుగజాలదు.
3. మానవుడు దేవునిచేత ప్రవర్తించే ఉన్నతమైన మనసు/సంపూర్ణత గలిగియున్నాడు.
4. మానవ ఆత్మశక్తిగల ప్రేమను అలించుచూ సుప్రకృతవాహం/ప్రాణంపట్లనైనదీ యుండును.
5. మానవులు కేవలం స్వీయ ప్రయోజనముకొరకే పాటుపడుచున్నారంటే మానవస్వభావమందును మరియు మానవుని నియతి/మానవతయందు విశ్వాసము వారికి లేదని తేటతెల్లమగుచున్నది.
6. మితిమీరిన యవ్వనము మరియు స్వతంత్రమును/జ్ఞానమును కోరేయెడల, వీటికి నిపుడు తప్ప ప్రపంచంలో మరేదియును సృష్టి చేసి సమకూర్చజాలదు.
7. జీవితమును స్వతంత్రమైనదిగా/న్యాయబద్ధంగా ఉంచగలిగేది ఔదార్యము, సహనము.
8. నిజమైన ఆధ్యాత్మిక జీవితమును గడిపే మానవుని కృత్యాలు వీటి ఔదార్యాలను ఒట్టి సరియగు ఐకమత్యము/ప్రమతను ఒట్టి గుణములు గణింపగలము.
9. స్వప్రయోజనము తానే యనియు జీవమాను అస్థిరము ఒరలోనే ప్రపంచము భావించే వ్యక్తి ఎన్నడూ ద్వేషించగలడు/పోనిసరమగలడు లేక సరియైనది యెంచగలడా?
10. స్వాతంత్ర్య భావము, నీ మాతృదేశ భక్తి భావము, మానవత్వం/సమాజము నిమిత్తం త్యాగభావము — ఇవి ఆదర్శములు.
11. జీవనమునకు, సాంఘిక మరియు నైతిక/రాష్ట్రీయ అభ్యుదయానికి సాధనమైన భావ ఆవశ్యకమైనది.
12. మనమందరము ఆకలిగొని, దప్పిగొనియున్న మరియు ఆపేక్షించే/అలసటగల జీవులము.
13. ఏ విషయమును గురించియైనా సత్యమును కనుగొనేనిమిత్తం గొప్ప కవులను/యోగులను దర్శించవలెను. వారు సామాన్యమానవులకంటె ఎక్కువ దూరదృష్టి, సుజ్ఞానం గలిగియుందురు
14. మానవుడు వివేకం/సామాజికత గలవాడు గనుక దేశవ్యవహారములందు తెలివిగా తోడ్పడేవిధముగ అతనికి విద్యాభ్యాసమును సమకూర్చవలెను.
15. ముక్తి మన హక్కు అని వాదించుటకు అర్హతను కలిగించే మహోన్నతమైన/సర్వోత్కృష్టమైన విలువ మనలో సహజంగా లేదు.
16. ఎక్కువగా ఆపేక్షించకుండ/అయాచితంగా ఉన్న కొంత జ్ఞానము మరింత గౌరవించియుముగను.
17. ప్రతి ఒకరియందును విలువలు/సుగుణములు నిజంగా కానవే.

(ఎంట్రీ ఫారమునకు ఎదురు పేజీ చూడండి)

శేషప్రశ్న

వచ్చింది తీసుకువెళ్ళి ఆమెకిచ్చి వెనుతిరగబోతుంటే ఆమె కంఠం అతన్ని నిలవేసింది.

'..ఇప్పుడే మీగురించి మా స్నేహితురాలికి ఫోన్ చేశాను.' అన్నది అనూరాధ ఎప్పటి మందహాసంతో.

అర్థంకానట్లు చూసాడు శేషశాయి.

'...మీరు బుద్ధిమంతులని-అల్లరి పిల్లాడుకాదని నచ్చచెప్పాను.'

అబ్బ, ఇంత కవ్విస్తుందేమిటి ఈమె— అనుకున్నాడు అతను. నరసింహం మాటలు గుర్తుకువచ్చి ఆమె కళ్ళల్లోకి చూసాడు నిజం! ఆ కళ్ళల్లో అద్భుతమైన ఆకర్షణ వుంది. కాని, ఆమె మంచి హృదయాన్ని నరసింహంలాంటి వ్యక్తులంతా.. అర్థం చేసుకున్నారా?—అన్నది సందేహం.

'ఏమిటలా కళ్ళప్పగించి చూస్తున్నారు. నా మాటలమీద నమ్మకంలేదా?'

'అబ్బే! అదికాదు.'

'మా స్నేహితురాలింట్లో ఒక గది ఖాళీగా వుంది. వాళ్ళనాన్నగారితో ఈవేళ చెప్తుంది. రేపు మీరు వెళ్ళి చేరవచ్చు ఏ సర్టిఫికెట్లు అక్కర్లేదులెండి.' అన్నది ఆమె నవ్వుతూ,

అతని ముఖం వికసించింది. 'మెనీ థ్యాంక్స్!'

'ప్చ్! ఉత్త థేంక్సే నన్నమాట!'

అతను సిగ్గుపడిపోయాడు. 'సాయంత్రం మీకు కాఫీ ఎలాగూ వుంది'

ఆమె ఎన్నడో మరిచిపోదు అతను ఆ సాయంత్రం ఆఫీసునుంచి బయటకువస్తూ ఆమెకు కాఫీ విషయం గుర్తుచేసాడు శేషశాయి.

'ఊరికినే అన్నాను. మీ రివ్వరని కాదు.' అన్నది ఆమె.

'నే నూరికినే అనలేదు. కోరదగని కోరిక కాదుకదా!'

'సరే, పదండి. నన్ను విస్మరించ పెట్టవద్దు.'

హోటల్లో కాఫీ సేవించి బయట పడ్డారు. 'మీరు రేపు గదిలో చేరవచ్చు. ఇంటివారు సహృదయులు. అంతా అనుకూలంగా వుంటుంది.'

'మంచిది. మీ సహాయానికి కృతజ్ఞుడిని'

'మాటిమాటికీ అలా అంటే నాకు బాగుండదు ..వస్తానూ!' అని చెప్పి ఆమె వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళినవైపే చూస్తూ నరసింహం మాటలు గుర్తుకువచ్చి ఆలోచనలో పడిన శేషశాయి తన భుజంపై బరువైన చేయి పడేసరికి ఉలిక్కిపడ్డాడు.

రాజారావు! తన ఆఫీసులో మరో గుమాస్తా. ఇంకా బాగా పరిచయం కాని వ్యక్తి అంత చొరవగా భుజంపై చేయివేసేసరికి ఆశ్చర్యపడ్డాడు శేషశాయి

'అయితే గది దొరికిందన్నమాట మీకు.' అన్నాడు రాజారావు.

'ఇంకా లేదు'

'అనూరాధ ఏదో చూశానని చెప్తోంది కదా!'

చాటుగా మాటలు వినే సరదా చాలా వున్నాయన్నమాట! — అనుకున్నాడు శేషశాయి.

'...ఏం జరిగేదీ రేపు చెప్తానంది ఆవిడ.'

'తప్పక దొరుకుతుందిలెండి. ఆమెకా శక్తియుక్తులున్నాయి.. నరసింహం మీకు గది చూస్తానన్నాడే – అదంతా ఉత్తదే వాడి బ్రతుక్కి ఆమాత్రం పరపతి కూడాను...'

'అసలు మీకీవిషయం ఎలా తెలుసు?'

'నన్ను కర్ణపిశాచి అని అంతా అంటుంటారు నాకు ఏమున్నా బాధలేదుకాని అవసరమైనవాళ్ళకి నే నుపయోగపడుతుంటాను. మధ్యాహ్నం నరసింహం మీతో చెప్పినదంతా నాకు తెలుసు. వాడొక జెలసీఫెలో. వాడికి అందని పువ్వులవిగాని అసభ్యంగా మాట్లాడతాడు...అనూరాధకు వాడంటే అందుకనే అసహ్యం!'

రాజారావు మాటలు గుంభనగా వున్నాయి. అతని అంతర్యం అర్థంకాలేదు శేషశాయికి.

'...అనూరాధ మిమ్మల్ని వలలో వేసుకుంటుందని — జాగ్రత్తగా వుండమని నరసింహం అన్నాడుకదూ!' అని రెట్టించాడు రాజారావు.

'ఏదో అన్నాడు. ఆయన అభిప్రాయాలు ఆయనవి.' మాటలు త్రుంచేసాడు శేషశాయి.

'అందం, ఆకర్షణ అన్నీ తనలో ఇముడ్చుకున్న అనూరాధను అంత నీచంగా చిత్రించటం నాకు సుతరామూ ఇష్టంలేదు. ఆమె పూలతోటవంటిది. అందాన్ని

LitQuiz No. 24

Rs. 27,500

FIRST PRIZE Rs. 13,500

RUNNERS-UP UP TO 4 ERRORS Rs. 8,000

MINIQUIZ UP TO 2 ERRORS Rs 5,000

FAMINE RELIEF FUND Rs 1000

ఆఖరు స్వీకరింపు తేది: 9–11–67.
సొల్యూషన్ భారత్ జ్యోతిలో: 12-11-67.
ఫలితాలు భారత్ జ్యోతిలో: 26-11-67.
* సొల్యూషన్ వెంటనే పొందుటకు 6 పైసల స్టాంపు, స్వంత అడ్రసుగల కార్డును వెంటనే పంపవలెను. *లిట్‌క్విజ్ షీట్ల 10నంచికలకు రు 2 పంపవలెను. * మా ఎంట్రీలను 8-11-67 బుధవారమునాడు కూడా పంపవచ్చును. కాని వాటిని ఎక్స్‌ప్రెస్ డెలివరీలో పంపవలెను.

—— లిట్‌క్విజ్ నెం. 24 అధికార ఎంట్రీ ఫారము ——

ADDRESS

LITQUIZ No. 24, ALANKAR, BALARAM ST., BOMBAY-7(WB)

షరా:- (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయుండి. (2) ఒక కూపన్ మాత్రం పంపినచో రెండవకూపన్ కొట్టివేయండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీఫారమునకు జతపరచవలెను. M O రసీదు లేని ఎంట్రీ నిరాకరింపబడును. (4) I.P.O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 24 బొంబాయి–7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

1	Re. 1		2	Re. 1	
1	AMUSEMENT	ATONEMENT	1	AMUSEMENT	ATONEMENT
2	ARE	DESIRE	2	ARE	DESIRE
3	AUDACITY	POTENTIALITY	3	AUDACITY	POTENTIALITY
4	CURIOSITY	HOSTILITY	4	CURIOSITY	HOSTILITY
5	DESTINY	HUMANITY	5	DESTINY	HUMANITY
6	FREEDOM	WISDOM	6	FREEDOM	WISDOM
7	GLORIFIES	JUSTIFIES	7	GLORIFIES	JUSTIFIES
8	HARMONY	HUMILITY	8	HARMONY	HUMILITY
9	HATE	HURT	9	HATE	HURT
10	HUMANITY	SOCIETY	10	HUMANITY	SOCIETY
11	MORAL	NATIONAL	11	MORAL	NATIONAL
12	NEEDY	WEARY	12	NEEDY	WEARY
13	POETS	SAINTS	13	POETS	SAINTS
14	RATIONAL	SOCIAL	14	RATIONAL	SOCIAL
15	SUBLIME	SUPREME	15	SUBLIME	SUPREME
16	UNEXPECTED	UNSOUGHT	16	UNEXPECTED	UNSOUGHT
17	VALUES	VIRTUES	17	VALUES	VIRTUES

SEND THESE 2 COUPONS & ENTER MINIQUIZ FREE 24

MiniQuiz

10 CLUES FREE COUPON

ARE	DESIRE	HATE	HURT
CURIOSITY	HOSTILITY	NEEDY	WEARY
DESTINY	HUMANITY	POETS	SAINTS
FREEDOM	WISDOM	RATIONAL	SOCIAL
HARMONY	HUMILITY	SUBLIME	SUPREME

24 (ASvP)

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరు గారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/- ఈ పూర్తి ఎంట్రీ ఫారం ఎంట్రీ ఫీజు రు. 2/- M.O. రసీదు/ I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రసీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను.

వాటి నెం. ....

CAPITAL LETTERS

NAME. ....

ADDRESS. ....

....

—— ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను ——

17 CLUES

1. Where is the man who would run the ordeals of fire or would tread the paths of furies with bleeding feet for sheer **Amusement / Atonement**
2. People who **Are / Desire** many things in the outside world can never be introspective.
3. Man has the **Audacity / Potentiality** to behave like gods.
4. The human soul yearns for warm love and is repelled by cold **Curiosity / Hostility.**
5. To assert that men work for personal profit alone is to assert one's want of faith in human nature and man's **Destiny / Humanity.**
6. If you want life and **Freedom / Wisdom,** God alone and nothing else in the Universe can give you these.
7. If anything **Glorifies / Justifies** life, it is nobility, greatness
8. The work of a truly religious man in active life is characterized by honesty, efficiency and **Harmony / Humility.**
9. How can a person who sees himself in all life and all living things in himself **Hate / Hurt** or exploit another?
10. The spirit of freedom, the spirit of reverence to your country, the spirit of sacrifice for the sake of **Humanity / Society** - these are inspiring ideals
11. Language as a tool for thinking and for social and **Moral / National** progress is indispensable
12. We are all hungry, thirsty and **Needy / Weary souls.**
13. To know the truth about anything, one must turn to the great **Poets / Saints** They see farther and better than ordinary mortals.
14. As man is a **Rational / Social** being, he should be educated in such a manner as to contribute intelligently to the affairs of the country.
15. There is nothing in us of such **Sublime / Supreme** value as to entitle us to claim salvation as a matter of right.
16. Grace becomes the more graceful the more it is **Unexpected / Unsought.**
17. **Values / Virtues** are the same in every religion.

(తెలుగు అనువాదమును ఎదుటి పేజీలో చూడండి)

గమనిక : పై క్లూలు గ్రంథకర్తలు, రచయితల పుస్తకముల నుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు రచయితల పేర్లు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తోపాటు లిట్‌క్విజ్ షీట్లలో ప్రచురించబడును.

మనోహర పరిమళాన్ని అందించి ఆకర్షించటం ఆ తోట లక్షణం. ఆ తోటలో అడుగుపెట్టటమే ఓ అదృష్టం. ఆ మంచి అవకాశాన్ని జారవిడుచుకోవటం అవివేకం. ఏ వయస్సులోని మజా ఆ వయస్సులో ఉండాలి. మీ అదృష్టం—మీపై ఆమెకు సదభిప్రాయం ఏర్పడింది. ఆమె ఆహ్వానాన్ని తిరస్కరించకండి. మిత్రునిగా నా సలహా యిదే! విష్ యు గుడ్ లక్!' ఆఖరి దమ్ము పీల్చి సిగరెట్ దూరంగా విసిరేస్తూ ఓ చిరునవ్వును విసిరి శేషు ఇంకా ఆశ్చర్యంలో మునిగివుండగానే, 'వస్తామరి' అంటూ వెళ్ళిపోయాడు రాజారావు

శేషశాయి మనస్సు వికలమైపోయింది తనెందుకిలా శకునపక్షులు వెంటాడుతున్నాయో అతనికి అర్థం కావటంలేదు. ఇందరిచేత మాటలు పడుతున్న అనూరాధపై అతనికి కోపం వచ్చింది...ఇంతలోనే, ఆమె చేసిన సహాయం గుర్తుకువచ్చి ఆమెను అపార్థం చేసుకుంటున్నందుకు తన్ను తాను నిందించుకున్నాడు. ఒక్కరూ తనకు సహాయపడలేదు సరికదా ఆమె మంచితనానికి విపరీతార్థాలు తీస్తున్నారని గ్రహించాడు. పలుగాకుల అసూయారోపణలు పట్టించుకొని ఆమె వ్యక్తిత్వాన్ని తక్కువ అంచనా వేసుకోకూడదని — లోకంతీరు అర్థం చేసుకోవాలని అతను నిశ్చయించుకున్నాడు. అప్పటికతనికి ఉపశాంతి కలిగింది.

ఆ మరునాడు ఆఫీసునుంచి బయటకు వస్తూనే అనూరాధను తీసుకొని తన హోటలు గదికి వెళ్ళాడు శేషశాయి. అక్కడనుంచి అతని సామాను తీసుకొని ఇద్దరూ టాక్సీలో అతని క్రొత్త గదికి చేరారు.

తన స్నేహితురాలు రమాదేవిని అతనికి పరిచయం చేసింది అనూరాధ.

'...పాపం, ఏమీ తెలియని పసివాడు శేషుబాబు. నోట్లో వ్రేలుపెట్టి కొరకమంటే...'

'ఓ సారి పెట్టి చూసావా యేం...' అని అందుకుంది రమాదేవి.

'అమ్మాయిలంటే ఆయనకి భయం.'

'మరి ఈ స్నేహమెలా పట్టారు.'

'ఆయన నన్ను పట్టలేదు. నేనే ఆయన్ని పట్టి తెచ్చాను.'

ఇద్దరి పరిహాసాలతో ఉక్కిరిబిక్కిరయ్యాడతను.

'ఏమో బాబూ! ఆయన్ని నీకు అప్పగించి వెడుతున్నాను. ఇక నీదే భారమంతా మరి వస్తానూ!...' అని నవ్వుతూ వెళ్ళిపోయింది అనూరాధ.

* * *

తన జీవితంలో అనూరాధ ప్రవేశించటం ఒక అపూర్వ సంఘటనగా భావించాడు శేషశాయి. ఆమె ప్రతిపలుకులో, కదలికలో - ఏదో ఆకర్షణ కనిపించింది. ఆమె సమక్షంలో అతనికి మాటలే కరవయినాయి. రాజారావు మాటలలోని వ్యంగ్యం భయపెడుతున్నా ఆమె నిజంగా పరిమళభరితమైన పూదోటవంటిదని అతను అంగీకరించకుండ ఉండలేకపోయాడు. ఏ పని చేస్తున్నా ఆమె స్నిగ్ధసౌందర్యం కన్నుల ముందు మిరిమిట్లు గొలుపుతోంది. ఆమెతో గడిపిన క్షణాలు మధురాతిమధురంగా వుంటున్నాయి. ఒక ఉన్మాదావస్థలో పడివున్నాడు శేషశాయి.

ఓనాడు రాజారావు మళ్ళీ పలకరించాడు. నరసింహంనుంచి తప్పించుకున్నా అతని నుంచి దాటిపోవటం శేషశాయికి సాధ్యం కాలేదు.

'...ఏమండీ! నా మాటలు నిజమని ఇప్పటికయినా నమ్ముతారా?'

శేషశాయి గతుక్కుమన్నాడు. 'మీరనుకునే దేమీ జరుగలేదు.'

'అయితే అదంతా మీ లోపమే ననటంలో సందేహంలేదు. అంతకన్న ఆడది తన మనస్సులోని మాట ఇంకెలా చెప్తుందండీ—అర్థం చేసుకోలేకపోవటం మగవాడి చేతకానితనం కాని...'

శేషశాయి కంగారు పడిపోయాడు. రాజారావు మీద కంఠం వరకు కోపం వచ్చింది—తన స్వవిషయంలో కలగజేసుకుంటున్నందుకు. అయితే, అంతవరకు వూరుకుని ఇప్పుడామాట అనటం తెలివి తక్కువగా వుంటుందని వూరుకున్నాడు.

'ఎలా తెల్సుకోవటం?...' శేషశాయి మాటలు తడబడ్డాయి.

'దారికి వస్తావు.' అన్నట్లు నవ్వాడు రాజారావు. '...మీ మీద ఎంత ప్రేమ లేకపోతే మీ కోసం తంటాలు పడి మీకో గది ఏర్పాటు చేస్తుంది? నాకు జ్ఞాపకమున్నంతవరకు ఆమె ఇంతగా ఎవరినీ అభిమానించలేదు. అర్థయుక్తంగా చెప్పటం వరకే ఆడది చేయగలదు. ఆపైన అర్థం చేసుకొని అందుకోవటం మగవాడి తెలివితేటలపైన, సామర్థ్యంపైన ఆధారపడి వుంటుంది. బహుశః మీకు ఆడభయమే వున్నట్టుంది.'

శేషశాయి ముఖం సిగ్గుతో ముడుచుకుపోయింది. విచ్చుకుంటున్న వయస్సుపై సమ్మెట పోటులాంటి రాజారావు మాట దెబ్బతీసింది.

'అమ్మాయిలంటే ఆయనకి భయం' అని అనూరాధ రమాదేవితో తన్ను పరిచయం చేసినప్పుడు అన్నమాట గుర్తుకు వచ్చింది. అప్పటి సందర్భానికి అది సరదాగా తీసుకున్నా మొత్తం మీద అంతా తన్ను ఆడవాళ్ళంటే భయపడే వాడిగా పరిగణించటం అతనికి చిరాకెత్తించింది.

రాజారావు అభిప్రాయాన్ని మార్చాలన్న పట్టుదల కల్గింది శేషశాయికి. 'నాకటువంటి భయాలేం లేవు. సందేహాలు అంతకన్నా లేవు.'

రాజారావు అనుభవజ్ఞునిలా నవ్వాడు. 'మరోలా అనుకోకండి. మీరు చేతకానివాళ్ళనికాదు నా అభిప్రాయం. ఆడదాని మనస్సులో ఒక మగవాడు మెదలడమే అపురూపం. ఆ మగవాడు అది గ్రహించి అమృత కలశాన్ని అందుకోకపోతే ఆమె సదభిప్రాయం — మారిపోయి ఒక అసమర్థునిగా పరిగణించటం జరుగుతుంది. అంతకన్న పరాజయం మరొకటుండదు. అందుకని మీరే ముందడుగు వేయటం మంచిది. నోటితో చెప్పే సందర్భం రాకపోతే కాగితం, కలం ఎలానూ వున్నాయి ... ఈ వయస్సులో చొరవ, ధైర్యం ఉండాలే కాని సాధించుకోటానికి ఎన్ని మార్గాలు లేవు?... శుభవార్తలు కొంచెం నా చెవిని కూడ వేస్తూండండి. నా సలహా, సహాయం ఎప్పుడు కావల్సినా అందించటానికి నేను సిద్ధంగా వుంటాను. సరే...మరి శలవా!'

శేషశాయి గుక్క త్రిప్పుకునే లోగానే రాజారావు నిష్క్రమించాడు.

ఒకసారి సింహావలోకనం చేసుకుంటే చాలవరకు అతని మాటలు నిజమేననిపించాయి శేషశాయికి.

అతని అభిప్రాయాన్ని బలపరిచే సంఘ

కాని ఆ మరువాడే జరిగింది:

ఆ వేళ తన స్నేహితురాలికి పెళ్లికానుక కొనాలని — షాపింగుకు రమాదేవిని కూడ తీసుకువెడదామని అనూరాధ వచ్చింది.

'మా చెల్లెలు వాళ్లు వచ్చారు. వాళ్లతో మా తమ్ముడి గారింటికి వెళ్లింది. పాపం నువ్వు వస్తావని, నిరుత్సాహపడతావని ఇద యుంది' అంది రమాదేవి తల్లి.

'రేపే పెళ్లి. పోనీ తోడు వస్తుందను కున్నాను. సరేలెండి. నేనే వెళ్తాలిక...' అని చెప్పి బయటకువస్తూ అప్పుడే గదికి తాళం వేసి బయలుదేరిన శేషశాయిని చూసింది అనూరాధ.

ఇద్దరూ పలకరించుకున్నాక, 'నాన్నగారు వూళ్లో లేరు. నేనూ బజారుకే బయలు దేరాను. నా ఫ్రెండుకు రేపు పెళ్లి. ఏ కానుక కొనాలి. మీ సలహా కోరవచ్చునా!' అన్నది ఆమె మందహాసంచేస్తూ.

రాజారావు మాటలు బాగా జీర్ణించుకున్న శేషశాయికి అనూరాధ కోరిక అదది అంది ప్నన్న ఆహ్వానంగా తోచింది. సంతోషంగా

'అయితే పదండి'

ఇద్దరూ బస్‌స్టాపువైపు నడిచారు.

'కాని, నాకంత అనుభవం లేదు.'

'నాకున్నది కనుకనా! ఏదో సలహా... మనం చేసినపని ఎంతవరకు మంచిదో ఇత రులు చెప్పినప్పుడున్న తృప్తి దానంతట కలు గదు.'

'మీ రన్నది నిజం!'

చల్లని ఋతుపవనం వీచింది. అనూ రాధ పయ్యెదతో సయ్యాట లాడింది. శేష శాయి క్రీగంటి చూపులు రెపరెపలాడాయి. అతని హృదయం మధురోహలతో మత్తెక్కి పోయింది.

'...అందమైన ఆడవాళ్లని చూసేసరికి పిల్లగాలికి కూడ అల్లరి చేయబుద్ధి వేస్తుంది'

శేషశాయి మాటలకు ఒక్కక్షణం ఆశ్చర్య పోయింది అనూరాధ. 'మీరేనా అలా అన గల్గినది' అన్నట్లు చూసింది. అతడది గుర్తించలేదు. అతని చిరునవ్వు ఆమెకు వింతగా తోచింది. ఆమె వెంటనే మంద హాసం చేస్తూ, 'మీకూ కొంచెం కవిత్వం వచ్చును కుంటాను' అన్నది.

'సౌందర్యమే కవితకు ముఖ్యాధారం. ఆ సమయమేవస్తే ఆపుకుందామన్నా ఆగదు. ఉద్దీపన కల్గించే శక్తి స్త్రీ సౌందర్యంలో ఉన్నది...' అతని మాటలలోని ఉత్సాహం; ఉద్వేగం ఆమెకు అపరిచితంగా ఉన్నాయి. ఆమె ఏదో అనేలోగానే వాళ్లు బస్సుస్టాపును చేరుకున్నారు.

ఐదు నిమిషాల్లో బస్సు వచ్చింది. కిట కిటలాడిపోతున్నా ఆ రద్దీలోనే త్రోసుకు ఎక్కేసారు ఇద్దరూ. రాణీగంజిలో దిగేసరికి టపటప చినుకులు పడసాగాయి. గబగబా ఒక షాపుని చేరుకున్నారు. పెళ్లికానుక ఎన్ను కొని డబ్బు చెల్లించి బయటపడేసరికి కొండకు పూర్తిగా చిల్లుపడింది. అర గంట నిలబడినా ఎక్కడా వర్షం తగ్గే సూచన కనపడలేదు.

చుట్టూ పోగయిన జనం తనని ఆకలి కళ్లతో తినేస్తుంటే ఆమెకు చిరాకెత్తుకు వచ్చింది. తన ఊహలలో తేలియాడు తున్నాడు శేషశాయి.

'అబ్బ వర్షం ప్రాణం తీస్తోంది. ఆటో కాని, టాక్సీకాని దొరికితే బాగుండును' అన్నది అనూరాధ విసుగ్గా.

'అవును' అన్నాడతను.

పావుగంట తర్వాత ఒక ఆటోరిక్షా అక్కడ ఆగింది. ఆమె చెంగున రెండు అంగల్లో దాన్ని చేరుకుంది. శేషశాయి ప్రక్కన నిలబడ్డాడు తటపటాయిస్తూ.

'రండి. కలిసే వెళ్లిపోదాం. లేకపోతే, తడిసి ముద్దవుతారు' అంది అనూరాధ.

మారుమాట లేకుండా అతడామె ప్రక్కనే కూర్చున్నాడు. రిక్షా ఒక్క కుదు పుతో బయలుదేరింది. సగం తడిసిన బట్టలు వెన్నులోంచి చలిని చేరబిలిచాయి. ఊహిం చని ఆ అనుభవానికి శేషశాయి ఒళ్లు వేడెక్కిపోయింది. రిక్షా కుదుపులకి ఆమె శరీరాన్ని అనాలోచితంగా తాకుతుంటే అత నికి ఎప్పుడూ అనుభవంకాని గగుర్పాటు కలగసాగింది. ఏదో విద్యుత్తు నరాలను జివ్వు మనిపించింది. అపూర్వమైన అనుభూతి మైకంలా క్రమ్ముకు వచ్చింది.

'హైద్రాబాదు చలి మీకింకా అలవాటు కాలేదు' అని నవ్వింది ఆమె.

'ఏదీ అలవాటు కాలేదు.'

'ఇప్పుడు అవుతున్నదిగా. ఈ వూళ్లో వర్షం ఎప్పుడూ చెప్పిరాదు.'

'నిజం. అందుకనే వింత అనుభవాలు కలుగుతుంటాయి.'

అనూరాధ మాట్లాడలేదు.

'మాట్లాడరేం!'

'మీరేదైనా చెప్పండి. వింటాను.'

'మీతో ఎన్నో చెప్పాలని వుంది.' ఉద్వే గంతో ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని అన్నాడతను.


ఆమె తన చేతిని వెనక్కి తీసుకోలేదు.

'చెప్పండి.'

'మీకు నాపై ఇంత అభిమానం ఎందుకు?'

ఆమె కళ్లు ఆ చీకట్లో కూడ కాంతి వంతంగా మెరిసాయి. '......మంచివారిని నే నెప్పుడూ అభిమానిస్తాను.'

ఆమె సమాధానం అతనికి తృప్తి కలి గించలేదు. 'నా జీవితంలో ఇంతవరకు మీ



కంటే అపురూపమైన స్త్రీని చూడలేదు.'

ఆమె కిలకిలా నవ్వింది. 'ఏం? నాకు నాలుగు కళ్లు...రెండు నోళ్లు వున్నాయా?'


అతనికీ నవ్వు వచ్చింది. 'అది కాదండీ! మీతో మాట్లాడుతూ వుంటే ఏదో చెప్పరాని ఉత్సాహం, మీ సమక్షంలో అర్థం తెలియని ఆనందం......ఇంకెలా చెప్పాలో తెలియటం లేదు.'

'అదంతా మీరు నాయందు ఏర్పరచుకున్న సదభిప్రాయం వల్ల అనిపిస్తోంది. అంతకు మించి నాలో ఏమీ లేదు.'

తన మనస్సులోని భావోద్వేగాన్ని ఎలా వెలిబుచ్చాలో అతనికి అర్థం కాలేదు. ఇంతలో ఆమె ఇంటిని చేరుకున్నారు. అతని చేతినుంచి తన చేతిని మృదువుగా విడిపించుకొని క్రిందకు దిగింది అనూరాధ. అప్పటికి కొంచెం వర్షం తగ్గి సన్న సన్నగా చినుకులు పడుతున్నాయి.

'మీరీ పూట మా యింట్లో భోజనం చేసి మరీ వెళ్లండి ...' అని ఆహ్వానించింది ఆమె.

'ఇప్పుడు మీరు శ్రమ పడవద్దు. మరో సారి వస్తాను...' ఆపైన ఆమె మాటలు వినిపించుకోకుండా రిక్షాని పోనివ్వమన్నాడు శేషశాయి. ఆమె ఏదో అన్నది. ఆ మాటలు గాలిలో కలిసిపోయాయి.



శేషప్రశ్న

ఆ పరిస్థితిలో అతని కా యింట అడుగు పెట్టాలని లేదు. రిక్షాలో తమ మధ్య సాగిన సంభాషణ వల్ల తన మనస్సుని పూర్తిగా విప్పి చెప్పలేకపోయాడు. తనలో కలిగే సంచలనాన్ని నిగ్రహించుకోలేక అనుచితంగా ప్రవర్తిస్తే ఆ తర్వాత ఎటువంటి అపహాస్యాలకు గురి కావల్సి వస్తుందో! ఆ భయం అతన్ని అక్కడ నిలువనీయలేదు. తన మనస్సుని విప్పి చెప్పటానికి కాగితం పై కలం పెట్టక తప్పదని నిశ్చయించుకున్నాడు.

హోటల్లో భోజనం చేసి గదికి వచ్చి తనలో కలిగే సంచలనానికి అనూరాధ ఎలా కారకురాలైనదో వివరిస్తూ ఒక పెద్ద ప్రేమ లేఖ వ్రాశాడు శేషశాయి. అప్పటికతనికి తృప్తి కలిగింది. ఆ తర్వాత హాయిగా నిద్ర పోయాడు.

ఉదయమే రమాదేవిని అనూరాధ ఇంటి ఎడ్రసు అడిగి ఆ ప్రేమ లేఖని పోస్టులో పంపాడతను. ఎదుటపడి ఇవ్వగలిగే ధైర్యం తనకు లేదని అతనికి తెలుసు. ఆ వేళ తన స్నేహితురాలి పెళ్లికి వెళ్లిన అనూరాధ ఆఫీసుకు రాకపోవటం ఏ తడబాటు లేకుండ చేసింది.

సాయంత్రం ఇంటికి వస్తూనే గుమ్మంలో ఎదురయిన రమాదేవి పలకరించింది. 'ఇప్పటిదాకా మీ మాటే అనుకుంటూ కూర్చున్నాము అనూరాధా, నేనూను.'

శేషశాయి ఒళ్లు గగుర్పొడిచింది క్షణం పాటు. ఇంకా ఉత్తరం అందివుండదు కదా — అన్న విషయం గుర్తుకు వచ్చి స్థిమిత పడ్డాడు.

'ఏమనుకున్నారు ?' అని అడిగాడు కుతూహలంగా.

'ఈవేళ పెళ్లికి వెళ్లి వచ్చింది కదూ! అక్కడ ఎనిమిదేళ్లబ్బాయిని చూసిందిట. అచ్చు తన తమ్ముడిలా వున్నాడంటుంది పిచ్చిపిల్ల.' అన్నది రమాదేవి.

శేషశాయి ఆశ్చర్యపోయాడు. 'ఆమెకో తమ్ముడున్నాడా?'

'ఉండేవాడు. ఆరేళ్ల వయస్సులో పుష్కరాల్లో తప్పిపోయాడు. ఆ తర్వాత బెంగ పెట్టుకొని తల్లమ్మ పోయింది. తన మూలానే తన తమ్ముడు తప్పిపోయాడని బాధపడుతుంది అనూరాధ. ఆమె కళ్లు ఇప్పటికీ తన తమ్ముడి కోసం అన్వేషిస్తూనే వుంటాయి'

అతని మనస్సెందుకో వికలమైపోయింది. 'ఇప్పుడా పిల్లాడికి ఎంత వయస్సుంటుంది. పేరేమిటి?'

'పేరు శేషగిరి. మీ వయస్సే వుంటుంది. అందుకనే మిమ్మల్ని చూసినప్పుడల్లా...'

అతని గుండెలు దడదడలాడాయి. భూమి గిరగిర తిరుగుతున్నట్లనిపించింది. మనస్సులోని జ్వాలాద్వీపం బ్రద్దలయింది. ఆపైన రమాదేవి మాటలు ఊహించుకొని కంపించిపోయాడు. '...ఇంక చెప్పకండి. నా కంతా అర్థమయింది. ఆ పిల్లవాడి గుర్తులేమైనా తెలుసా!'

'కుడి భుజం మీద పుట్టుమచ్చ వుందిట చిన్నప్పుడు కుంపటి మీద పడినప్పుడు పొట్ట మీద కాలిన మచ్చ వుంది... ఏం, మీరెక్కడేనా చూసారా?' ఆశగా అడిగింది రమాదేవి.

ఆమె కళ్లల్లోకి చూసి దిగాలు పడిపోయాడు శేషశాయి. అతని మాటలు తడబడ్డాయి 'లేదు...చూస్తాను...చూస్తాను.'

అతడలా పరాకుగా మాట్లాడుతూనే తన గదిలోకి వెళ్లిపోవటం రమాదేవి కాశ్చర్యం కలిగింది అతనికెంతో తెల్సివుంటుందనిపించిందామెకు. గుచ్చి అడుగుదామనుకునే లోపల అతను తన గది తలుపులు బిడాయించుకున్నాడు.

ఉదయం అడుగుదామని నిశ్చయించుకొని లోపలికి వెళ్లిపోయింది రమాదేవి.

* * *

ఒక్కో విషయం పరిపూర్ణంగా వెంటనే తెలుసుకోకపోవటంవల్ల విపరీత పరిణామాలకు దారితీయటం జరుగుతూంటుంది. అదే శేషశాయి విషయంలోను జరిగింది.

రాత్రి అడగలేకపోయిన విషయం ఉదయమే అడుగుదామని శేషశాయి గదిని సమీపించింది రమాదేవి. తన ప్రాణసఖి అనూరాధకు సంతోషం కల్గించే సమాచారం అతనిద్వారా కొంత రాబట్టవచ్చని ఆశించింది ఆమె.

కాని, ఆ ఆశ సమూలంగా తుడిచి పెట్టుకుపోయింది. ఎన్నడూ ఊహించని విధంగా ఆమె చేయిజారిపోయింది.

ఎంతసేపు పిలిచినప్పటికీ సమాధానం లేకపోయేసరికి దగ్గరగా వేసివున్న తలుపుల్ని త్రోసి గదిలోకి చూసి కొయ్యబారిపోయింది ఆమె. ఇంటివాళ్లిచ్చిన టేబిలు తప్ప ఆ గదిలో శేషశాయి కాని — అతని వస్తువులు కాని లేవు

ఆత్రుతగా లోపలి కడుగుపెట్టి నలుమూలలా వెదికింది రమాదేవి బల్లమీద పేపర్‌వెయిట్ క్రింద కిటికీలోంచి విసురుగా వచ్చే గాలికి రెపరెపలాడుతున్న ఒక కాగితం మడత కనిపించింది. ఏం జరిగిందో ఆమెకు అర్థమయిపోయింది. దడదడలాడే గుండెలతో వణికే చేతులతో ఆ మడతను విప్పింది ఆమె.

స్నేహశీలి రమాదేవికి —

నమస్సులు.

నేనింత నిర్భాగ్యుడినని, విశ్వాసఘాతకుడినని ఎప్పుడూ అనుకోలేదు రాత్రి మీరు చెప్పిన విషయాలు విన్నాక నేను చేసిన మహా పాపం నన్నెలా వెంటాడబోతున్నదో తెలిసి వచ్చింది

అక్కయ్య ఊహించుకున్నట్లుగా — మీరు భావిస్తున్నట్లుగా నేనే ఆ పుష్కరాల్లో అక్క చేతి వ్రేళ్లను వదిలివేసిన శేషగిరిని — నిర్భాగ్యుడిని. తిరిగి నీచ దృష్టితో ఆమె వేలిని పట్టుకునే దుర్గతి నాకు పట్టింది.

ఒక పల్లెటూరి దంపతులకి దొరికాను నేను సాయిబాబా పరప్రసాదమని నా పేరు మార్చి వాళ్ల ఆస్తి కరగిపోయే వరకు నన్ను చదివించి పెద్ద చేశారు. చిన్ననాటి స్మృతులన్నీ మరచి నా అన్నవాళ్లకు దూరమయిన, పెంచిన పెద్దవాళ్లను కోల్పోయిన అనాథుడిగా పెరిగాను_ ఊహించని పరిస్థితుల్లో ఇక్కడకు ఉద్యోగం మీద వచ్చాను.

అక్క నాలో తన అపరాయకుడైన తమ్ముడిని చూసుకొని అభిమానిస్తే — ఆమె అనురాగాన్ని రంగుటద్దాలలో చూసి విపరీతార్థాలు తీసుకొని ఆమెకు తీరని ద్రోహం తలపెట్టాను.

అక్కయ్య మొన్నరాత్రి భోజనానికి రమ్మని ఇంట్లోకి పిలిచినప్పుడు నేను వెళ్లలేదు నాలో తన చిన్ననాటి తమ్ముని పోలికల్ని చూసుకుంటున్న అక్క ధైర్యంచేసి నన్ను ఎప్పుడూ అడుగలేదు. మీరయినా ఈ విషాదగాథ గురించి నా వద్ద ప్రస్తావన తెచ్చి వుండలేదు. ఇందులో ఏది జరిగినా నిజం నాకెప్పుడో తెలిసిపోయి వుండేది.

ఏ అక్క విషయంలోను ఏ తమ్ముడు చేయలేని దారుణమైన పనిచేసాను. నీచాతినీచమైన పనిచేసాను. అనూయాపరుని సలహా విన్నాను. ఇంగిత జ్ఞానం కోల్పోయి అక్కయ్య చూపే అభిమానాన్ని అపార్థం చేసుకున్నాను. 'నా అక్కయ్య' అని పిలువకోవల్సిన ఆ అమృతమూర్తికి తమ్ముడుగా వుండదగని నేను ప్రేమ లేఖ వ్రాసాను రమాదేవి! ఇంతకంటె పాపకృత్యం మరొకటి వుంటుందా?

తెల్లవారేసరికి నా పాపం బద్దలవుతుంది. పోస్టులో అక్క నా ఉత్తరం అందుకొని గుండెలు పగిలేలా విలపిస్తుంది. ఆమె మనస్సు విరిగిపోతే ఆమె జీవితమే దుఃఖభరిత మౌతుంది అలా కాకూడదు. మీరొక్కరే అది జరక్కుండా చూడగలరు. ఆమె ఆఫీసుకు వెళ్లగా చూసి ఎలాగో మీరా ఉత్తరం అందుకొని నిప్పు పెట్టి కాల్చివేయండి.

ఇటువంటి తమ్ముడు తిరిగి కనిపించాడని ఆమెకు చెప్పకండి.

అక్కయ్య అమృత హృదయం నా తప్పులు క్షమించి ఆదరిస్తుందని తెలిసినా ఆత్మవంచన చేసుకోలేక...ఈ ముఖాన్ని జన్మ యిచ్చిన తండ్రికి చూపలేక దూరంగా వెళ్లిపోతున్నాను.

కొన్నేళ్ల దూరమయినంత మాత్రాన సహోదరిని గుర్తించలేని ఈ జీవితానికి అర్థమేముంది? ఇంగితజ్ఞానం కలిగించే శక్తి రక్త సంబంధంలో లేకపోవటం ఎలా జరిగింది? ఈ పాపానికి శిక్షేమిటి?


ఈ ప్రశ్నలకు నాకు సమాధానం దొరకలేదు. అందుకనే నేను వెళ్లిపోతున్నాను.

క్షమించమని అడగటానికయినా నోరు రాని బలహీనుడిని.

ఈ విషయం మీ మనస్సులో ఉంచుకోండి నా కోరిక నెరవేర్చి నన్నా పాపం నుంచి రక్షించండి. శలవు.

తోడబుట్టినా అపరాధ తమ్ముడు కాలేకపోయిన నిర్భాగ్యుడు

—శేషశాయి.



అధ్యక్షుని మరణం



విలియం మాంచెస్టర్

వాషింగ్టన్‌లోని లింకన్ మెమోరియల్ ముందు కనిపించేది కెన్నెడీ సమాధిపైన వెలిగే శాశ్వతజ్వాల చిత్రం

21

ఆ ఆదివారం 'మాస్' పూర్తి అయింది. జాక్వలీన్ కెన్నెడీ, ఆమె మరది అధ్యక్షుడి ఇంటికి తిరిగి వచ్చేశారు. ఆమె తన



జాన్ (జూనియర్), కారొలిన్ కెన్నెడీలతో శ్రీమతి జాక్విలిన్ కెన్నెడీ.

కూతుర్ని పిలిచి, 'నాన్నకి ఉత్తరం రాయి. ఆయనంటే నీకెంత ఇష్టమో చెప్పు,' అన్నది. జాన్‌కి రాసే వయసు రాలేదు. అందుచేత ఒక కాగితం మీద ఏదో ఒక గుర్తు వెయ్యమన్నది. 'నాన్నకి సందేశం' అన్నది.

కారొలిన్ చిన్న తమ్ముడి చెయ్యిపట్టుకుని ఏదో రాయించింది. అది ఎవరికీ అర్థమయ్యే రాతకాదు. కాని, పిల్లలిద్దరూ ప్రయాసపడుతున్నట్లు పక్కనే కూర్చుని ఉన్న శ్రీమతి కెన్నెడీ గమనించింది. ఆమె మూడు కవర్లు సిద్ధంగా పెట్టుకుని ఉంది. అయినా ఉట్టి ఉత్తరాలు ఏమి సరిపోతాయి? తను పార్క్‌లాండ్ ఆస్పత్రిలో చిర్ర వేలికి ఉంగరం తొడిగింది. మళ్లీ స్మృతి చిహ్నం మరొకటి ఇవ్వాలనే కోరిక ఆమెలో ప్రబలం అయింది.

కెన్నెడీకి పుష్పాలు గానీ [illegible] ఎప్పుడూ [illegible] చేతికి కఫ్‌లింక్స్ కావాలంటే [illegible] వాడి అలవాటు. వారి వివాహం అయినప్పుడు జాక్వలిన్‌కి పెళ్లి 'భర్త్యం' [illegible] అతనికి [illegible] చేతిపెట్టె ఒకటి [illegible] ఇచ్చింది. కాని ఎనిమిదేళ్లప్పుడు అతనికి 800 డాలర్లు పెట్టి ఒకజత కఫ్‌లింక్స్ [illegible] ఇచ్చింది. [illegible] అయినా [illegible] ఉన్నవి [illegible] కూడా [illegible] నగిషీ వస్తువుకూడా అతనికి [illegible] ఇచ్చింది. దాని అతను తన [illegible] ఉంచుకునేవాడు.

ఉత్తరాలు, కఫ్‌లింక్స్ జతా, నగిషీ వస్తువుతో

రాబర్ట్ కెన్నెడీ, జాక్వెలిన్‌లు శవపేటిక గదిని ప్రవేశించారు.

క్లింట్ శవపేటిక తెరిచాడు. తక్కినవారు గదిని వదిలి వెళ్ళిపోయారు. "వర్షం ఉండమనిచెప్పు. లేకపోతే జాన్ ఎంటరివాడయిపోతాడు. ఒకమూలగా నుంచుని అటుపయిన్ను తిరిగి ఉండమను చాలు" అన్నది జాక్వెలిన్ బాబ్‌కెన్నడీతో. వారు అదేవిధంగా నుంచున్నారు.

అధ్యక్షుడి వితంతువూ, తమ్ముడూ శవపేటిక దగ్గర మోకరిల్లారు. ఆమె అప్పుడుకూడా అనుకుంది జాన్‌లాగాలేదు — అని. ఉత్తరాలూ, తక్కిన రెండు వస్తువులూ లోపల ఉంచింది. బాబ్ తన 'టై పిన్' తీసి 'ఇదీ ఉంచితే బాగుండదూ?' అని అడిగాడు.

"బాగుంటుంది" అన్నది ఆమె.

బాబ్ టై పిన్‌తోబాటు తనభార్య ఎథెల్ తనకిచ్చిన 'పూజామాల' వెండిది ఒకదానిని కూడా తీసి లోపల ఉంచాడు.

శ్రీమతి కెన్నెడీ తనభర్త శిరోకేశం ఒకటి తీసుకుంది.

అందరూ నిష్క్రమించారు.

*   *   *

"అమ్మా వాళ్ళేం చేస్తున్నారు?" అని అడిగాడు చిన్నజాన్, శవవాహకులను చూపిస్తూ.

"నాన్నని బయటికి తీసుకు వెడుతున్నారు," అన్నది లతన్నితల్లి.

"కాని అంత మెల్లిగా తీసుకుపోతున్నారేమిటి?"

"అందరికీ విచారంగా ఉంది"

అక్కడే నుంచుని ఉన్న లెఫ్టినెంటు ముఖం తిప్పుకున్నాడు.

అధ్యక్షుడు జాన్సన్ లోపలికి వచ్చాడు. వికలమయిపోయిన మనస్సుతో వెళ్ళిపోగాడు. అతనికి అంతకుముందే జిన్‌రెస్కి టెలిఫోన్‌చేసి ఆస్వాల్డ్‌ని (రూబీ) చంపటం టెలివిషన్‌పైన వచ్చిందని చెప్పాడు. జాన్సన్ హడావుడిగా బాబ్‌కెన్నెడీతో 'ఏదో చెయ్యాలి! ఏమయినా చెయ్యాలి అమెరికాపేరు నిలబెట్టాలి!' అన్నాడు.

తర్వాత కొన్నివారాలలో ఆస్వాల్డ్ మరణం అది జరిగిన విధానం దేశాన్ని కలవరపెట్టి వేసింది. అప్పటికి మాత్రం దానిని తక్కినవారెవరూ అంతగా పట్టించుకోవటంలేదు. 'ఈ సమయంలో ఇది అంత ముఖ్యం కాదు' అనుకున్నట్లు బాబ్‌కెన్నెడీ తర్వాత గుర్తుచేసుకున్నాడు.

*   *   *

శవపేటిక వెనక కార్లవరుస నెమ్మదిగా వెళ్తోంది. శ్రీమతి కెన్నెడీ హటాత్తుగా అన్నది జాన్సన్‌తో "లిండన్! ఎటువంటి పరిస్థితులలో నువ్వు అధ్యక్షుడివయ్యావు!" అతని మొదటిపేరు పెట్టి పిలవటం ఆపాలని జాన్సన్ అధ్యక్షుడయినప్పటినుంచీ అనుకుంది. ఈ ఒక్క సారిమాత్రం తన నిశ్చయం గురించి మరిచిపోయింది.

జాన్సన్ ఏమీ అనలేదు. కారు ఊరేగింపు జరిగినంతసేపూ అతనూ, శ్రీమతిజాన్సన్ ఇద్దరూ ఏమీ మాట్లాడలేక పోయారు. రాబర్ట్ కెన్నెడీ కూడా అంతే. కారొలీన్, జాన్‌లు పెద్దగా ఉన్నట్లు తక్కిన వారికి జ్ఞాపకం.

మరణించిన అధ్యక్షుడి ప్రశంసలు అయిపోయాయి. కొత్త అధ్యక్షుడు జాన్సన్ ఒకపుష్పమాల ఉంచాడు. అంతా నిశ్శబ్దంగా ఉంది. ఒకసార్జెంట్ వెక్కి వెక్కి ఏడ్చే శబ్దం తప్పిస్తే. శ్రీమతికెన్నెడీకి స్పృహతప్పుతున్నట్లు అనిపించింది. అందరూ తను వెళ్ళటానికే ఎదురు చూస్తున్నారని గ్రహించింది. కాని తను సిద్ధంగాలేదు. రాబర్ట్ కెన్నెడీ ఎయిన్న శ్రీమతి కెన్నెడీ నెమ్మదిగా కూతురితో ఇద్దరూ కళ్ళుమూసుకుని శవపేటికమీది జెండాని పెదవులతో స్పృశించారు. కారొలీన్ తన చిన్నచేతిని జెండాకింద జరిపింది, తనతండ్రికి మరింత దగ్గరగా ఉండాలని. అఖిల అమెరికా దేశమూ మోకరిల్లింది ఆక్షణంలో. అంతదాకా స్థిరంగా ఉన్నవాళ్ళందరూ కుంగిపోయారు. జస్టిస్ రిలియమ్ డగ్లస్ స్తంభించుకు పోయాడు. జనంలోక్కన్లన్ చూపులు కన్నీటితో మసకబడి పోయాయి. ఎడెంపన్‌లో



తండ్రి శవపేటిక ఊరేగింపుసమయంలో సెల్యూట్ కొడుతున్న చిన్న జాన్ కెన్నెడీ తల్లి జాక్వెలిన్, అక్క కారొలీన్, పినతండ్రులు ఎడ్వర్డ్, బాబ్‌లు పక్కనే నుంచుని ఉన్నారు.

తిరిగి "నేను గుడ్ బై చెప్పవచ్చునా?" అని అడిగింది నెమ్మదిగా. అతను తల ఊపాడు. ఆమె కారొలీన్ చేతిని తనచేతిలోకి తీసుకుంది. "నాన్నని ముద్దు పెట్టుకుని సెలవు తీసుకుందాము. మనకెంత ప్రేమో చెబుదాము. నాన్నలేకపోవటం మనకెంత కొరతగ ఉందో చెప్పాలి—" అన్నది తల్లికూతురూముందుకి జరిగారు. వితంతువు అయిన ఆమె రీవిగా చిన్న అమ్మాయి అడుగులో అడుగు వేసుకుంటూ జాక్వెలీన్‌కెన్నెడీ మోకరిల్లింది. కారొలీన్ కూడా మోకరిల్లింది. 'తొందరగా ముద్దుపెట్టుకో చాలు!' అన్నది ముందుని ఉన్న సేనాధిపతులవంక చూశాడు. అంతే మనకి దృష్టిలోపమూ వారి చెంపలమీద కన్నీరు చూడగలిగాడు. శ్రీమతి కెన్నెడీ లేచినుంచుంది. రీవిగా వెళ్ళి కారులో కూర్చుంది. శ్రీమతిజాన్సన్‌తో "లేడీబర్డ్ త్వరలో నన్ను కలుసుకో! మీరు కొత్త ఇంట్లోకి రావాలికదా, దానిగురించి మాట్లాడుకుందాము" అన్నది.

కొత్త అధ్యక్షుడి సతీమణి అదిరిపడ్డది "ఇదుగో ఒకమాట మీరు చెప్పదల్చుకున్నా — మీ ఇష్టం రోజులున్నానరే, మేము ఆగుతాము ... పదాలం

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోపాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంప రాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాత ప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగు మాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీలు పైయున్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింప బడుతాయి.

కార్టూన్లు

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయమయి ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్లు పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

అధ్యక్షుని మరణం

ఇచ్చింది.

శ్రీమతి కెన్నెడీ నవ్వుగా నవ్వింది. "రేపటితర్వాత ఎప్పుడయినాసరే ఎయినా నాకు పనేమీ ఉండదు."

మరికొన్ని నిముషాలలో ఆమెకి ఒక ప్రీస్టు కెన్నెడీ హత్యగురించి చెప్పాడు. ఆమెకి ఆ వార్త అంతకి ముందు తెలియదు. "ఇదొక ఘోరం" అనుకుంది.

* * *

కెన్నెడీ హత్యవల్ల ఏర్పడ్డ అస్థిరభావాన్ని పోగొట్టి పరిపాలన సుస్థిరంగా ఉందని తెలుపడం జాన్సన్ కర్తవ్యం. తన కర్తవ్యాన్ని కొత్త అధ్యక్షుడు అమోఘంగా నిర్వహిస్తున్నాడు. అతనికి లోలోపల ధయిర్యం తక్కువగా ఉండవచ్చు. ఎన్నో సందేహాలు కలిగి ఉండవచ్చు. కాని, ఏదీ బయటికి తెలియ నివ్వలేదు.

ఎవరో, ఎప్పుడో తప్ప ఈ నిబ్బరం వెనుకనున్న సిరికితనాన్ని పసిగట్టలేక పోయారు. ఆ కాలంలో ఆర్థిక కార్యదర్శి శ్రీ డిల్లన్ జాన్సన్‌తో శవపేటిక కని కాలినడకతో అనుసరించవద్దని చెప్పాడు. హత్య భయం ఇంకా తీరలేదు. కెన్నెడీ హత్య పెద్ద కుట్రలో ఒకభాగం అనుకున్నారు ఎందరో. జాన్సన్ ముందు అంగీకరించినా తర్వాత తనభార్య నడుస్తున్నదని నడిచే వెళ్లాడు.

ఈ 'నాటకం'లో బ్రిటిష్ రాయబారి సర్ డేవిడ్ ఆర్మ్సిబీ గోర్ కూడా పాల్గొన్నాడు. శ్రీమతి కెన్నెడీ దుఃఖాన్ని చూసి చలించిన అతను జాన్సన్ ఉపన్యాసాన్ని దిద్దిన గాల్‌బ్రెయిత్‌తో, "బాగా రాయండి కాని కెన్నెడీ ఉపన్యాసాలతో సరితూగకుండా చూడండి," అన్నాడు.

"మాకు టోరీ పార్టీ అంటే ఎలా విశ్వాసమో మాకు డెమోక్రటిక్ పార్టీ అంటే అంత విశ్వాసముంది." అని సమాధానం ఇచ్చాడు గాల్‌బ్రెయిత్.

"ఇటువంటి సమయాల్లో నేను విశ్వాసం తగ్గిన టోరీనయినా పరవాలేదనుకుంటూవుంటాను" అన్నాడు రాయబారి నవ్వుగా. వారి ఇద్దరినవ్వూ కొంచెం కృత్రిమంగానే వినిపించింది......

నాకు ఎంత డబ్బు వస్తుందో, చేతిలో ఎంత ఉందో తెలియదు— అన్నది శ్రీమతి కెన్నెడీ గాల్‌బ్రెయిత్‌తో.

ఆవెరిల్ హారిమాన్‌కి, "ఏమి చెయ్యాలో తెలియనంత ఆస్తి ఉంది. జార్జి టవున్‌లో ఒక ఇల్లు కొని మాకు ఇస్తాడు. అతనికి మంచి పెట్టుబడే." అని సలహా ఇచ్చాడు గాల్‌బ్రెయిత్. సలహాతో పూరుకోకుండా తగిన ఏర్పాట్లు కూడా చేశాడు హారిమాన్‌తో మాట్లాడి.

అయితే ఈ ఏర్పాట్ల సంగతి జాకీ కెన్నెడీతో చెప్పి ఆమెని చికాకుపెట్టటం ఇష్టంలేక బాబ్ కెన్నెడీతో చెప్పాడు. ఆవిడ పరిస్థితి అంత బాగా లేదు. 'మాస్' కార్యక్రమానికి సంబంధించిన వ్రతం గురించి కొంత వివాదం జరిగింది. దీని స్వరూపం ఎలా ఉండాలో ఒక్కొక్కరూ ఒక్కొక్క విధంగా చెప్పారు. శ్రీమతి కెన్నెడీ, "వ్రతం పేరుతో కాల ప్రార్థనలు ఉండటం నా కిష్టం లేదు. జాక్ ఆత్మని స్వర్గంలోకి తీసుకోమని దేవుడితో ప్రార్థించను," అన్నది. ఎథెల్ కెన్నెడీ, "దేవుడి ప్రసక్తి ఉండాలికదా." అన్నది.

చివరికి తను చెయ్యాలనుకున్న పనినే చేసింది శ్రీమతి కెన్నెడీ. "భగవంతుడా— నీ భక్తుడయిన జాన్ ఫిట్జ్ జెరల్డ్ కెన్నెడీని స్వర్గం చేర్చు." అని రాసింది కార్డు వెనుక. (కాని, బాబీ కెన్నెడీ— ఇంగ్లీషులో— రెండు వాక్యాలని చూసి అందులో ఒకటే కావాలని తన వదినగారు కోరిందనుకుని 'స్వర్గం చేర్చు' అన్న భాగాన్ని కొట్టివేశాడు.) జాక్వెలిన్ కెన్నెడీ వ్రతం పుటకు నల్లఅంచు ముద్రవెయ్యమని కోరింది. హడావుడిలో ఇది జరుగలేదు— ఎథెల్ కెన్నెడీ "నలుపు విచార చిహ్నం, నువ్వు ఇప్పుడు ఇంకా దుఃఖంలో మునిగిపోవటం నాకు ఇష్టం లేదు." అని వాదించింది. విచార చిహ్నం కొంతైనా నల్ల అంచు కావాలని శ్రీమతి కెన్నెడీ అన్న వాద వివాదాలతో కాలం వృధాఅయి, ముద్రాలయం వారికి నల్లఅంచువేసే వ్యవధి లేకపోయింది. అసలు ముద్రణ అంతా సి. ఐ. ఏ. ముద్రాలయంలో వెయ్యవలసి వచ్చింది. అవసర అవసరంగా. (ఈ గూఢచారుల సంస్థకి అచ్చు సౌకర్యాలు ఉన్నట్లు ఎందరికో తెలియదు.)

'మాస్' చివర కార్డినల్ కుషింగ్ హటాత్తుగా ఇంగ్లీషులో మాట్లాడి అందరికీ ఆశ్చర్యం కలిగించాడు. ఇంగ్లీషులో మాట్లాడితే అందరికీ దగ్గిర అయినట్లు ఉంటుందని ఆయన అనుకున్నాడు. "మే ది ఏంజల్స్, డియర్ జాక్, లీడ్ యూ ఇన్‌టు పేరడయిజ్. మే ది మార్టిర్స్ రిసీవ్ యూ ఎట్ యువర్ కమింగ్. మే ది స్పిరిట్ ఆఫ్ గాడ్ ఎంబ్రేస్ యూ, ఎండ్ మేస్ట్‌రో, ఎత్ ఆల్‌పిన్ హూ వే డిస్ ఎస్ క్రిఫైస్ ఆఫ్ డయింగ్ ఫర్ అదర్స్, రిసీవ్ ఎటర్నల్ రెస్ట్ ఎండ్ పీస్— ఎమెన్!"

"ఇది ప్రార్థన, ఇంతుమించు రోదన, ఎంతో సందర్భోచితంగా కూడా ఉంది, గంభీరంగా ఉంది. కరుణతో ఉట్టిపడుతోంది." అనుకున్నది శ్రీమతి కెన్నెడీ దీనిని విని. "కార్డినల్‌కి ఇది కేవలం ఒక దైనిక చర్య ఒకటేకాదు. అతని బాధ బయటపడుతోంది. అతనూ ఒక వ్యక్తికి సెలవు చెప్పుకుంటున్నాడు." "కార్డినల్ కుషింగ్ కళ్ళనీళ్ళు తిరగటం గమనించింది. ముఖం తిప్పుకుంది. కారొలిన్ తల్లి కన్నీరు చూసింది. ఆమె చిన్న చెయ్యి వచ్చి శ్రీమతి కెన్నెడీ చేతిని పట్టుకుంది. "భయపడకమ్మా. ఏడవక! నేనున్నాగా నీకేమీ భయంలేదు." అన్నది.

శవ వాహకులు పేటికని ఎత్తుకుని విశ్రమించారు. బాండ్‌వారు, 'హెయిల్ టు ది చీఫ్' అనే పాట వాయించటం మొదలుపెట్టారు. జాన్, తండ్రితో సోల్జర్ల బొమ్మలు పెట్టి ఆడుకునే సంగతి జ్ఞాపకం వచ్చింది శ్రీమతి కెన్నెడీకి. చిన్న కొడుకుతో, "జాన్, నాన్నకి సెల్యూట్ చేసి గుడ్


అమూల్ నుంచి క్రొత్త పదార్థము!


అమూల్‌స్ప్రే

ప్రోటీన్లు అధికంగాగల బేబీ ఫుడ్



ఏ ఇతర పాల ఆహారంలోను
శరీర నిర్మాణ ప్రోటీన్లు
ఇంతకు మించి లేవు!





20 సెకండ్ల లోపుగా కరుగుతుంది... సులభంగా జీర్ణమవుతుంది!


బిడ్డ తన మొదటి రెండేళ్లలోను బరువును నాలుగు రెట్లు అధికం చేసుకుంటూ త్వరగా పెరగాలి. ఇందుకు ఆధారమైన ప్రోటీన్ అమూల్‌స్ప్రే నుండి లభిస్తుంది. దీనిలో విటమిన్‌లు, ఇతర మంచి పదార్థములు కూడ వున్నాయి.

అమూల్‌స్ప్రేలో విటమిన్‌లు వున్నాయి. కార్బొహైడ్రేట్స్, క్రొవ్వు పదార్థములు, లోహపదార్థములు తదితర పోషకత్వపు పదార్థములు కూడ సరితూక మిశ్రమముగా వున్నాయి. నియాసిన్, సోడియమ్ అయొడైడ్, ఫోలిక్ ఏసిడ్ సహజ స్థితిలో వున్నాయి.

సులభంగా జీర్ణమవుతుంది
అమూల్‌స్ప్రే, యూరప్, యు.ఎస్.ఏ.లలో చేసే ఉన్నతమైన 'స్ప్రేడ్రైయింగ్' పద్ధతి ప్రకారం చెయ్యబడుటచే బాగా జీర్ణమగుటయే గాక పాలలోని ప్రోటీన్ యొక్క విశిష్టత, ఉత్తమత్వము ఉన్నతస్థితిలో వుంచబడతాయి.

అద్భుతంగా కరుగుతుంది
పేస్టు చెయ్యనవసరం లేదు. కావలిసిన వేడి నీటిలో అమూల్‌స్ప్రేను బాగా కలపండి. 20 సెకండ్ల లోపుగా మీ బిడ్డకు పాలు తయారవతాయి! పాలపీక అడ్డుకు పోదు.

మీ బిడ్డకి తగినది అమూల్‌స్ప్రే



అమూల్‌స్ప్రే మీకు
500 గ్రాముల డబ్బాలు
(1 పౌనుకు పైగా
46 గ్రాములు)లో లభిస్తుంది

ASP/AS-1/67-TL-R

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

కయిరా డిస్ట్రిక్ట్ కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ ఆనంద్‌చే తయారు చెయ్యబడినది
మద్రాస్, కేరళ, ఆంధ్ర స్టేట్‌లలో పంపిణీ చెయ్యబడుతోంది.

బయట చెప్పు" అన్నది.

అతని చిన్న చెల్లెలు వయసుకి లేచింది. అతని వెనుక నుంచున్న బాబ్ కెన్నెడీ ముఖం బాధతో ముడతలు పడింది. చూసేవాళ్ళందరూ కుంగిపోయారు. ఆ నోవు వారం జరిగిన సంఘటనలలో ఏదీ జాన్ సెల్యూట్ కలిగించినంత విషాదం కలిగించలేదు. పక్కనే నిటారుగా నుంచున్న జాన్ తల్లి ఈ సెల్యూట్‌ని చూడలేదు. తర్వాత ఫోటోలు చూసి ఆశ్చర్యపోయింది. అంతకుముందు జాన్ సెల్యూట్‌లు ఎడంచేత్తో చేసేవాడు. నేతిని వయసుకి ఎత్తినప్పుడు ముక్కుకి కొట్టుకునేవాడు. నిటారుగా నుంచోలేకపోయాడు.

ఇప్పటి సంగతి వేరు. ఎలాగో ఆ సమావేశంలోని భావాన్ని అవగాహన చేసుకున్నాడు. మోచెయ్యికి తన జుట్టు తగులుతోంది. భుజాలు ఠీవిగా పట్టుకుని నుంచున్నాడు. సిపాయివాడి లాగ నిటారుగా నుంచున్నాడు. చిన్న ఓవర్ కోటు కింద పొట్టపడిన మోకాళ్ళు, చిన్నగుండ్రటి ఎర్ర బూట్లు, ఆ ప్రదేశం అంతా ఆవరించిన గంభీరమయిన సంగీతం—శవమై మరణించిన అధ్యక్షుడికి ఆ చిన్నపిల్లవాడంటే ఎంత ప్రేమో జ్ఞాపకం వచ్చిన వారికి దుర్భరం అయిపోయింది. ఆ చిన్న ముఖం చూసిన కార్డినల్ కుషింగ్‌కి గుండెల్లో గుబులు పుట్టింది. ఎనిమిది నెలల తర్వాత ఆ సంగతి గురించి మాట్లాడలేకపోయాడు.

డిసెంబర్ 1న తేదీ జాక్వెలీన్ కెన్నెడీ నికిటా క్రుశ్చేవ్‌కి ఉత్తరం రాసింది. దాని పాఠం (అనువాదం):

శ్రీ అధ్యక్షుడుగారికి,

నా భర్త అంత్యక్రియలకి శ్రీ మికోయాన్‌ని మీ ప్రతినిధిగా పంపినందుకు నా ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను.

వరుసలో నుంచి వచ్చినప్పుడు ఆయన చాలా

అధ్యక్షుని మరణం

చలించినట్టు కనిపించింది నేనూ చాలా చలించిపోయాను.

మీకు ఆయన ద్వారా ఆనాడే ఒక సందేశం పంపుదామనుకున్నాను గాని అది నాకు చాలా భయంకరమయిన రోజు కావటంచేత నేను చెప్పదలచినది సరిగ్గా చెప్పానో లేదో తెలియదు.

ఇది నేను 'వయిట్ హౌస్' లో గడిపే చివరి రాత్రులలో ఒకటి కాబట్టి ఇది 'వయిట్ హౌస్' 'లెటర్ హెడ్' మీద నేను రాసే చివరి ఉత్తరాలలో ఒకటి కాబట్టి మీకు నా సందేశం రాయాలనుకుంటున్నాను.

నా భర్తకి (ప్రపంచ) శాంతి అంటే ఎంతో శ్రద్ధ. మీ ఇద్దరి మధ్యా ఉన్న బాంధవ్యం అతని ఆలోచనలలో ముఖ్యస్థానం ఆక్రమించుకునేది. అందుకనే ఈ సందేశాన్ని పంపుతున్నాను. 'తర్వాతి యుద్ధంలో మిగిలినవారు చనిపోయిన వారిని చూసి అసూయపడతారు'' అని మీరన్న దానిని ఆయన తన ఉపన్యాసాలలో ఉదహరిస్తూ ఉండేవాడు.

ఆయన, మీరూ శత్రువులు, కాని, ప్రపంచం నాశనం కాకూడదనే నిశ్చయం ఇద్దరికీ ఉండేది. మీరు ఇద్దరూ ఒకరినొకరు గౌరవించుకునేవారు. అధ్యక్షుడు జాన్సన్ ఈ బాంధవ్యాన్ని నిలబెట్టటానికి ఎంతో కృషి చేస్తారని నాకు తెలుసు.

పెద్దవారి కన్నా చిన్నవారే ముందు యుద్ధం మొదలు పెట్టే ప్రమాదం గురించి నా భర్త ఎంతో ఆందోళన పడేవాడు.

ఆత్మనిగ్రహం, సంయమనం యొక్క అవసరం పెద్దవారికి తెలుసు. చిన్నవారిని భయం, గర్వం కొన్ని సమయాలలో చలింపచేస్తాయి. భవిష్యత్తులో కూడా పెద్దవారు చిన్నవారిని పిలిచి సంప్రదించాలి.

నా భర్త విధానాన్ని—ఆత్మనిగ్రహం, సంయమనంతో కూడిన విధానాన్ని— అధ్యక్షుడు జాన్సన్ కొనసాగిస్తాడని నాకు తెలుసు. ఆయనకి మీ సహాయం అవసరం.

నా భర్త, మీ మధ్య ఉండిన బాంధవ్యం యొక్క ప్రాధాన్యం నాకు తెలుసు కాబట్టి ఈ ఉత్తరం పంపుతున్నాను. అంతేకాదు, మీరూ, శ్రీమతి కృశ్చేవ్‌లు వియన్నాలో నా పట్ల చూపిన ఆదరణ వల్ల కూడా.

ఆమె మాస్కోలోని అమెరికన్ రాయబారి భవనం పుస్తకంలో సంతకం పెట్టివెళ్ళే ముందు కన్నీరు పెట్టుకుందని విన్నాను. దాని కోసం ఆమెకి నా కృతజ్ఞతలు అందచెయ్యండి.

హృదయపూర్వకంగా,
జాక్వెలీన్ కెన్నెడీ.

(అయిపోయింది) ●

ఒంటెలమీద స్వారీ

పూనాలో శ్రీ ఖుదమురాద్ ఇరాని అనే ఆయన ఉన్నారు. ఆయనకు ఒంటెలంటే మహాయిష్టం. ఒంటెల్ని స్వంత పిల్లల్లాగా పెంచుకోవడం అతనికి సరదా. అతని సరదా సాంఘిక సేవకోసం వినియోగించాడు. ఎలాగో చూద్దాం? ప్రతి సాయంత్రం తన ఒంటెల్ని పబ్లిక్ పార్కులోకి తీసుకు వెళ్తుండేవాడు. ఆ పార్కు పేరు పేష్వా పార్కు. అక్కడికి చాలమంది పిల్లలు వస్తూంటారు. ఆ పిల్లల్ని ఒంటెలమీద ఎక్కించి స్వారీ చేయిస్తుంటాడు!

పూనా నగర ప్రాంతంలో ఒక కొండ దిగువన పేష్వా పార్కు ఉంది. ఆ కొండ మీద - ఒక పాత దేవాలయం ఒకటుంది. ఎంత చక్కని వాతావరణమో చూడండి! అంత అందమైన ప్రదేశంలో పిల్లలు ఒంటెలమీద స్వారీ చేయడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తారు.

దేశంలో ఎన్నో పట్టణాలున్నాయి. నగరాలున్నాయి. శ్రీ ఇరానీగారికంటె అన్నిటిలోనూ అధికులు ఎంతోమంది ఉన్నారు. ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో ఏనుగుల్ని పెంచుకుంటున్నవారికి శ్రీ ఇరాని మార్గదర్శకుడు!

—విను ●

వార్తలలో వనిత

ఇటీవలే 'విమెన్స్‌వేర్ డెయిలీ' అనే పత్రిక ఒక పుకారు లేవదీసింది. జాక్వెలీన్ కెన్నెడీ లార్డ్ హార్లెక్‌ని



వివాహం చేసుకోబోతున్నదన్నది. (శ్రీమతి కెన్నెడి వయసు 38, లార్డ్ హార్లెక్‌కి 49 ఏళ్ళు.) లార్డ్ కాకముందు హార్లెక్ పేరు డేవిడ్ ఆర్మ్‌స్ట్రాంగ్ గోర్. అధ్యక్షుడు కెన్నెడీ హత్య చెయ్యబడిన కాలంలో అతను వాషింగ్టన్‌లో బ్రిటిషు రాయబారిగా పనిచేసేవాడు. పోయిన మే నెలలో లార్డ్ హార్లెక్ భార్య కారు ప్రమాదంలో మరణించింది. ఈ మధ్య అతను అమెరికాలో కొన్ని ఉపన్యాసాలు ఇవ్వటం ప్రారంభించాడు. ఈ పుకారు వినగానే అతను దానిని నిజంకాదని ఖండించాడు. జాక్వెలీన్ కెన్నెడీ కార్యదర్శి కూడా ఇదే చెప్పినట్లు తెలుస్తోంది. కాని, శ్రీమతి కెన్నెడీ, మిత్రులు కలిసి త్వరలో ప్రారంభించబోతున్న కాంబోడియా పర్యటనకి తనకీ ఆహ్వానం వచ్చిందని లార్డ్ హార్లెక్ అన్నాడు.

—తస్కర్ ●

అరవయి ఏళ్లకి అదృష్టం

19వ-శతాబ్దంలో ఒక లంబాడి వ్యక్తి 'సెక్స్ క్లిపా' (కులం బయటి యంత్రానికి ఆపరేషను) చేయించు



కున్నాడట. ఆనాటి కలనికి అరవై యేళ్లు. కు. ధో సున్నదివాంధి సంతానం. పైగా భార్య గర్భిణి కూడా.

రయిలు దోపిడి

హౌరా మద్రాసు ఎక్స్‌ప్రెస్, కాకినాడ దేశి గుంటు పాసింజరు బండ్లను 'సామర్లకోట పురం' దగ్గర ఆపి, ఆడవాళ్ళ దగ్గరున్న నగలు, మగాళ్ళ దగ్గరున్న డబ్బు దస్కం అంతా దోచేశారట మొన్న. సిగ్నల్ లైన్సు తెంపి, బళ్ళను ఆపి రోజ్, ఆగగానే కత్తులతో, కటారులతో బెదిరించి యీ పని చేశారని— (పైను ప్రయాణికుల్ని గొళ్ళలనూ బెదిరించి. "దోపిడి అయ్యేవరకూ (పైనా కదిపితే—" అన్నారని తెలిసింది.

సినీతార బట్టల వ్యాపారం

ప్రపంచ ప్రఖ్యాత నటి ఎలిజబెత్ టైలర్ (క్లియోపాత్రా పాత్రధారిణి) పెరిస్‌లో ఒక బట్టల కొట్టు పెట్టడానికి సన్నాహాలు చేస్తోందట బట్టల కొట్టంటే మన పూనాకందనంత పెద్దకొట్టు. మనంలో చిన్నదైనా పెద్ద పూరంతుంటుంది అనుకోవచ్చు.

దివ్యౌషధం

'భగవంతుని సృష్టి చాలా గొప్పది. ఈ సృష్టి యూప్తి తాక్కువేరే మానవుని మేధస్సు—అదే వైద్యం. అందుకే మనుష్యుడిగా మహానుభావుడే అన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో అమెరికన్ హార్ట్ ఎసోసియేషన్ వారు మానవుని మూత్రంలో మంచి మందులున్నాయని, దీర్ఘరోగాలూ, ఏరే మందులకూ లొంగని కొన్ని రోగాలూ యీ మూత్రంలోవుండే మందు, లకు లొంగుతాయని, తమ ప్రయోగాల వల్ల తేలిందని యూరిన్ (మూత్రము)లో 'యూరోకైనేస్' అనేది వుంటుందని అది పోయి, రక్తపోటు వంటి రోగాలకు దివ్య ఔషధమని వారుద్ఘాటించారు.

మార్కులు లేవు

ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థులు కోపం (అసలెందుకు వచ్చిందో) పట్టలేక రిజిస్ట్రారు ఆఫీసు వెనుక తలుపులు పగలగొట్టి లోపలకు ప్రవేశించి, రికార్డులమీద పెట్రోలుపోసి తగలబెట్టారట. ఈ తగులబడిపోయిన వాటిలో ఎంతోమంది విద్యార్థుల ఎస్. ఎస్. ఎల్. సి. రికార్డులూ, మెట్రిక్యు



లేషను రికార్డులు, ఇతర విద్యాసంబంధమైన రికార్డులూ పోయాయట. కోపం వచ్చి మంట పెట్టినదీ విద్యార్థులే— రికార్డులు పోయి నష్ట పడినదీ విద్యార్థులేగా— కాలిన రికార్డులన్నీ తోటి విద్యార్థులవు కావూ!

పెట్టెలో శవం

కొచ్చిన్ హార్బరు టెర్మినస్ (స్టేషను)లో ఆగిన ఐలెండు ఎక్స్‌ప్రెస్‌లో ఒకపెట్టెలో ఒక తగరం పెట్టె దొరికిందట. విద్యుత్యంవంటి వేస్తైనా వున్నాయేమోనని పగులకొట్టి చూస్తే పాతుమ్మయిదు ఏళ్ల అందమైన యువతి శవం వుందట. ఆమె



మెడచుట్టూ పూలు చుట్టబడి వున్నాయని, ఆ పెట్టెలో పొందికగా శవాన్ని అమర్చారని, శవాన్ని చూస్తే హత్య జరిగి ఎంతోసేపై వుండదని, ఏదో విషవాయువును పీల్చేలాచేసి చంపి వుంటారని జనం అనుమానపడుతున్నారు. ఇది మొన్న 25న జరిగింది. గుండెల్దిరే యీ విషాద భయంకర సంఘటన విని ఒంటరిగా ప్రయాణం చేసేవారికి ముచ్చెమటలు కాదూ!

అలవాటా పొరపాటా?

ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ మంత్రి శ్రీ వి. రామస్వామి మొన్న 26వ తేదీన వైజాగ్‌లో జిల్లా మహిళా కాంగ్రెసు సభలో మాట్లాడుతూ టప్పున "రాష్ట్రంలో హరిజనులు వారి బాగోగులు" అనే విషయం మీద అనర్గళంగా మాట్లాడారట. పక్కనున్న శ్రీ వెంకట్రామన్ అనే ఆయన (ఏ పి సి సి— ప్రెసిడెంట్) నెమ్మదిగా, "అయ్యా, మీరు చెపుతున్న విషయం హరిజన సేవక్ సమాజ మీటింగులో చెప్పాల్సినది, పొరపాటున ఇక్కడ చెప్పు

న్నారు" అననగా, ఆయన సభానంతరం, "దేశంలో ఎక్కడ ఏమూల ఏ సభ ఎందుకు జరిగిన నన్ను మాట్లాడమంటే హరిజనుల విషయం మీదే మాట్లాడుతాను'' అన్నారట. అదీ విషయం.

నలుపు, తెలుపు, మూత్రపిండం

కేప్ టవున్ (విదేశమే)లో మొన్న ఒక ఆఫ్రికన్ మనిషి తాలూకు మూత్ర పిండంతీసి, ఓ తెల్లావిడకి తగిలించారట డాక్టర్లు. ఆ కృషి ఫలించి, ఆవిడ బ్రతికేసరికి, ''మూత్ర పిండం ఎవరిదైనా నాకు పెద్ద అభ్యంతరం లేదు. నలుపో తెలుపో, మా ఆవిడ బ్రతికిందదే చాలు'' అన్నాట్ట ఆవిడ భర్తగారు.

ఒరిస్సా రాష్ట్రంలో కటక్, బలాసోర్ జిల్లాలలో ఈమా నెల పదమూడో తారీఖున లేచిన తుఫానువల్ల

ఒకవారం విపరీతం


250 మంది మరణించారని నోసిన ఉంచనా లెక్కని పునఃపరిశీలించాలని ఓ అధికారి పట్టుపట్టారట. వేల కొద్దీ పశువులూ, వందల కొద్దీ మనుష్యులూ చనిపోయారనీ, ఆ శవాలన్నీ యిప్పుడు తీయించడం ఓ పెద్ద సమస్య అని ముఖ్యమంత్రి శ్రీ ఆర్. యన్. సింగ్‌డియో అన్నారట.

ఎవరికళ్లు?

సిలాన్ గవర్నర్ జనరల్ మొన్న యిండియా వచ్చినపుడు మనకు ఒక జత మానవ నేత్రాలు బహూకరించారట. ఇదే విధంగా సిలాను మొత్తం పద్నాలుగు దేశాల కిచ్చిందనీ అందులో మనదేశం కూడా ఒకటనీ తేలింది. మనదేశం మీద వారికి గల మంచి దృష్టికి ప్రత్యక్ష తార్కాణమని మనదేశం అభిప్రాయపడింది—అయితే పీకి తెచ్చిన ఆ కళ్ళు ఎవరివో!

హండూకి ఏమి తెలుసు?

జాతిపితగాంధి మహాత్ముణ్ణి మనమే చేజేతులారా పోగొట్టుకున్నామనీ, మన అశ్రద్ధే దీనికి కారణమనీ యిప్పుడు అధికార వర్గాలు బాధపడుతూ, 'ఆ కేసు' పునఃపరిశీలన ప్రారంభించాయి. 1948 లో ఆగ్రా సీనియర్ సూపరింటెండెంటుగా పని చేసిన శ్రీ పి. కె. హండూ అనే ఆయన కీ సమాచారం చూచాయగ తెలుసని— ఎవరో ఒక ముఖ్య దేశ నాయకుణ్ణి చంప యత్నాలు జరుగుతున్నాయని ఆయన ఇన్‌స్పెక్టర్ జనరల్‌కి సూచించారనీ, అయితే భద్రతాశాఖ దానికంత ప్రాధాన్య తివ్వకపోడంవల్లే ఆ అనర్థం జరిగిందనీ విచారించారు. —పాలాక్షుడు ●



'అగ్గిదొర'లో కాంతారావు, భారతి.

చిత్రసమీక్ష

అగ్గిదొర

జానపద కథలు సకలజన మనోరంజకాలు. అదే చలన చిత్రమయితే, ఆబాల గోపాలమూ ఆనందించతగ్గ బాణాసంచా అందులో ఎంతయినా వుంచొచ్చు. జానపద కథల్ని విజ్ఞానపథంలో మళ్ళించి తీస్తుంటారు శ్రీ విఠలాచార్య. సాక్షాత్తూ ఆ తండ్రికి కుమారుడయిన శ్రీ బి. వి. శ్రీనివాస్ పారంపర్యాన్ని పోషిస్తూ మరో యుగాన్ని స్థాపించడానికి అగ్గిదొర చిత్రంలో సోపానాలు వేసుకుని ఆదిలోనే తండ్రికి మించిన కొడుకు కనిపించుకున్నారు.

జానపద చిత్రాల కథలకు కరువు రోజులివి. ఎరువు తెచ్చుకోవడం తప్పదు. లేదా హంగులన్నీ కూర్చి వాటికి కొన్ని రంగులు పూసి అందంగా అలంకరించాలి. చలనచిత్ర విచిత్రాలు చూపించాలి. దర్శకుడు సమర్థుడయి వుండి, సాంకేతికవర్గం అతనికి సహాయం చేస్తే అరచేత వైకుంఠం చూపిస్తారు. అగ్గిదొర చిత్రంలో అటువంటి కొంగ్రొత్త ఉత్సాహం కనిపిస్తుంది.

సామాన్యుడి కొడుకు జయంత్ రాకుమారిని చేపడతాడని, స్వామీజీ ద్వారా అతని జన్మఘడియల్ని లెక్కించిన సిద్ధాంతి అంటాడు. అది వింటాడు మహారాజా. వైరం పెంచుకుంటాడు. కుమారి ను తాతగారి దగ్గర వుంచుతాడు (అందుకే నేమో!) జ్యోతిష్యాన్ని బూటకం చేయడానికి మంత్రతంత్రాల 'అగ్గిదొర' అవుతాడు జయంత్. గగుర్పాటు చెందే రోమాన్స్ కొదుంకర దృశ్యాలు- తర్వాత, కథ సుఖాంతం!

కథ ఎత్తుకున్న విధానంలో బైటకు కథ ఒకటి లీలగా మనసులో మెదిలినా — చిత్రీకరణలో వంపులు సన్నివేశాల్లో సొంపులు ఎంతో ఇంపుగా వున్నాయి. కథా గమనంలో గమకం వున్న చిత్రం అగ్గిదొర.

ప్రేక్షకుల అభిరుచుల్ని రంగరించి సన్నివేశాలకు పులిమి తెరమీద బొమ్మలాడించడం జరిగింది. అందులో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా ప్రదర్శితమయింది. పికొణాలో చూసినా తెలుగుకు మించిన కొత్తదన ముంది!

జానపద చిత్ర సార్వభౌముడు కాంతారావు కథానాయకుడు. అతని నటనలో దీటుతనాన్ని గురించి వేరుగా ప్రశంసించవలసిన అవసరం లేదు. కథానాయికగా భారతి నటన పాత్రోచితంగా వుంది! చిత్రగా విజయలలిత శృంగారంగా నటించింది. రాజ్ బాబు హాస్యంలో కొత్త దనముంది. ఇతర ముఖ్య పాత్రల్లో సత్యనారాయణ, ధూళిపాళ, బాలకృష్ణ, పొట్టుకూరి సత్యం, కోసినాక చౌత, ఛాయాదేవి, మీనాకుమారి వగైరా ప్రముఖ తారాగణం వుంది.

సంగీతంలో ఒక కొత్త ప్రయోగం చేసి రకి కట్టించిన విజయా కృష్ణమూర్తి కృషి ప్రశంసనీయం. నారాయణరెడ్డి, కృష్ణమూర్తి, కొసరాజుగార్ల పాటల్ని ఘంటసాల, జనసేశ్వర్, సుశీల, యల్. ఆర్. ఈశ్వరి, స్వర లతల కంఠాలు పలికాయి.

బి. వి. ఆచార్యగారి కథ, స్క్రీన్ ప్లేకి బి. కృష్ణమూర్తి రచన చేశారు. వి. వి. స్వర్ణల ప్రచారాన్ని ప్రయోగించి చిత్రాన్ని శృంగారంగా అలంకరించిన దర్శక నిర్మాత బి. వి. శ్రీనివాస్ అభినందనీయులు. శ్రీవిఠల్ కంబయిన్స్ వారి 'అగ్గిదొర'ని బి. విశ్వనాథం పర్యవేక్షణలో బి. విఠలాచార్య నిర్వహించారు. పూర్ణా రిలీజ్.

—సికరాజు

సినిమా డైరీ


● రాష్ట్రపతి స్వర్ణపతకాన్నందుకున్న మలయాళ చిత్రం చెమ్మీన్ నవంబర్ 11నుంచి 18 వరకూ జరిగే ఆఫ్రో ఏషియన్ చలన చిత్రోత్సవంలో ప్రదర్శనకు ఎన్నికైంది.

● నిర్మాత తారాచంద్ బార్జాత్యా తాను నిర్మిస్తున్న తకదీర్ చిత్రం ద్వారా మరో డజను మంది కొత్త తారలను హిందీ తెరకు పరిచయం చేయాలని సంకల్పించారట.


● విజయభట్ మూవీస్ వారు తమ రెండవ చిత్రాన్ని హైదరాబాదులో నిర్మిస్తారు. ఆ చిత్రంలో నాయకుడుగా అక్కినేని నాగేశ్వరరావు నటిస్తారు. హైదరాబాదులోని శంకుస్థాపన ఒన్ల కార్యాలయానికి ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రారంభోత్సవం చేశారు.

● రవి ప్రొడక్షన్స్ వారి "గొప్పవారి గోత్రాలు" అక్టోబర్ 25 న సెన్సార్ అయింది.

● పిలానటిలో ఫీనిక్స్ కావాలన్న దీక్షతో తమ దృష్టిని చదువుమీద కేంద్రీకరించి ఎన్నో శ్రీ భానుమతి ఎం. టీ. ల పి. యు. సి. పరీక్ష రాశారు.



Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


అత్యంత రుచికరమైనది
సంపూర్ణమైన
సంతృప్తినిచ్చేది
STANES
FRENCH
Stanes
స్టేన్స్ ఫ్రెంచ్ కాఫీ
ఉత్పత్తిదారులు:
ది యునైటెడ్ కాఫీ సప్లయి కం. లి.,
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా
STANES
FRENCH
STANES
FRENCH
EP UCS 12